

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

బుధవారం 1 మే 2024 18 పేజీలు


### నన్ను జైలుకు పంపాలని చూస్తే..

# మోడీకి కేసీఆర్ గతే





సూర్య, హుజూరాబాద్/జమ్మికుంట:

- బిజెపి గెలిస్తే నిరుద్యోగులకు దొంగ దెబ్బ
- తెలంగాణను అవమానించిన మోడీకి గుణపాఠం చెప్పాలి
- తెలంగాణ కు మోడీ ఇచ్చింది గాడిద గుడ్డు
- బిజెపి, బిఆర్ఎస్‌ల మధ్య చీకటి ఒప్పందం
- జమ్మికుంట సభలో సీఎం రేవంత్ రెడ్డి....



### కాంగ్రెస్ గ్యారెంటీ సర్కారు కాదు ...

# గారడీ సర్కారు

- కాంగ్రెస్ మాటలు ప్రజలు నమ్మేస్థితిలో లేరు
- బండి సంజయ్ మతరాజకీయాలు తప్ప...
- ప్రజల కోసం పని చేసింది ఎన్నడూ లేదు
- కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్

సూర్య హుజూరాబాద్ రూరల్

కాంగ్రెస్ గ్యారెంటీ సర్కారు కాదు...గారడీ సర్కారు అని ...గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఉత్తమాటలు..ఉద్దెరహామీలు ఇచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని... ఇప్పుడు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలంటే కాంగ్రెస్ ప్రభుత్వంలో చలనం లేదని...కాంగ్రెస్ ప్రభుత్వం పరిస్థితి చూస్తుంటే (మిగతా 2లో)



## పది ఫలితాలలో రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యార్థుల హవా

- రాష్ట్రస్థాయిలో మూడవ స్థానంలో జిల్లా
- విద్యార్థులను ప్రశంసించిన జిల్లా కలెక్టర్



సూర్య రాజన్న సిరిసిల్ల.

మంగళవారం విడుదల చేసిన తెలంగాణ పదవ తరగతి పరీక్ష ఫలితాలలో రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. రాష్ట్రవ్యాప్తంగా ఉత్తీర్ణత శాతంలో రాజన్న సిరిసిల్ల జిల్లా మూడవ స్థానంలో నిలిచింది. మంగళవారం ఉదయం 11 గంటలకు బషీర్‌బాగ్‌లోని ఎస్సీఈఆర్టీ కార్యాలయంలో విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం, స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనర్ దేవసేన, పది ఫలితాలను విడుదల చేశారు. ఈ ఫలితాల్లో రాష్ట్రవ్యాప్తంగా 91.31 శాతం (మిగతా 2లో)

## పారదర్శకంగా ఎన్నికలు నిర్వహిస్తాం

- ప్రశాంతంగా జరిగేలా ప్రత్యేక చర్యలు
- ఎన్నికల నిబంధనలు పాటించాలి
- పోలింగ్ స్టేషన్లల్లో అన్ని వసతులు కల్పిస్తాం
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

సూర్య కరీంనగర్ ప్రతినిధి

2 లో



### రేవంతన్నా...

# నా గుండుతో నీకేం పని?

- సీఎం రేవంత్ రెడ్డి కి కౌంటర్ ఇచ్చిన బండి సంజయ్
- ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ కు మిగిలేది గుండు సున్నాయే
- 6 గ్యారంటీల అమలు గాడిద గుడ్డు...గుండు సున్నా..
- దమ్ముంటే ఇచ్చిన హామీలు ఎందుకు అమలు చేయలేదో చెప్పాలి
- ఢిల్లీలో టియర్ గ్యాస్, వాటర్ క్యాన్ వదిలినా తెలంగాణ కోసం గర్జించిన
- జమ్మికుంటలో సీఎం సభ అట్టర్ ఫ్లాప్

సూర్య రాజన్న సిరిసిల్ల.

రేవంతన్నా నేను 6 గ్యారంటీల సంగతేమైందని అడిగితే... గుండు, అరగుండ అంటూ హేళనగా మాట్లాడతవా? 5 ఏళ్లలో నేను చేసిన పోరాటాలు, కరీంనగర్ అభివృద్ధికి తెచ్చిన నిధులు నీ కళ్లకు కన్పించడం లేదా?' అంటూ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. సీఎం హెూదాలో రేవంత్ రెడ్డి వాడుతున్న భాషను చూసి జనం అసహ్యించుకుంటున్నారని విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోడీ వేములవాడ బహిరంగ సభ సందర్భంగా సిరిసిల్లలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశానికి మంగళవారం



బండి సంజయ్ హాజరయ్యారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్ని డ్రామాలాడినా, ఎంతగా హేళన చేసినా రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు (మిగతా 2లో)

# నన్ను జైలుకు పంపాలని చూస్తే... మోడీకి కేసీఆర్ గతే

**సూర్య, హుజురాబాద్/జమ్మికుంట:** బిజెపిని అడ్డుకున్న వారిని ఏదో రకంగా ఇబ్బంది పెడుతున్న మోడీ ఢిల్లీ పోలీసులతో నోటీసులు పంపాడని, నన్ను జైలుకు పంపాలని చూస్తే మోడీకి కేసిఆర్ గతే పడుతుందని టిపిసిసి అధ్యక్షులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు గెలుపు కోసం జన జాతర సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ అధికారం ఉంది కదా అని అప్పటి సీఎం కేసీఆర్ నన్ను ఏసీబీ పోలీసులు, ఇతర సంస్థల ద్వారా ఇబ్బందుల పాలు చేసి జైలుకు పంపాడని, చివరికి నా చేతిలో ఓటమిపాలై మూలకు పడ్డాడని, మోడీ సైతం పోలీసులు నోటీసులు అంటూ నియంతృత్వ పోకడలు పోతే కేసిఆర్ కు పట్టిన గతే మోడీకి పడుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం అంటేనే మోడీకి ఇష్టం లేదని, అందుకే పార్లమెంట్ లో తల్లిని చంపి బిడ్డను బతికించారు అని, తలుపులు మూసి న్యాయం చేయలేదని తెలంగాణ పై తన అక్కస్సు ను వెళ్లగక్కారని అన్నారు. ఆ సమయంలో కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ పార్లమెంటులో ఉన్నప్పటికీ నోరు మెదపలేదని, తెలంగాణ పట్ల బిజెపి కి ఉన్న కమిట్ మెంట్ తెలుస్తుందని అన్నారు. కేవలం మత రాజకీయాలను చేస్తూ ఎన్నికల్లో గెలవాలని బిజెపి ప్రయత్నిస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి బిజెపి పదేళ్ల పాలనలో ప్రత్యేకంగా ఎలాంటి హామీలు నెరవేర్చలేదని, బయ్యారం ఉక్కు కర్మాగారం, కాజీపేట లోకో షెడ్ కర్మాగారం, ఐటిఐఆర్ ఇలా ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదని అన్నారు. కేవలం రాముడు పేరు చెప్పి ఓట్లు సంపాదించాలనే యావతప్ప బిజెపి నాయకులకు మరేదీ లేదని అన్నారు. హిందూ సాంప్రదాయం ప్రకారం రాముడి విగ్రహ ప్రతిష్టాపన తర్వాతనే అక్షింతలు దేశమంతా పంపాలని, కానీ కేవలం రాజకీయ పబ్బం గడుపుకోడం కోసం కళ్యాణం కంటే ముందు అక్షింతలు దేశమంతా పంపిణీ చేయడం చూస్తే వారి తత్వం అర్థమవుతుందని అన్నారు. మనమంతా హిందువులం కాదా.... రాముడిని, కృష్ణుడిని, బతుకమ్మ ఆటలు, పోచమ్మ దేవతలకు మనం మొక్కు తామని కేవలం రాముడు అంటే బిజెపి ఒక్కరికే సొంతమైనట్టు ప్రవర్తిస్తున్నారని అన్నారు. కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ఓట్ల కోసం రాముడి పేరు చెప్పుకుంటున్న వ్యక్తి ఇల్లంతకుంట రాముని కళ్యాణానికి నిధులు కేటాయించకపోగా కనీసం కల్యాణానికి హాజరు కాలేదని అన్నారు.

**గుండు.... అర గుండు.... తెలంగాణకు శని....**

నిజామాబాద్ ఎంపీ గుండు అరవింద్, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ అరగుండు లు ఇద్దరు తెలంగాణకు శని లాంటి వారని, వారు కేంద్రం నుండి నిధులు తేలేదని అన్నారు. గుండు.... అర గుండు.... కలిసి తెలంగాణకు బిజెపి ద్వారా తెచ్చింది గాడిద గుడ్డు మాత్రమేనని రేవంత్ రెడ్డి గాడిద గుడ్డును సభలో ప్రదర్శించారు. ప్రజల కష్టాలు, సమస్యలు పరిష్కరించని అరవింద్ ను, బండి సంజయ్ ని చిత్తుగా ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

**- కాంగ్రెస్ వస్తేనే రిజర్వేషన్లకు రక్ష....**

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తేనే రిజర్వేషన్లకు రక్ష లభిస్తుందని రేవంత్ రెడ్డి అన్నారు. 50 లక్షల మంది ఉద్యోగాల కోసం చూస్తున్న నిరుద్యోగులు బిజెపి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు తొలగించడం ద్వారా నష్టపోతారని అన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు తొలగించడం ద్వారా మోడీ నిరుద్యోగులకు దొంగ దెబ్బ తీస్తున్నారని, అటువంటి బిజెపిని చిత్తుగా ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. అన్ని వర్గాలకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అండగా ఉంటుందని, తెలంగాణలో అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లో 30 వేల ఉద్యోగాలు ఇచ్చిందని ఆయన అన్నారు. కరీంనగర్ జిల్లా తెలంగాణ ఉద్యమానికి అండగా నిలిచిందని, ఇక్కడి వాళ్లు పోరాట యోధులని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రణవ్ బాబుకు 53 వేలకు పైగా ఓట్లు ఇచ్చి ఆశీర్వదించినందుకు కృతజ్ఞతలు అని అన్నారు.

**- రామప్ప శివుడి సాక్షిగా రుణమాఫీ....**

రామప్ప గుడి శివుడి సాక్షిగా వచ్చే ఆగస్టు 15 లోగా రైతులు తీసుకున్న రెండు లక్షల రుణమాఫీ చేస్తానని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. బిజెపి, టిఆర్ఎస్ రెండు చీకటి ఒప్పందాలు చేసుకున్నాయని, అందులో భాగంగా మాజీ సీఎం కేసీఆర్, నామా నాగేశ్వరరావు గెలిస్తే మంత్రి అవుతారని చెప్పడం దీనికి ఉదాహరణ అని ఆయన అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ ను గద్దె దించి ఇంటికి పంపించానని, కారు షెడ్డు కు వెళ్లిందని, అందుకే బస్సుయాత్ర చేస్తున్నాడని ఎద్దేవా చేశారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడం ద్వారా ప్రజాస్వామ్యన్ని బతికించాలని ఆయన పిలుపునిచ్చారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం లో వెలిచాల రాజేందర్ రావును లక్ష మెజార్టీతో గెలిపించాలని ఆయన అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షను నిలబెట్టడానికి చివరి వరకు తాను కృషి చేస్తానని, ఇచ్చిన మాట తప్పేది కాంగ్రెస్ పార్టీ కి లేదని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు, పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు, కాంగ్రెస్ నాయకులు కేకే మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ కవంపల్లి సత్యనారాయణ, చాడ వెంకటరెడ్డి, కర్ర సత్య ప్రసన్నారెడ్డి, మిల్కూరు వాసుదేవ రెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గ్యారెంటీ సర్కారు కాదు ...గారడీ సర్కారు

(మొదటి పేజి తరువాయి)

ఐదేళ్లు ఉండేట్టు కనిపించడం లేదని...నూటయాభై రోజుల్లోనే కాంగ్రెస్ పై ప్రజల్లో వ్యతిరేకత మొదలయిందని కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు.జమ్మికుంట మండలం వావిలాల గ్రామంలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డితో కలిసి రోడ్ షో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ఓట్లేసి తనను గెలిపిస్తే ఐదేళ్లలో కరీంనగర్ కు స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ తో పాటు ట్రిబుల్ ఐటీ, నవోదయ పాఠశాలలు తెచ్చి విద్యాహబ్ గా తీర్చిదిద్దుతానని...ప్రజలు ఐదేళ్లు అవకాశం కల్పిస్తే పార్లమెంట్ లో ప్రశ్నించే గొంతునవుతానని అన్నారు.నేను 2014 నుంచి 2019వరకు ఎంపీగా ఉన్న సమయంలో కరీంనగర్ కు ?వెయ్యి కోట్లతో స్మార్ట్ సిటీ తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు. కొత్తపల్లి-మనోహరబాద్ రైల్వేలైన్ తీసుకువచ్చానని, మానేరు నదిపై తీగల వంతెన నిర్మాణం, మానేరు రివర్ ఫ్రంట్, ఐటీ టవర్, శాతవాహన యూనివర్సిటీ దగ్గర నైట్ లైట్ నిర్మాణం చేయడం జరిగిందని పేర్కొన్నారు. బండి సంజయ్ ఐదేళ్లలో ఐదు రూపాయలు కూడా తీసుకురాలేదని...ఒక్క గుడి తేలేదు..ఒక్క బడి తేలేదని పేర్కొన్నారు.ఐదేళ్లలో కనీసం బండి సంజయ్ నవోదయ పాఠశాల కూడా తీసుకురాలేకపోయాడని...బండి సంజయ్ కి పదవి మీద ధ్యాస ఉంది కాని...ప్రజల సమస్యలు పరిష్కరించడంలో లేదన్నారు.కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించి పార్లమెంట్ కు పంపాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం గారడీ మాటలు..అబద్ధాల హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని అన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయలేక ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి దేవుళ్లపై ఒట్లు వేస్తున్నారని...కాంగ్రెస్ ను నమ్మి ప్రజలు ఆగమైపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ గెల్లు శ్రీనివాస్, కేడీసీసీబీ వైస్ చైర్మన్ రమేష్, ఎంపీపీ దొడ్డి మమత ప్రసాద్, ఎంపీటీసీ మల్లేశం, వైస్ ఎంపీపీ తిరుపతి రావు, కో ఆప్షన్ సభ్యుడు రఫీ, మాజీ ఏఎంసీ చైర్మన్ సత్యనారాయణ రావు, మాజీ సర్పంచ్ రాజేశ్వర్ రావు , వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## రేవంతన్నా... నా గుండుతో నీకేం పని?

(మొదటి పేజి తరువాయి)

వచ్చే సీట్లు గుండు సున్నా"అని ఎద్దేవా చేశారు. జమ్మికుంటలో నిర్వహించిన సీఎం బహిరంగ సభ అట్టర్ ఫ్లాఫ్ అయ్యిందని, ప్రజలు కాంగ్రెస్ ను తిరస్కరిస్తున్నారనడానికి ఇదే నిదర్శనమన్నారు. ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో రేవంత్ సహా కాంగ్రెస్ నేతలు అడ్డగోలుగా మాట్లాడుతూ అసభ్య పదజాలంతో తిడుతూ ప్రజల దృష్టిలో మరింత చులకన అవుతున్నారని చెప్పారు. జమ్మికుంట సభలో సీఎం చేసిన వ్యాఖ్యలు బాధ కలిగించాయన్న బండి సంజయ్ ఆయన ఉపయోగిస్తున్న భాష జుగుప్సాకరమన్నారు. సీఎం హోదాలో ఉంటూ దిగజారి మాట్లాడటం సిగ్గు చేటని, మేధావి వర్గం, సామాన్య ప్రజల్లో సీఎం మాటలపై చర్చ జరుగుతోందన్నారు. సీఎం తనని ఎంత హేళన చేసినా పట్టించుకోనన్న ఆయన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల సంగతి చెప్పాలన్నారు.వంద రోజుల్లో మహిళల అకౌంట్లో వేస్తానన్న ప్రతినెలా 2500 రూపాయలు, రైతు భరోసా కింద రైతులకు రూ.15 వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు, వడ్లకు బోనస్, తులం బంగారం , విద్యార్థులకు రూ.5 లక్షల భరోసా,వృద్దులకు రూ.4 వేల పెన్షన్ ఏమయ్యాయని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చింది గాడిద గుడ్డు.. గుండు సున్నా నేనని, ప్రజలు కూడా పార్లమెంటు ఎన్నికల్ల కాంగ్రెస్ పార్టీకి ఇచ్చేది గుండు సున్నా నేనని చురకలాంటించారు. ఇప్పటికే హామీలను అమలు చేయకపోవడంతో జనం తిరగబడుతున్నా కాంగ్రెస్ నేతలకు బుద్ధి రావడం లేదని,కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో కూడా ప్రజలకు తెలియదన్నారు. తాము శ్రీరాముడి గురించి మాట్లాడుతుంటే,దేవుడి పేరు చెప్పుకోవడం తప్ప బీజేపీ చేసిందేమీ లేదన్న రేవంత్ రెడ్డి, ఇప్పుడు దేవుడి మీద ఒట్టేసి రుణమాఫీ చేస్తానంటున్నడని విమర్శించారు. చివరకు సీఎంకు దేవుడే దిక్కయ్యిండన్న అన్న బండి సంజయ్ తాము రాముడి వారసులమని చెప్పుకొచ్చారు. తాను రేవంత్ రెడ్డి లాగా తెలంగాణ ఉద్యమం చేస్తానంటే తుపాకీతో కాల్చేస్తానని బెదిరించలేదని, ఢిల్లీలో టియర్ గ్యాస్, వాటర్ వదిలినా వెనుకంజ వేయకుండా జై తెలంగాణ అని గర్జించానని వెల్లడిం చారు. ఎవరు ఎన్ని అవాకులు, చవాకులు పేలినా తెలంగాణలో అత్యధిక స్థానాలు బీజేపీ గెలవడం తథ్యమని. కరీంనగర్ లో తనకు భారీ మెజారిటీ ఖయామని జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ రాణి రుద్రమరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డి బోయిన గోపి మాజీ మున్సిపల్ చైర్మన్ ఆడెపు రవీందర్ పట్టణ అధ్యక్షులు నాగుల శ్రీనివాస్ లతోపాటు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## పది ఫలితాలలో రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యార్థుల హవా

(మొదటి పేజి తరువాయి)



ఉత్తీర్ణత నమోదైంది. నిర్మల్ జిల్లా 99.05 శాతంతో ప్రథమ స్థానంలో నిలవగా, 65.10 శాతంతో వికారాబాద్ జిల్లా చివరి స్థానంలో నిలిచింది. సిద్దిపేట 98.65 శాతంతో రెండో స్థానంలో, రాజన్న సిరిసిల్ల జిల్లా 98.27 శాతంతో మూడవ స్థానంలో నిలిచింది. కాగా పదవ తరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధించేందుకు కృషిచేసిన ఉపాధ్యాయులకు ఫలితాలు సాధించిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, డీఈవో ఏ రమేష్ కుమార్ అభినందనలు తెలియజేశారు.

**- కె.జి.బి.వి విద్యార్థుల ప్రభంజనం.** పదవ తరగతి పరీక్షా ఫలితాలలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేజీబీవీ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. జిల్లాలోని 13 కేజీబీవి లలో పదవ తరగతి పరీక్షలకు 464 మంది విద్యార్థులు హాజరుకాగా 462 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 99.56% ఉత్తీర్ణత శాతంతో రాష్ట్ర స్థాయి కేజీబీవి లలో 3 వ స్థానం లో నిలిచారు. జిల్లా లోని 13 కేజీబీవీలలో 12 కేజీబీవీలలో విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించారు. కేజీ వీధి సిరిసిల్ల పాఠశాల విద్యార్థి వి. అవిష్క, కేజీబీవీ వేములవాడ విద్యార్థిని బి. అక్షయ 10 జి.పి.ఎ సాధించారు. అతున్నత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా విద్యాధికారి %ూ% రమేష్ కుమార్ అభినందించారు.

## పారదర్శకంగా ఎన్నికలు నిర్వహిస్తాం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పార్లమెంటు ఎన్నికలను పకడ్బందీ గా నిర్వహిస్తామని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వెల్లడించారు. మంగళవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. దీనికి ఎన్నికల సాధారణ, వ్యయ పరిశీలకులు అమిత్ కటారియా (ఐఏఎస్ అధికారి), అశ్వినీ కుమార్ పాండే హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లను రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థు లకు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాంతంగా జరిగేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. కరీంనగర్ పార్లమెంటు పరిధిలో 17,97,150 ఓటర్లు ఉన్నారని, ఇందులో మహిళలు 9,19, 565 మంది, పురుషులు 8,77,484 మంది ఉన్నారని తెలిపారు. ఎన్నికల్లో ప్రధాన పార్టీ అభ్యర్థులతో పాటు మొత్తం 28 మంది పోటీలో ఉన్నారని చెప్పారు. ఎక్కువమంది పోటీలో ఉన్న దృష్ట్యా ఈ మేరకు అదనంగా ఈవీఎంలు అవసరమని, అందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈవీఎంలు, వీవీ ప్యాట్లను అవసరమైన మేరకు అదనంగా అందుబాటులో ఉంచుతున్నామని చెప్పారు. పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. తాగునీరు, విద్యుత్తు నీడ సౌకర్యం కల్పిస్తున్నామని చెప్పారు. సివిజిల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులపై వెంట వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. నగదు తో పాటు ఓటర్లను ప్రలోభపెట్టే సామాగ్రి తరలించకుండా 15 చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని, ఎప్పటికప్పుడు సిబ్బందిచే తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల కంటే పార్లమెంట్ ఎన్నికలను మరింత ప్రశాంతంగా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. అభ్యర్థులు, రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల నిబంధనలను పాటించాలని, వాటిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

### ఏర్పాట్లు బాగున్నాయ్...

**ఎన్నికల సాధారణ పరిశీలకులు అమిత్ కటారియా**

జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం పార్లమెంటు ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు ఏర్పాట్లు చేస్తున్నారని ఎన్నికల సాధారణ పరిశీలకులు ఐఏఎస్ అధికారి అమిత్ కటారియా సంతృప్తి వ్యక్తం చేశారు. ఏర్పాట్లు చాలా బాగున్నాయని పేర్కొన్నారు. ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులపై ఏ సమయంలోనైనా తనను ఫోన్లో సంప్రదించవచ్చని, లేదా నేరుగానైనా కలువవచ్చని సూచించారు. ప్రతిరోజు సాయంత్రం కరీంనగర్లోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ లో సాయంత్రం నాలుగు నుంచి ఐదు మధ్యలో అందుబాటులో ఉంటానని చెప్పారు. 9177435833 తన మొబైల్ నంబర్ కు ఫిర్యాదులపై సంప్రదించవచ్చని పేర్కొన్నారు. ఎన్నికల నియమ, నిబంధనల ప్రకారం నడుచుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఆర్ఓ పవన్ కుమార్, ఆర్డిఓ కే మహేశ్వర్, మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు, సత్తినేని శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు మడుపు మోహన్, జి కొమురయ్య, టిడిపి ప్రతినిధి కళ్యాడపు ఆగయ్య, బిజెపి నాయకులు బాస సత్యనారాయణ రావు, బండ రమణారెడ్డి, ఎంఐఎం నేత అబ్బాస్ షమీ, సిపిఐ ఎం ప్రతినిధి నరేష్ పటేల్, ఎంపీ అభ్యర్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి ప్రచారం చేసిన నగర మేయర్ యాదగిరి సునీల్ రావు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రజల సంక్షేమం కోసం పనిచేసే ఏకైక పార్టీ భారత రాష్ట్ర సమితి పార్టీ అని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో కరీంనగర్ లోని 33 వ డివిజన్ భగత్ నగర్ లో మేయర్ యాదగిరి సునీల్ రావు ఇంటింటి ప్రచారం చేశారు. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలతో కలిసి గడప గడపకు తిరిగారు. డివిజన్ లోని మహిళలు, వృద్ధులు, యువతి యువకులను కలిసి బీఆర్ఎస్ పార్టీ సంక్షేమ పథకాల కరపత్రాలను పంచుతూ.... జోరుగా ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి పార్టీ అధినేత కేసీఆర్ ప్రజల కోసం చేసిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ... వారితో చర్చ జరిపారు. బీఆర్ఎస్ పార్టీ తరురున కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థిగా బరిలో ఉన్న బోయినపల్లి వినోద్ కుమార్ ను మరో సారి భారీ మెజారిటీతో



ఎంపీగా గెలిపించాలని మేయర్ ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ కరీంనగర్ నగరం అభివృద్ధి చెందిందంటే అది కేవలం అధినేత కేసీఆర్, ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ చొరవతోనే అన్నారు. నగరానికి స్మార్ట్ సిటీ హెూదా తేవడంతో పాటు, జాతీయ రహదారుల నిర్మాణం, రైల్వే ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం పెద్దలు వినోద్ కుమార్ చొరవతోనే సాధ్యమైందన్నారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్టును తెచ్చి వందల కోట్ల రూపాయల తో నగరాన్ని సుంధరంగా మార్చడంలో వినోద్ కుమార్ కృషివల్లే సాధ్యమైందన్నారు. మరో సారి ఎంపీగా వినోద్ కుమార్ కు మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపిస్తే... పార్లమెంటు చట్ట సభ లో గలం వినిపించి కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధికి కృషి చేస్తారని తెలిపారు. రాజీవరహదారి ఫోర్ లైన్ ను జాతీయ రహదారిగా మార్చాలని వినోద్ కుమార్ ముక్తకంఠంతో గత ప్రభుత్వానికి వినిపించినా పట్టింపు చేయలేదని అన్నారు. కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే వినోద్ కుమార్ ఎంపీగా గెలవడం చాలా ముఖ్యమని ఓటర్లకు విన్నవించారు. నియోజ కవర్గం అభివృద్ధి కోసం కృషి చేసే ఏకైక నాయకుడు కేవలం బోయినపల్లి వినోద్ కుమార్ మాతేరమే అని అన్నారు. ఈ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు నరెంధర్, బాలు, అనిల్, హామీద్, ధన్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి మేర్జ అనిల్ కు డాక్టరేట్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నమిలికొండ గ్రామానికి చెందిన మేర్జ అనిల్ కి కాకతీయ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. ఆయన సోషి యాలజీ అండ్ సోషల్ వర్క్ విభాగంలో "డెవలప్మెంట్ అండ్ అండర్ డెవ లప్మెంట్ ఎమాంగ్ డిఫరెంట్ షెడ్యూల్డ్ క్యాస్ట్స్ ఇన్ తెలంగాణా స్టేట్ - ఎ స్టడీ" అనే అంశంపై కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ తాట ి కొండ రమేష్ పర్యవేక్షణలో చేసిన పరిశోధన చేసారు. ఐతే కాకతీయ యూనివర్సిటీ నుండి సోషల్ వర్క్ విభాగం లో యూ జి సి నెట్ - జె ఆర్ ఎఫ్ కు అర్హత సాధించిన ఏకైక విద్యార్థి అనిల్ కావడం గమనార్హం. ఈ సందర్భంగా అనిల్ ను వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ తాటికొండ రమేష్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మల్లారెడ్డి తో పాటు పలువురు పాలనాధికారులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది అభినందనలు తెలిపారు.

## ఉగాది పురస్కారం అందుకున్న రచయిత ఛత్రపతి

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి పట్టణానికి చెందిన ప్రముఖ రచయిత, కవి తాళ్లపెల్లి ఛత్రపతి శ్రీనివాస్ రచయితల విభాగంలో ఉగాది పురస్కారం అందుకున్నారు .పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్, మహేష్ చంద్ర చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉగాది పురస్కరించుకొని ఉగాది పురస్కారాలకు వివిధ రంగాలలో రాణించిన వారిని ఎంపిక చేశారు. ఈ కార్యక్రమం హైదరాబాద్ లో జరిగగా చొప్పదండి పట్టణానికి చెందిన ఛత్రపతి శ్రీనివాస్ కు రచయితల విభాగం లో ఈ ఉగాది పురస్కారం అందుకున్నారు. ప్రముఖ సినీ దర్శకులు వీర శంకర్ (గుడుంబ శంకర్), చంద్ర మహేష్(, ప్రేయసి రావే, అయోధ్య రామయ్య)దర్శకులు, రాజా వన్నెం రెడ్డి, రాజ వంశీ, ప్రియదర్శిని వివిధ దర్శకులు చేతులమీదుగా శ్రీనివాస్ కు ఈ పురస్కారం హైదరాబాద్ లో అందచేశారు. ఈ సందర్భంగా ఛత్రపతి మాట్లాడుతూ తనను ఈ పురస్కారం కు ఎంపిక చేసిన దర్శకులు చంద్ర మహేష్, పినాకిని సంస్థ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పదవ తరగతి పరీక్షా ఫలితాలలో కరీంనగర్ జిల్లా 96.65 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రస్థాయిలో ఏడవస్థానం

**- కరీంనగర్ జిల్లా విద్యా శాఖాధికారి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మంగళవారం విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో కరీంనగర్ జిల్లా 96.65 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రస్థాయిలో ఏడవస్థానం నందు నిలిచిందని కరీంనగర్ జిల్లా విద్యాశాఖాధి కారి జనార్ధన్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో రెగ్యులర్ విద్యార్థులు బాలురు 6677 మందికి గాను 6400 మంది 95.85 శాతంతో, బాలికలు 5878 మందికి గాను 5734 మంది 96.65 శాతంతో, మొత్తం 12555 మందికి గాను 12134 మంది 96.65 శాతంతో ఉత్తీర్ణులైనారు.ప్రైవేటు విద్యార్థులు 95 మంది హాజరై 72 మంది విద్యార్థులు 75.78 శాతంతో ఉత్తీర్ణులైనారు. పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షలకు ఎలాంటి అపరాధ రుసుం లేకుండా 17.5-2024 లోపు ప్రధానోపా ధ్యాయులు చే చలానా చెల్లించగలరు. రూ.50=00 అధనపు రుసుంతో విద్యార్థి హాజరయ్యే పరీక్షకు రెండు రోజుల ముందు చెల్లించే గడువు ఉన్నందున ప్రధానోపాధ్యాయులు గమనించగలరని తెలియజేస్తున్నాము. రికౌంటింగ్, రివేరిఫికేషన్ కు గడువు తేదీ 15.05.2024 లోగా రికౌంటింగ్ కొరకు రూ.500=00, రివేరిఫికేషన్కు రూ.1000=00 రూపాయలు ప్రతీ సబ్జెక్టుకు విడివిడిగా చలానా ద్వారా చెల్లించి ధరఖాస్తు ఫారాలను జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో సమర్పించ గలరని మరిన్ని వివరాలకు www.bse.telangana.gov.in వెబ్సైట్ నందు చూసుకో గలరని జిల్లా విద్యాశాఖాధికారి కరీంనగర్ ఒక ప్రకటనలో తెలిపినారు. ఉత్తమ ఫలితాలను సాధించినందుకు గాను ప్రధానోపాధ్యాయులు, బోధన మరియు భావనేతర సిబ్బందికి కృత్ఞతలు, ఉత్తమ ఫలితాలు 100% సాధించిన పాఠ శాలలకు అభినందనలు తెలిపారు.

## 42వ డివిజన్ లో చెలివేంద్రం ప్రారంభించిన మేయర్ సునీల్ రావు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



స్థానిక 42వ డివిజన్ పరిధిలోని దీపిక హాస్పిటల్ ఎదురుగా 42వ డివిజన్ కార్పొరేటర్ మేచినేని వనజ అశోక్ రావు తండ్రి కీ.శే. మేచినేని నారాయణ రావు జ్ఞాపకార్థం డివిజన్ ప్రజలకు, అందరికీ వేసవి కాలం దృష్ట్యా చాలివేంద్రం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి నగర మేయర్ సునీల్ రావు డివిజన్ కార్పొరేటర్ మెచినేని అశోక్ రావుతో వచ్చి కొబ్బరికాయ కొట్టి చలివేంద్రం ప్రారంభించడం జరిగింది.ఒక్క మంచి ఆలోచన తో ఈ వేసవి కాలంలో ప్రజలు, వృద్ధులు, మహిళలు చాలా మంది ప్రజలు వారి వారి పనుల నిమిత్తం బైటికి వస్తున్నప్పుడు వారి దాహార్తి తీర్చాలని ఆలోచన తో డివిజన్ కార్పొరేటర్ వనజ అశోక్ రావు తండ్రి కీ.షే. మేచినేని నారాయణ రావు జ్ఞాపకార్థం ఈ చలివేంద్రం పెట్టడం జరిగింది అని నగర మేయర్ సునీల్ రావు అన్నారు.మా నగర పాలక పక్షాన ఈ చలి వేంద్రం కోసం అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించడం జరుగుతుంది అని మేయర్ సునీల్ రావు అన్నారు.ఒక్క మంచి ఆలోచన తో వారు చేస్తున్న ఈ సేవ కార్యక్రమం ఎంతో మంది ప్రజల దాహార్తి నీ తీర్చడం నిజంగా చాలా అభినందనీయం అని మేయర్ సునీల్ రావు అన్నారు.రాబోయే 2 నెలల కాలంలో ఈ చలి వెంద్రం కనసాగుతుంది అని కార్పొరేటర్ వనజ అశోక్ రావు అన్నారు.ఈ కార్యక్రమం లో బీవీ రావు, వెంకటేశం, డాక్టర్ వెంకటేశ్వర్లు, 42వ డివిజన్ యువ నాయకుడు మేచినేని పవన్ రావు, బడికేల కిరణ్ కుమార్,ప్రవీణ్ రావు కుమ్మరి ప్రభాకర్, మైసాని శ్రీనివాస్, సంట్టి రమూర్తి,మొగిలి శ్రీనివాస్, డీ.రవీందర్ రావు సత్యం,బత్తుల అశోక్, మధు తదితరులు పాల్గొన్నారు.

## దళిత జాతికి వెంటనే క్షమాపణ చెప్పాలి

**సూర్య తిమ్మాపూర్**



ఇటీవల తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన దళిత సమ్మేళనంలో దళితులను ఉద్దేశించి మాట్లాడుతూ కవ్వంపల్లి ప్రకాష్ అనే వ్యక్తి దళిత జాతిని ఉద్దేశించి అవమానకరమైన మాటలు మాట్లాడినందున అట్టి మాటలు వెనక్కి తీసుకొని వెంటనే దళిత జాతికి క్షమాపణ చెప్పాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పారునంది జలపతి డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులు అంటే ఓట్లు అమ్ముకునే జాతిగా అభివర్ణించడం ఓ దళితుడిగా మీరు మాట్లాడడం శోచనీయమని అన్నారు. మీలాంటి మాటల వల్ల సమాజంలో మన జాతి యొక్క పరువు మంట కలుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో దళితులు అంటరానితనం, అస్పృశ్యత అనేవి ఇప్పుడిప్పుడే దూరం అవుతున్న తరుణంలో మన జాతి పట్ల ఇంకా అదే రకంగా మాట్లాడుటం సిగ్గుచేటు అన్నారు అంతే కాకుండా దళిత జాతి పట్ల అవహేళనంగా మాట్లాడిన మాటలు వెంటనే వెనక్కి తీసుకొని దళిత జాతికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## జాన్సన్ అండ్ కోరా ఎస్ఎస్సి పరీక్షల విద్యార్థుల విజయకేతనం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఎస్ ఎస్ సి 2023-24 సంవత్సరంలో జాన్సన్ అండ్ కోరా విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. ఆణిముత్యాలు అయినటువంటి M. సంహిత(10%GPA), N.వైష్ణవి(9.8%GPA), CH. హరిణి(9.8%GPA), V.సహస్రŸ(9.8%GPA), CH.వైష్ణవి (9.7%GPA), A. సాత్విక్(9.7%GPA), K.మైథిలి(9.7%GPA), P. సంజన(9.7%GPA) మరెన్నో 9.5%GPA, 9.3%GP లు అంతేకాకుండా కోరా విద్యార్థులు అయినటువంటి V.అక్షిత(9.7%GPA), A.శ్రావ్య(9.3GPA) సాధించడం చాలా గర్వకారణం. వీరందరికీ డైరెక్టర్స్ అయినటువంటి మహిపాల్ రెడ్డి, వర ప్రసాద్, హరికృష్ణ, రామ్ రెడ్డి, సంతోష్ రెడ్డి విద్యార్థులను అభినందిం చారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ హరికృష్ణ మాట్లాడుతూ జాన్సన్ అండ్ కోరా సంస్థలు విద్యార్థుల భవిష్యత్తుకు పునాది అని ఎంతో గర్వంగా చాటిచెప్పారు. ఇందులో భాగంగా SVJC కళాశాల డైరెక్టర్స్ అందరూ కూడా విద్యార్థులను అభినందించి వారి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## కొనుగోలు కేంద్రం వద్ద ఎండ దెబ్బతో రైతు మృతి

**- 25 లక్షల ఎక్స్ గ్రేషియ ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే డిమాండ్**

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి మండలం రాగంపేట గ్రామానికి చెందిన రైతు ఐతరవేణి రాజేశం (47) ఎండ దెబ్బతో మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం రాజేశం రాగంపేటలో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రంలో వడ్లు పోసాడు. అయితే మంగళవారం వడ్లను నేర్పడానికి వెళ్లి ఎండలో ఉండడడం వల్ల వడదెబ్బ తగిలి వడ్ల కుప్ప వద్దే హఠాన్మరణం చెందాడు.మృతుడికి భార్య,ఒక కుమారుడు, ఒక కూతురు ఉన్నట్లు తెలిపారు.రైతు రాజేశం హఠాన్మరణం పట్ల రాగంపేట గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.రైతు మృతి విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ సంఘటన స్థలానికి చేరుకొని మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. జిల్లా కలెక్టర్ తో ఫోన్ లో మాట్లాడి మృతుని కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వరి ధాన్యం కొనుగోలు వెంటనే జరగాలి లేకుంటే ఇలాంటి ఘటనలు పునరాగం అవుతాయన్నారు.లారీల కొరత లేకుండా చూసి కొనుగోళ్ళను వెంట



వెంటనే ప్రారంభించాలని కోరారు. మృతుడి కుటుంబానికి 25 లక్షలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## పట్టణ అభివృద్ధికి ముఖ్యమంత్రిని నిధులు కోరిన వైస్ చైర్మన్

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట లో జరిగిన కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభలో జమ్మికుంట మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని శాలువాతో సత్కరించి ఆత్మీయ సన్మానం జరిపారు జమ్మికుంట మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు అందుకు సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి లోక్ సభ ఎన్నికల తర్వాత జమ్మికుంట మున్సిపాలిటీ అభివృద్ధి కోసం అవసరమైన నిధులు తప్పకుండా కేటాయిస్తానని హామీ ఇచ్చారని వైస్ చైర్మన్ తెలిపారు

## మున్సిపల్ చైర్మన్ గడపగడపకు ప్రచారం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కొత్తపల్లి మున్సిపల్ పట్టణంలో మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు ఆధ్వర్యంలో స్థానిక వార్డులో ఇంటింటికి మన కరీంనగర్ నియోజకవర్గం పార్లమెంట్ అభ్యర్థి బోయిన్పల్లి వినోద్ కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని గడప గడపకు ప్రచారం చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో స్థానిక నాయకులు రుద్రరాద,మంచి కట్ల అశోక్, అడిగొప్పుల చక్రపాణి, ఏడో వార్డు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలు తూచా తప్పక అమలు చేస్తాం...

**-పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

**సూర్య-పెద్దపల్లి రూరల్**

ఆరు గ్యారెంటీలు తూచా తప్పక అమలు చేస్తామని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. మండలంలోని కనగర్తి, కాపులపల్లి,రాగినేడు, కుర్మపల్లి, బ్రాహ్మణపల్లి, బొంపల్లి, మేరపల్లి గ్రామాలల్లో మంగళవారం ఉపాధి హామీ కూలీలకు, గ్రామ ప్రజలకు పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ను మే 13వ తేదిన జరిగే పార్లమెంటు ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులందరినీ అన్ని రకాలుగా కాపాడుకునే బాధ్యత కాంగ్రెస్ పార్టీదే అని



భరోసా ఇచ్చారు. ఇందిరమ్మ రాజ్యం రావాలంటే మే 13 వ తేదీన హస్తం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక తరుగు పేరిట నిలువు దోపిడీ అనేది లేకుండా, వడ్ల కటింగ్ లేకుండా రైతులందరికీ మేలు చేశామని తెలియజేశారు. ఉపాధి హామీలు రోజువారి కూలిని 400 కు పెంచుతామని ప్రతి కుటుంబానికి రెండు వందల రోజుల పని కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జెడ్పీటిసి బండారి రామూర్తి, మాజీ ఎంపీపీ సందనవేణి రాజేందర్ యాదవ్, మండల సత్యనారాయణ రెడ్డి, ఎడెల్లి శంకర్, కట్కూరి సుధాకర్ రెడ్డి , చింతపండు సంపత్, గుమ్మడి విజయ్, సూత్రపు పరమేశ్ , పూదరి మహేందర్, గంగుల వెంకటేష్, ఎనగందుల ప్రదీప్, వీరేశం, లక్ష్మణ్, జడల రాజు, గుర్రాల రాజు, శ్రీనివాస్, ఈర్ల పోచాల, బండారి సునీల్, నల్లపు తిరుపతి, చొక్కయ్య, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు, ఉపాధి కూలీలు, గ్రామ ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.




## గడ్డం వంశీకృష్ణ గెలుపు కొరకు దళిత సంఘాల మద్దతు

**సూర్య-పెద్దపల్లి టౌన్**

పెద్దపల్లి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మహనీయుల ఆశయ సాధన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బొంకూరి కైలాసం దళిత బహుజనులకు విజ్ఞప్తి చేశారు . పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో దళిత నాయకుల ఆధ్వర్యంలో విలేకరుల సమా వేశంలో మాట్లాడారు. బిజెపి అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ రిజర్వేషన్లను తొలగిస్తారని, రాజ్యాంగాన్ని మార్చి వేస్తారని ఈ మాట లను ఆ పార్టీ పెద్దలే చెబుతున్నారని రిజర్వేషన్లతో పాటు రాజ్యాంగాన్ని పరి రక్షించుకోవాలంటే కేంద్రంలోని బిజెపిని గద్దె దించి కాంగ్రెస్ పార్టీని గెలి పించాలని అన్నారు. బిజెపి పాలనలో దళిత గిరిజన మైనార్టీలతోపాటు మహి ళలకు రక్షణ లేకుండా పోయిందని వారిపై దాడులు నిత్య కృత్యం అయ్యా యని ఈ దేశ మెజార్టీ ప్రజలకు రక్షణతో పాటు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షి ంచాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాల్సిందేనని అందుకు దళిత బహుజన అందరూ కంకణ బద్దలు దళిత సంఘలా నాయకులు పేర్కొన్నారు . పెద్దపల్లి నియోజకవర్గ టిఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ మంత్రిగా ఉండి దళితులకు చేసింది ఏమీ లేదని దళిత బంధు చైర్మన్ గా ఉండే దళిత బందు అవినీతికి సాక్ష్యంగా మిగిలారని ఐదేళ్లు మంత్రిగా ఉండి ఏమీ చేయలేని వ్యక్తి ఎంపీగా ఏం చేస్తారని ఎస్సీ కార్పొరేషన్ ను నిర్వీర్యం చేశారని ఆరోపించారు. ఎస్సి కార్పొరేషన్ నుండి ఇవ్వకుండా సబ్ ప్లాన్ నిధులను సైతంపక్కదారి పట్టించారని విమర్శించారు. ఈ సమావేశంలో కుక్క చంద్రమోగిలి అంబేద్కర్ యువజన సంఘ%శీ% రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసరి దశరథం, పొనగంటి రాజానర్సు అంబెద్కర్ సంఘ సీనియర్ నాయకులు కుమ్మరి అంజయ్య అంబెద్కర్ సంఘము మండల ప్రెసిడెంట్ అంబెద్కర్ సీనియర్ నాయకులు చిరంజీవి, కి శ్రీనివాస్, మల్లయ్య, మల్లయ్య పెరుక ఎల్లేష్ ఉన్నారు.



## మోసపూరితమైన కాంగ్రెస్ కు ప్రజలు బుద్ధి చెప్పాలి

**- పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

మోసపూరితమైన వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్కు పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తమ ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి కోరారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం కూనారం, మంగపేట ,వెన్నంపల్లి గ్రామాలలో పెద్దపల్లి బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కు మద్దతుగా పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి ఉపాధి హామీ కూలీల వద్ద ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను ఓటు అభ్యర్థించారు. అనంతరం కూలిలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. మూడు నెలలకే ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తున్నారని బీఆర్ఎస్ పాలనలో ప్రజా సంక్షేమం, అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ప్రత్యేకతను సంతరించుకు న్నదన్నారు. అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో మాత్రం విఫలమయ్యారన్నారు. ఆరు గ్యారెంటీలను అమలు చేయని కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని ఓట్లడుగ ుతారని విమర్శించారు. పెద్దపెల్లి పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీ పీ నూనెటి సంపత్,ఎంపీటీసీలు కొల్లూరి రమాదేవి – రాయమల్లు, జెట్టి దేవయ్య, నాయకులు నిదానపురం దేవయ్య, కొట్టె రవి , కొట్టే సమ్మ య్య, నరేండ్ల సదానందం,మాజీ సర్పంచ్ లు బుర్ర సదానందం,బొట్కు రవి, నాయకులు ముస్కు రవి, కుంభం రాజు, బుర్ర తిరుపతి, కానుగంటి శేఖర్, కారంగల రమేష్, కారుకూరి సత్యనారాయణ, మేడుదుల రాజకుమార్ నాగ భూషణం,తొట్ల శ్రీనువాస్, ములకుంట్ల రమేష్,మహేష్, జనార్దన్, కాంపెల్లి సతీష్, బీ ఆర్ ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదవ తరగతి వార్షిక పరీక్షల్లో టాపర్స్ వీరే.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**





విద్యాశాఖ విడుదల చేసిన పదవ తరగతి వార్షిక ఫలితాల్లో మండ ల పరిధిలోని 12 హైస్కూల్ల లో 247 మంది విద్యార్థులకు గాను 242 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై ఫలితాల్లో 97% ఉత్తీర్ణత సాధించారు. అందులో పెగడపల్లి జడ్పీహెచ్ఎస్ స్కూల్ విద్యార్థులు సైండ్ల అజయ్ కుమార్ 9.8, కూస మేఘన 9.8, చొప్పరి సతీష్ 9.7, పత్తి శ్రీనిధి 9.7, మల్యాల మోడల్ స్కూల్ విద్యార్థులు ముస్కు వైష్ణవి 9.7, బొమ్మ అక్షయ్ 9.5, కెంచ కార్తీక్, పైడిపల్లి శ్రీకాంత్, కదురు అలేఖ్య, ముస్కు శ్రీనిధి, గూడెపు స్నేహ లు9.3 సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులతో పాటు పలువురు అభినందించారు.



## జాఫర్ ఖాన్ పేటలో పౌర హక్కుల దినోత్సవం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలం జాఫర్ ఖాన్ పెట్ గ్రామంలో తహసిల్దార్ జాహిద్ పాష ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎండి జాహెద్ పాషా పాల్గొని ఎస్సీ కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే నా దృష్టికి తీసుకు రావాలన్నారు. రెండు గ్లాసుల ధోరణిని విడనాడాలని, ఆలయాల్లో ప్రవేశాన్ని అడ్డుకోకూడదని, కుల మతాల తారతమ్యం చూపరాదని సూచించారు. దళిత వాడల్లో సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని, గ్రామాల్లో సంపూర్ణ అక్షరాస్యత తోనే వివక్ష దూరమవు తుంద న్నారు. ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని గ్రామ స్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కలకోటి రామ్మోహన చారి, ఎస్సై బి ఓంకార్ యాదవ్, ఏవో నాగార్జున, మెడికల్ ఆఫీసర్ భావన, ఆర్ ఐ ఉదయశ్రీ, పౌర హక్కుల దినోత్సవ ప్రత్యేక అధికారి రాజశేఖర్, అంబేద్కర్ కార్యాలయ సిబ్బంది విష్ణు, స్వామి, స్థానిక నాయకులు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గెలుపు కోసం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో ఉపాధి హామి కూలీల వద్ద ఎమ్మెల్యే విజయరమణరావు సూచన మేరకు మంగళవారం స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ చేతి గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే, సంక్షేమ పథకాలు సబండవర్గాలకు అందాలంటే కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఉపాధి కూలీలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు అల్లంల దేవేందర్, తులా మనోహర్ రావు, బంగారు రమేష్,పులి ఇంద్రకరణ్ రెడ్డి ,రానవేన శ్రీనివాస్ ,సొన్నాయిటెంకం శివరామకృష్ణ ,రానవేన క్రాంతి ,రానావేన సతీష్, బందెల శ్రీనివాస్, కారుపాకల రమేష్ , మెరీటం రాజశేఖర్ తదితర నాయకులు పాల్గొన్నారు.



## ఎస్ఎస్ సి ఫలితాల్లో గాయత్రి విద్యార్థుల వంద శాతం ఉత్తీర్ణత ...

**సూర్య-పెద్దపల్లి టౌన్**



ఎస్ ఎస్ సి ఫలితాల్లో పెద్దపల్లి పట్ట ణంలోని గాయత్రి విద్యానికేతన్ కి చెందిన గడ్డం అభిరామ్ 9.8 జిపిఎ, బాలుసాని సాక్షిత 9.7 జిపిఎ మరి యు పోలోజు వర్షిని 9.0 జిపిఎ సాధించడంతో పాటు వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు గాయత్రి విద్యాసంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్ర మంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఇక ముందు చదివే కోర్సులలో కూడా కేవలం మార్కులపై దృష్టి పెట్టకుండా జ్ఞానము, నైపుణ్యము సాధిం చేలా బాగా చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు గొప్ప పేరు తేవాలని కోరు తూ ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను, గత 11 సంవత్సరాలుగా వంద శాతం ఉత్తీర్ణత సాధించడంలో కృషి చేసిన ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, రజియుద్దీన్, లింగేశ్వర్, రిజ్వాన్, నవీన్ పాల్గొన్నారు.

## అంతర్జాతీయ ఐకాన్ అవార్డు అందుకున్న కళాకారుడు

**సూర్య ముత్తారం**



ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన మండల రమేష్ సింగరేణి కార్మికుడు, కళాకారుడు అంతర్జాతీయ ఐకాన్ అవార్డు అందుకున్నాడు. సోమవారం రోజున అంతర్జాతీయ నృత్య దినోత్సవం సందర్భంగా స్నేహ ఆర్ట్స్ అకాడమీ వారు సౌత్ గోవాలో నేషనల్ ఐకాన్ అవర్స్ ఇవ్వడం జరిగింది. మండల రమేష్ అంతర్జాతీయ ఐకాన్ అవార్డుకు ఎంపికైనందున డిప్యూటీ మేయర్ శ్రీబాబు చేతుల మీదుగా అంతర్జాతీయ ఐకాన్ అవార్డు అందుకున్నారు. మండలంలోని ప్రజలు, నాయకులు, అధికారులు మండల రమేష్ ను అభినందించారు.

# రాజకీయ యుద్ధం చేసి రాజ్యాధికారం సాధించుకోవాలి

## - ధర్మ సమాజ్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి: చిలువేరు శ్రీకాంత్

**సూర్య - మానకొండూర్ :**

రాజకీయ యుద్ధం చేసి రాజ్యాధికారం సాధించుకోవాలని ధర్మసమాజ్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థి చిలువేరు శ్రీకాంత్ అన్నారు. మానకొండూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ధర్మసమాజ్ పార్టీ గోడ పత్రులను ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ దేశంలో పార్లమెంటు ఎన్నికల యుద్ధం ప్రారంభమైందని 10 శాతం ఉన్న అగ్రకుల దొరలు వారి బంధు వర్గం అంతా వివిధ పార్టీల పేరుతో ఒకటై పోటీ చేస్తూ 90 శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీ బీసీ ఓట్లను కొనుగోలు చేస్తూ ఆకర్షకులకు లొంగదీసుకుంటూ భయపెడుతూ వారు సింహాసనం పై కూర్చోవాలని ఆలోచిస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ ఎస్సీ



ఎస్టీల కోసం ధర్మసమాజ్ పార్టీ ప్రాంతీయ రాజకీయ పార్టీ తరపున కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థిగా తాను బరిలో ఉంటున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో పూలే, సాహూ, అంబేద్కర్, కాన్షీరాం ఆశయ సాధన కోసం మూడున్నర కోట్ల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీల సంఖ్యలను బద్దలు కొట్టి వారిని విడిపించేందుకే ధర్మ సమాజం పార్టీని స్థాపించడం జరిగిందని తెలిపారు. పార్లమెంటు చట్టసభల్లో బీసీల కోసం 50 శాతం రిజర్వేషన్ బిల్లు మహిళా బిల్లులో బీసీ ఎస్సీ ఎస్టీ మహిళలకు ఉపకోట బిల్లు కులగలను చట్ట కోసం బిల్లు ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ మొదలగు బిల్లులకై పోరాటం చేస్తామని అందరికీ విద్యా వైద్యం చేతినిండా పని ఇల్లు భూమి మొదలగు వాటిపై విప్లమాత్మక పోరాటం కోసం ధర్మాజీ పార్టీ తరపున పోరాటానికి ఆయన సిద్ధమని తెలిపారు ధర్మ సమాజ్ పార్టీ చెప్పుల గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థిగా విజయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ మానకొండూరు నియోజకవర్గం ఇంచార్జ్ రాసపురి రాజేంద్ర ప్రసాద్, జిల్లా కోశాధికారి అరెల్లి బాబు, నరేష్, శ్రీకాంత్, మల్లికార్జున్, ప్రశాంత్, లక్ష్మణ్, శివాజీ తదితరులు పాల్గొన్నారు..

## డివైడర్ పై చెట్లను తొలగించి గడ్డిజాతి మొక్కలు పెంచాలి

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ నంది కమాన్ దగ్గర డివైడర్ పైన చెట్లు నాటడం వల్ల మారుపాక గ్రామానికి వెళ్లేవారికి డివైడర్ పై చెట్లు ఉండడంతో సిరిసిల్ల నుండి వచ్చే వాహనాలు కనపడక రోడ్ క్రాస్ చేస్తే ఆక్సిడెంట్ జరిగే ప్రమాదం ఉన్నందున డివైడర్ పైన ఉన్న చెట్లను తొలగించి, గడ్డి జాతి మొక్కలు పెంచాలని పలువురు వాహనదారులు, ప్రయాణీకులు సంబంధిత శాఖ అధికారులను కోరుతున్నారు.

## విద్యార్థుల ప్రతిభ అభినందనీయం

**-ఎస్ఐ ఉమసాగర్**

**సూర్య వెల్గటూరు**



రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన 10వ తరగతి ఫలితాల్లో మండల విద్యార్థుల ప్రతిభ అభినందనీయమని వెల్గటూర్ ఎస్ఐ ఉమసాగర్ అన్నారు. వెల్గటూర్ మండలం కోటిలింగాల లోని మహాత్మా జ్యోతిభాపూలె పాఠశాల విద్యార్థులు మందపల్లి పార్థు, నితిన్ లు అద్భుతమైన ప్రతిభ కనబర్చి 9.8జిపిఎ లు సాధించగా వారిని శుక్రవారం స్థానిక ఎస్ ఐ ఉమసాగర్ తమ కార్యాలయంలో అభినందించారు. పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశం విద్యార్థుల తల్లితండ్రులు ఉన్నారు.

## పది ఫలితాల్లో కేరళ మోడల్ విద్యార్థుల ప్రతిభ

**సూర్య - సుల్తానాబాద్**





ప్రభుత్వం ప్రకటించిన పదో తరగతి ఫలితాల్లో సుల్తానాబాద్ పట్టణంలోని ఆల్ఫోర్స్ హైస్కూల్, ఇండియన్ పబ్లిక్ స్కూల్, కేరళ మోడల్ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి ఉత్తమ ఫలితాలను సాధించారు. కేరళ మోడల్ స్కూల్ విధ్యార్థులు తొడుపునూరి సాయి సిరి, రాపోలు శ్రీ హర్షిత 10 జిపిఏ సాధించారు. అలాగే 9.8 జీపీఏ లో ఆరుగురు విద్యార్థులు ఉత్తీర్ణులైనారు. పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కేరళ మోడల్ హైస్కూల్ కరస్పాండెంట్ సీజ్జు. ఎస్ నాయర్ తెలిపారు. ఈ సందర్భంగా సిజ్జు ఎస్ నాయర్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు తమ స్కూల్ నిరంతరం కృషి చేస్తుందని, మంచి అధ్యాపక బృందం చే విద్యార్థులకు బోధనను అందిస్తున్నామని అన్నారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్ సిజ్జు ఎస్ నాయర్ తోపాటు వైస్ ప్రిన్సిపాల్ స్మిత ఎస్. నాయర్, అధ్యాపక బృందం అభినందించారు.

## ఘనంగా రేణుక ఎల్లమ్మ బోనాల పండుగ

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో నూతనం గా నిర్మించిన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలోని విగ్రహ ప్రతిష్టా పనతో పాటు ప్రత్యేక పూజలు ఆలయ పూజారులు నిర్వహించారు. సోమవారం రేణుక ఎల్లమ్మకు అభిషేకంను సుమారు వెయ్యి బిందెలతో చేశారు. మంగళవారం రోజున చివరి ఘట్టం కావున అంగరంగ వైభవంగా రేణుక ఎల్లమ్మ బోనాలను డప్పు చప్పులతో పూనకాల మధ్య బోనం ఎత్తుకొని గ్రామ ప్రజలు, గౌడ కులస్తులు కదిలి అమ్మవారికి బోనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ కులస్తులు, గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, ప్రజలు కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పదిలో ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

**సూర్య, ఇల్లందకుంట**

మంగళవారం విడుదలైన 10వ తరగతి ఫలితాలలో ఇల్లందకుంట మండలం లోని మొత్తం 9 ప్రభుత్వ పాఠశాలల నుండి 59 బాలురు ,86 బాలికలకు గాను మొత్తం 145 మంది పరీక్షకు హాజరు కాగా వీరిలో 52 మంది బాలురు, 80 మంది బాలికలు వెరసి మొత్తం 132 మంది పాసైనారని, అనగా బాలురు 88 శాతం, బాలికలు 93 శాతం మొత్తం ప్రభుత్వ పాఠశాలల ఉత్తీర్ణత శాతం 91 గా రావడం జరిగిందని మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని కేజీబీవీ ఇల్లందకుంట నుండి 9.7 జీపీఏతో శ్రీదేవి మొదటి స్థానంలో నిలవగా, 9.5 జీపీఏతో నమ్రత అలాగే జెడ్ పి హెచ్ ఎస్ ఇల్లందకుంట నుండి 9.5 జీపీఏతో గుంటి దివ్య లు ఇద్దరు రెండవ స్థానంలో నిలిచారన్నారు. ఈ సంవత్సరం 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. ఈ ఫలితాల ఆధారంగా వచ్చే విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేసి మరిన్ని ఉత్తమ ఫలితాలకు కృషి చేస్తామని అన్నారు.

## టిబి వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి.

**- జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్**

**సూర్య జిగిత్యాల**

టిబి వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం కల్లెడ పీహెచ్సీ పరిధిలోని పలు కేంద్రాలలో టీబీ వ్యాధి నిర్ధారణ పరీక్షల శిబిరంను ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించారు. కల్లెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని నిర్వహించిన ఈ శిబిరాల్లో క్షయ వ్యాధి (టిబి) నిర్మూలన కొరకు పరీక్షలు నిర్వహించి అవగాహన కల్పించారు. తారక రామా నగర్, మోతే, తిప్పన్నపేట, కల్లెడ ఆరోగ్య కేంద్రాలలో జగిత్యాల జిల్లా ఉప వైద్యాధికారి, కల్లెడ ఇంఛార్జి డాక్టర్ శ్రీనివాస్ టీబీ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎంఓ డాక్టర్ రవిశంకర్, హెచ్ ఈ ఓ జగదీష్ , ల్యాబ్ టెక్నీషియన్ ఆర్ బెనర్జీ తో పాటు ఆరోగ్య సిబ్బంది, ఆశ, వర్కర్లు, స్థానికులు పాల్గొన్నారు.

## దళిత సమాజానికి ప్రకాశ్ క్షమాపణలు చెప్పాలి

**- బీఆర్ఎస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి : అభిలాష్**

**సూర్య - మానకొండూర్ :**



ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారయణ సోదరుడు కవ్వంపల్లి ప్రకాశ్ దళితుల పట్ల చేసిన అసభ్యకర వాక్యాలను ఖండిస్తున్నామని వెంటనే దళిత సమాజానికి కవ్వంపల్లి సత్యనారాయణ తోపాటు ఆయన సోదరుడు ప్రకాష్ క్షమాపణలు చెప్పాలని బీఆర్ఎస్ పార్టీ మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల అభిలాష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మానకొండూరు మండల కేంద్రంలో నియోజవర్గ దళిత సంఘాల ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు విపరీతంగా డబ్బు సంపాదించారని, అహంకారం నెత్తికెక్కి దళితుల పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. కవ్వంపల్లి ప్రకాష్ దళితులు ఓట్లు అమ్ముకుంటారని ఒక నింద వేయడం ఏంటని ప్రశ్నించారు. డబ్బులకు అమ్ముడుపోయేది కవ్వంపల్లి సత్యనారయణ ఆయన సోదరులన్నారు. దళిత జాతిని అవమానించిన ప్రకాశ్ వెంటనే భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే మానకొండూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యేను తిరగబోనివ్వం అని హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో గంట మహిపాల్, లింగాల లక్ష్మణ్, ఎలగందుల సుదర్శన్, సంపత్, మల్లేశం, శంకరయ్య, ఆంజనేయులు, తిరుపతి, దేవయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

**సూర్య మల్యాల**



మల్యాల మండలం లంబాడి పల్లె గ్రామంలో కాంగ్రెస్ నాయకులు మంగళ వారం ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏడెల్లి చంద్రయ్య, గుర్రం వెంకన్న, కట్కూరి కరుణాకర్ ,హేమంత్ ,రాజనర్సయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో 10 వ తరగతిలో 95.76 శాతం ఉతీర్ణత

**సూర్య జిగిత్యాల**

జగిత్యాల జిల్లాలో 10వ తరగతిలో 95.76 శాతం విద్యార్థులు ఉత్తీర్ణుల య్యారు. జిల్లాలో విద్యార్థులు 5668 మందికి గాను 5379 మంది ఉత్తీర్ణులు కాగా 94.90 శాతం గా నమోదయ్యింది. విద్యార్థినులు 5712 కు గాను 5519 మంది ఉత్తీర్ణులు కాగా 96.62 గా నమోదయ్యింది. మొత్తంగా 11380 మంది విద్యార్థులకు గాను 10898 మంది 95.76 శాతం ఉత్తీర్ణత సాధించారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన ఘన్ముకుల మోడల్ స్కూల్

**సూర్య, వీణవంక**



మంగళవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో తెలంగాణ మోడల్ స్కూల్, ఘన్ముకుల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని ప్రిన్సిపాల్ డా. ఏ. వేణు గోపాల రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం 95 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షకు హాజరు కాగా 92 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయి 97 శాతం ఫలితాల శాతం ఉందని పేర్కొన్నారు. కాగా చిలగాని శివగణేష్ 9.8 (కిష్టంపేట), పచిమట్ల ఆకాంక్ష 9.7 (వీణవంక), గాజుల సమిలిత 9.5 (మల్లన్నపల్లి), గెల్లు మల్లికార్జున్ 9.5 (హిమ్మత్ నగర్) అత్యధిక మార్కులు సాధించారని అన్నారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను, కృషి చేసిన ఉపాధ్యాయులను ప్రిన్సిపాల్ వేణు గోపాల రెడ్డి అభినందించారు.

## బిఆర్ ఎస్ పరిపాలనలో ఎన్నో సంక్షేమ పథకాలు

**సూర్య ఎండపల్లి**



మండలం లోని రాజారాం పల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీలు రైతు హమాలి సోదరుల తో మంగళవారం బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కొప్పుల ఈశ్వర్ గతంలో చేసిన అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ. భారాస పార్టీ మండల అధ్యక్షులు సింహాచలం జగన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తీర్చడంలో విఫలం చెందారని. రానున్న ఎన్నికల్లో అందరూ బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి కొప్పులఈశ్వర్ ని గెలిపించాలని ఉపాధి హామీ కూలీలను రైతు హమాలీలను కోరారు. కార్యక్రమంలోరాజారంపల్లి ఎంపీటీసీ గాజుల మల్లేశం మండల కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ రియాజ్ ఏలేటి చంద్రారెడ్డి మెరుగు జానీ దుర్గం కృష్ణ ఇప్పల రాజు మేకల రాజేశం జక్కుల తిరుపతి సిహెచ్ తిరుపతి ఉప్పు రాజయ్య దేవి నరేష్ గాజుల నరేష్ బైరి రామచందర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కళాకారులు అన్నారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందంచే జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా పౌర సంబంధాల అధికారి ఆధ్వర్యంలో ఓటర్ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. రామగిరి మండలం లోని పన్నూరు గ్రామ పంచాయతీ, సెంటనరి కాలనీ లొ ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఓటు ప్రజాస్వామ్య పద్ధతిలో ఉపయోగించే ప్రజల చేతిలో ఆయుధమని అన్నారు. సమర్థవంతమైన పాలకులను ఎన్నుకోవాల్సిన బాధ్యత ప్రజలందరి పైన ఉందని పాట మాట రూపంలో ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు, కళాకారులు జనగామ రాజనర్సు, ఈదునూరి పద్మ, కోంద్ర వెంకన్న గౌడ్, ఇల్లందుల మల్లేష్ గౌడ్, బుర్ర శంకర్ గౌడ్, దీకొండ శ్రావణ్, జిన్న రమ, కన్నూరి రేణుక, అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు


సూర్య
www.suryaa.com
రాజన్నసిరిసిల్ల
బుధవారం 1 మే 2024



# ప్రపంచ కార్మిక దినోత్సవం 138 వ. మేడే కార్యక్రమాలను విజయవంతం చేయండి

**సూర్య తంగళ్లపల్లి**

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో, సిఐటియు మండల ముఖ్య నాయకుల సమావేశం కుడిక్యాల కనకయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ హాజరై మాట్లాడుతూ, కార్మిక వర్గం తమ హక్కుల సాధన కోసం జరిగిన పోరాటంలో తమ రక్తం చిందించి అమరులైన వారి త్యాగాలతో కార్మిక వర్గానికి కొన్ని హక్కులు ఏర్పడ్డాయని, అప్పటినుండి ప్రపంచవ్యాప్తంగా కష్టజీవులు కార్మికులందరూ మే 1 వ తేదీన ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందని, మే 1 న 138వ మేడే సందర్భంగా సిఐటియు



ఆధ్వర్యంలో తంగళ్ళపల్లి మండల కేంద్రంతోపాటు పలు గ్రామాలలో సిఐటియు జెండా ఆవిష్కరణ, మేడే కార్యక్రమాలను ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని, మన హక్కుల కోసం పోరాడి అమరులైన వారి త్యాగాలను స్మరించుకుంటూ వారికి విప్లవ జోహార్లు అర్పిస్తూ, రాబోయే రోజుల్లో కార్మిక చట్టాల హక్కుల పరిరక్షణ కొరకు, కార్మిక వర్గం అందరం ఐక్యంగా ముందుకు సాగాలని ప్రతిజ్ఞ చేస్తూ జరిగే కార్యక్రమాలలో మండలంలోని కార్మిక వర్గ ప్రజలు కష్టజీవులందరూ పెద్ద ఎత్తున పాల్గొని మేడే కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మండలంలోని అన్ని రంగాలలో పనిచేస్తున్న కార్మికులందరూ రేపు బుధవారం ఉదయం 9 గంటల వరకు తంగళ్ళపల్లి మండల కేంద్రం లోని సిఐటియు కార్యాలయం వద్దకు రావాలని తెలిపారు. ఈ సమావేశంలో తంగళ్ళపల్లి ఆసాముల సంఘం అధ్యక్షులు గోనె పర్శరాములు,అవదూత హరిదాసు, కోడం వేణు,రాజమల్లు,రాంనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## మే 3న ముఖ్యమంత్రి బహిరంగ సభను విజయవంతం చేద్దాం..

**- కేకే మహేందర్ రెడ్డి**

**సూర్య సిరిసిల్ల టౌన్**

ఎన్నికల ప్రచారంలో భాగంగా మే 3న సిరిసిల్లలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటిస్తున్న నేపథ్యంలో ఇక్కడి కాంగ్రెస్ నేతలు సభ ప్రాంగణం కోసం స్థల పరిశీలన చేశారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా మే మూడున సిరిసిల్లలో పిసిసి అధ్యక్షుడు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటిస్తున్న నేపథ్యంలో సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ నేతలు స్థానిక విద్యానగర్ ప్రాంతంలో స్థల పరిశీలన చేశారు. భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు స్థలాన్ని మంగళవారం రోజున పరిశీలించారు. సుమారు లక్ష మందితో జరిగే భారీ బహిరంగ సభకు జనాల్ని తరలించేందుకు చేపట్టాల్సిన చర్యలపై పార్టీ కార్యకర్తలతో చర్చించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ మూడున సిరిసిల్లలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటిస్తున్న నేపథ్యంలో ప్రజలు భారీగా తరలివచ్చి ఇట్టి సభను విజయవంత చేయాలని పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వెలిచాలా రాజేందర్ రావును భారీ మెజార్టీతో గెలిపించి ఈ ప్రాంత అభివృద్ధికి సహకరించాలని కోరారు. స్థల పరిశీలించిన వారిలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, నాగుల సత్యనారాయణ గౌడ్,గడ్డం నరసయ్య, వైద్య శివప్రసాద్,ఆకునూరి బాలరాజు,మ్యాన ప్రసాద్,నాయక్,వెలుముల తిరుపతి, కాముని నళినికాంత్,నేరెళ్ల శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెర సంఘం ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ సిద్ధోగం వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల ఇందిరానగర్ వడ్డెర సంఘం ఆధ్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ సిద్ధోగ%శీ% వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని ఇందిరానగర్ వడ్డెర సంఘం ఆధ్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణ వేడుకలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. మంగళవారం పోచమ్మ దేవతకు బోనాలు సమర్పించారు. మహిళలు భారీగా తరలివచ్చి నెత్తిన బోనం ఎత్తుకొని డప్పు చప్పుళ్ళ మధ్య పురవీధుల గుండా ఊరేగుతూ సాయి నగర్ పోచమ్మ దేవాలయానికి చేరుకొని అమ్మవారికి భక్తులు చెల్లించుకున్నారు. తమ కుటుంబ సభ్యులను,తమ వ్యాపారాన్ని సజావుగా చూడాలని ఆ తల్లిని వేడుకున్నారు. రాత్రికి పుట్ట బంగారం తెచ్చుట తెల్లవారుజామున శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణం నిర్వహిస్తారని నిర్వాహకులు తెలిపారు.





## ఎన్నికల విధులపై మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల విధులపై మాస్టర్ ట్రైనర్లకు మంగళ వారం శిక్షణ ఇచ్చారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లోని ఎన్ఐసీ హాల్ లో జిల్లాలోని 35 మంది మాస్టర్ ట్రైనర్లకు వేములవాడ ఏఆర్ ఓ, ఆర్డీవో రాజేశ్వర్ మంగళవారం శిక్షణ ఇచ్చారు. పోలింగ్ ఒక రోజు ముం దు, పోలింగ్ రోజు పీఓ, ఏపీఓ, ఓపీఓలు నిర్వర్తించాల్సిన బాధ్యతలపై వివరి ంచారు. భారత ఎన్నికల సంఘం నియమ, నిబంధనల ప్రకారం ఎన్ని కల విధులు కేటాయించిన ఉద్యోగులు అందరూ విధులు నిర్వర్తించాలని ఆదేశి ంచారు. అనంతరం మాస్టర్ ట్రైనర్ల సందేహాలను నివృత్తి చేశారు. వారి సమ స్యలు అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ సిరిసిల్ల ఆర్డీవో రమేష్, సీపీఓ శ్రీని వాసాచారి, మాస్టర్ ట్రైనర్ మహేందర్ రెడ్డి మాస్టర్ ట్రైనర్లు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారం

**సూర్య తంగళ్లపల్లి**

కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ మద్దతుగా తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ఎంపీపీ పడిగల మానస రాజు ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి కారు గుర్తుపై ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకట రమణారెడ్డి, తంగళ్ళపల్లి మాజీ సర్పంచ్ కోడం సంధ్యారాణి, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పదిలో మెరిసిన ఆణిముత్యం

**సూర్య సిరిసిల్ల టౌన్**



పదో తరగతి ఫలితాల్లో ఆక్స్ ఫోర్డ్ సైనిక్ హై స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల ప్రేరణతో ఉత్తమ ఫలితాలు నమోదు చేశారు. అత్యధిక గ్రేడులు సాధించి అందరితో ఔరా అనిపించారు. ఆక్స్ ఫోర్డ్ సైనిక్ హైస్కూల్ లో చిలుక సత్యనారాయణ కావ్య దంపతులకు చెందిన అనుష్క విద్యార్థిని 10 జిపిఏకు 10 జిపిఏ పాయింట్లు సాధించి ప్రతిభ చాటింది. 10 జీపీఏ సాధించిన విద్యార్థిని అనుష్కను రాజన్న సిరిసిల్ల జిల్లా డిఈఓ రమేష్ కుమార్,కరస్పాండెంట్ చిలుక కిరణ్ కుమార్, ప్రిన్సిపాల్ చిలుక పావని,ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అభినందించారు.



## మున్నూరుకాపు కార్పోరేషన్ విధివిధానాలు రాష్ట్ర ప్రభుత్వానికి అందజేత

**- తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు సంఘాలు**

**సూర్య, వేములవాడ**

వచ్చే నెల మే 5 తేదీన ఆదివారం రోజున ఉదయం 10 గంటలకు మున్నూరుకాపు కార్పోరేషన్ విధివిధానాలను మున్నూరుకాపు రాష్ట్ర సంఘాల అధ్వర్యంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు, ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే అది శ్రీనివాస్ కు వేములవాడ శ్రీ రాజరాజేశ్వరి సన్నిధిలో విధివిధానాల పత్రాలకు ప్రత్యేక పూజలు చేయించి అందజేయడం జరుగుతుందని, రాష్ట్ర ప్రభుత్వం సూచన మేరకు కొండ దేవయ్య పటేల్, ఎడ్ల రవి పటేల్ బండి సంజీవ్ పటేల్ రూపకల్పన చేయడం జరిగింది. గ్రామస్థాయిలోని నిరుపేద మున్నూరు కాపు యొక్క భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఈ విధివిధానాలను రూపకల్పన చేయడం జరిగిందని రాష్ట్ర మున్నూరుకాపు సంఘాల ప్రతినిధులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు రాష్ట్ర సంఘాల రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,33 జిల్లాల అధ్యక్షులు 119 నియోజకవర్గ కో-ఆర్డినేటర్లు, మండల అధ్యక్షులు ప్రతి ఒక్కరూ హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



## కామ్రేడ్ సామల మల్లేశం ఈతరం నాయకులకు ఆదర్శం

**- చాడ వెంకటరెడ్డి**

**సూర్య సిరిసిల్ల టౌన్**

పేదల సంక్షేమం కోసం అలుపెరగని పోరాటం చేసిన కామ్రేడ్ సామల మల్లేశంను ఈతరం నాయకులు ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని సిపిఐ కేంద్ర కమిటీ సభ్యులు చాడ వెంకటరెడ్డి అన్నారు. సిరిసిల్లాలో అనారోగ్యంతో మృతి చెందిన కార్మిక నాయకుడు సామల మల్లేశం కుటుం బాన్ని చాడ వెంకటరెడ్డి పరామర్శించారు. సామల మల్లేశం చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ సిరిసిల్లతో పాటు మహారాష్ట్ర, సోలాపూర్,భీమండి వంటి ప్రాంత ాలలో కమ్యూనిస్టు భావాజాలాన్ని వ్యాపింప చేసిన ఘనత సామల మల్లేశంకి దక్కుతుందన్నారు. ఇక్కడి పవర్లూమ్ కార్మికుల,బీడీ కార్మికుల సమస్యలపై ఎప్పటికప్పుడు ఉద్యమాలు నిర్వహిస్తూ వారి హక్కులను కాపాడాడని గుర్తు చేశారు. నేటి నాయకత్వం సామల మల్లేశంను ఆదర్శంగా తీసుకొని ముం దుకు సాగాలని చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు,పంతం రవి, కడారి రాములు,అజ్జు వేణు,సోమ నాగరాజు,మీసా లక్ష్మణ్,నల్ల చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## రెయిన్బో విద్యార్థుల ప్రభంజనం

**సూర్య సిరిసిల్ల టౌన్**

పదో తరగతి ఫలితాల్లో రెయిన్బో ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ స్టూడెంట్స్ ప్రభంజనాన్ని సృష్టించారు. హాజరైన 16 మంది విద్యార్థులలో, నలుగురు విద్యార్థులు 10 జీపీఏ,ఇద్దరు 9.8, ఇద్దరు 9.7,6 మంది విద్యార్థులు 9.0 జిపిఏ సాధించారని,100% ఉత్తీర్ణత సాధించారని,ఈ విజయానికి సహకరించిన విద్యార్థిని,విద్యార్థుల తల్లిదండ్రులకు,ఉపాధ్యాయ బృందానికి రాజన్న సిరిసిల్ల జిల్లా డిఈఓ రమేష్ కుమార్,జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్,కరస్పాండెంట్ నాగుల శ్రీనివాస్ గౌడ్ లు అభినందించారు.



### చిన్న కొడుకుగా ఆదరించండి..

# అందుబాటులో ఉండి అభివృద్ధి చేస్తా

**- యువత ఉపాధి కల్పనే ధ్యేయంగా కృషి చేస్తా - కాకా ఆశయాలను కొనసాగిస్తా**

**- పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీకృష్ణ**



**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కుటుంబంలో చిన్న కొడుకుగా ఆదరించి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపిస్తే అందుబాటులో ఉండి అభివృద్ధి చేస్తానని పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో ఎమ్మెల్యే విజయ రమణారావు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ ఎంపీ ఎన్నికల్లో తనను గెలిపిస్తే ఈ ప్రాంతన్ని స్థానిక మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే విజయ రమణారావుల సహకారంతో అభివృద్ధి చేస్తానని,యువతకు ఉపాధి అవకా శాల కల్పనకు కృషి చేస్తానన్నారు. తెలంగాణ ఉద్యమంలో వెంకటస్వామి(కాకా) కీలక పాత్ర పోషించారని అలాగే బడుగు బలహీన వర్గాల కోసం పోరాడారని గుర్తుచేస్తూ కాకా వారసుడిగా ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తా నన్నారు. తనకు చిన్న వయసులోనే ఎంపీగా పోటీ చేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానని దీన్ని బాధ్యతగా తీసుకుం టానన్నారు. తాను సంపాదన కోసం రాజకీయా ల్లోకి రాలేదని



నిస్వార్థంగా సేవ చేసే అదృష్టం కోసం వచ్చానని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పరిశ్రమలు తీసుకువచ్చి అన్ని వర్గాల ప్రజలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేయడమే తన ముందున్న ఏకైక లక్ష్యమన్నారు. దేశంలో కాంగ్రెస్ పవనాలు వీస్తున్నాయని అత్యధికంగా ఎంపీ సీట్లు సాధించి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యమని ప్రజలంతా కాంగ్రెస్ వైపే ఉన్నారన్నారు. సబ్బండ వర్గాల ప్రజలు ఒక్కతాటిపైకి వచ్చి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను కెసిఆర్ చేతిలో పెడితే రాష్ట్రాన్ని కుటుంబ సభ్యులంతా పందికొక్కుల దోచుకొని తెలంగాణ భవిష్యత్ ను దెబ్బతీశా రన్నారు. మన జీవితాలు బాగుపడతాయనీ అనుకున్నాం కానీ నిరుద్యోగులు, రైతుల ఆత్మహ త్యల తెలంగాణగా మార్చిన ఘనత కేసిఆర్ కే దక్కిందన్నారు. తన తాత కాకకు ఈ ప్రాంతా నికి చాలా అనుబంధం ఉందని, కాంగ్రెస్ పార్టీ హయాంలోనే కాక, ఈ ప్రాంత పెద్దల కృషి వల్లనే రేషన్ కార్డులు, పింఛన్లు, ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయన్నారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ ను ఇంటికి పంపినట్లుగానే కేంద్రంలో బిజెపిని ఇంటికి పంపాలని బిజెపి ధనిక వర్గాల కొమ్ముకాస్తూ దేశానికి తీరని నష్టం చేసింద న్నారు. బిజెపి హయాంలో పేద, మధ్యతరగతి వర్గాల కోసం ఒక్క సంక్షేమ పథకం అమలు చేయలేదని, దేవుళ్ళ ఫోటోలతో ఓట్లు దండుకోవడం తప్ప చేసిందేమీ లేదన్నారు. నన్ను మీ ఇంట్లో చిన్న కొడుకు గా భావించి గెలిపిస్తే మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే విజయ రమణారావు ల ఆశీస్సులతో ఈ ప్రాంతానికి పరిశ్రమలు తీసుకువచ్చి నిరుద్యోగ సమస్యను తీరుస్తానన్నారు. పెద్దపల్లి నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను ఆశీర్వదించి మే 13న జరిగే ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవ చేస్తానని అభివృద్ధి, సంక్షేమం కోసం మీలో ఒకడిగా పాటుపడతానన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి పార్లమెంట్ ఇన్చార్జి ఆరేపల్లి మోహన్, పెద్దపల్లి అసెంబ్లీ కోఆర్డినేటర్ మల్లేష్ గౌడ్, మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్ మండల పార్టీ అధ్యక్షుడు గాజనవెన సదయ్య, కోట శ్రీనివాస్ గౌడ్, ఎండి మునీర్, పులి ఇంద్రకరణ్ రెడ్డి, జెడ్పిటిసిలు బొద్దుల లక్ష్మణ్ మినుపాల ప్రకాష్ రావు, బండారి రామ్మూర్తి,ఈద సత్యనారాయణ రెడ్డి, బాల సమ్మయ్య,అల్లం దేవేందర్, డొంకెన మొగిలి, ఎండి సజ్జు,తులా మనోహర్ రావు, రావి సదానందం, బాలసాని సతీష్ గౌడ్, ఎండి సజ్జత్, మాదాసి విజయ్, బండారి సునీల్ గౌడ్, మాదాసి సతీష్, బంగారి రమేష్, మేడి అశోక్ గౌడ్, శివరామకృష్ణ,జిల్లా ,మండల, గ్రామస్థాయి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోదీ భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలి

**- కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ అమలును ప్రజలు గమనిస్తున్నారు - భాజపా కరీంనగర్ ఎంపీ అభ్యర్థి : బండి సంజయ్**

**సూర్య, వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలో ఈనెల 08 న ప్రధాని మోదీ నిర్వహించనున్న భారీ బహిరంగ సభాస్థలిని మంగళవారం కరీంనగర్ భాజపా ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ భాజపా శ్రేణులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ రూపొందించిన మేనిఫెస్టోలో ప్రకటించిన 6 గ్యారంటీల అమలు ఏ విధంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు పరుస్తుందో అని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని,లోక్ సభ ఎన్నికల్లో ఎన్నికల ప్రచారానికి విచేస్తున్న ఆ పార్టీ నేతలను ప్రజలు నిలదీస్తున్నారని అన్నారు. అందుకే 6 గ్యారంటీలపై అడిగితే మాట్లాడలేనని సీఎం రేవంత్ రెడ్డి చెబుతున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చని, దొంగ వీడియోలతో బీజేపీ



ప్రతిష్ట దెబ్బతీసే కుట్రచేస్తున్నారని తీవ్రంగా ఖండించారు. ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే కాంగ్రెస్ నీచానికి దిగజారుతోందని,కరీంనగర్ లో కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో కూడా తెలియదని ఎద్దేవాచేశారు. రైతులు, నిరుద్యోగులు సహా ప్రజలు అల్లాడుతు ంటే కనీసం స్పందించని నేత వినోద్ కుమార్ అని విమర్శించారు. నాపై పోటీ చేస్తే డిపాజిట్లు కూడా రాని పొన్నం ప్రభాకర్ నా గురించి అవాక్కులు పేలుతుండటం సిగ్గు చేటన్నారు. పొన్నం వ్యవహార శైలిని చూసి కాంగ్రెస్ నేతలే బెంబేలెత్తు తున్నారని చమత్కరించారు.సమాజంలో అనేక బాధలు ఎదుర్కొంటున్నది మాదిగలే అని,ఎస్సీ వర్గీకరణ కోసం ఎంతో మంది మాదిగలు బలిదానమయ్యారని,మాదిగ సమాజంపై అవాక్కులు పేలుతున్న మానకొండూర్ కాంగ్రెస్ ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఎస్సీలను కించ పరుస్తున్న నేతలను ఎక్కడికక్కడ అడ్డుకోవాలని, పేదలపైన, దళిత,గిరిజన,బీసీ, అగ్రవర్ణాల పేదల గురించి అవాక్కులు పేలితే సహించేది లేదని బండి సంజయ్ హెచ్చరించారు.ఈనెల 8న వేములవాడ పట్టణంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ భారీ బహిరంగ సభకు భాజపా శ్రేణులు, ప్రజలు అధికసంఖ్యలో హాజరై సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# ఎస్సీ స్టడీ సర్కిల్ ను పరిశీలించిన అదనపు కలెక్టర్

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

సిరిసిల్లలోని ఎస్సీ స్టడీ సర్కిల్ ను అదనపు కలెక్టర్ పూజారి గౌతమి మంగళవారం పరిశీలించారు. మూడు నెలల ఫౌండేషన్ కోర్సు మే 1 వ తేదీ నుంచి ప్రారంభించనున్న నేపథ్యంలో సిరిసిల్లలోని ఎస్సీ స్టడీ సర్కిల్ లో భోజన, హాస్టల్, వసతి ఏర్పాట్లను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం అదనపు కలెక్టర్ ఐదు నెలల ఫౌండేషన్ కోర్సు లో శిక్షణ పొందుతున్న అభ్యర్థులతో మాట్లాడారు. స్టడీ సర్కిల్ ను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లి, లక్ష్యాన్ని చేరుకోవాలని ఆకాంక్షించారు. మూడు నెలల ఫౌండేషన్ కోర్సు కోసం మొత్తం 50 మంది దరఖాస్తు చేసుకున్నారని, 28 మంది యువతులు, 22 మంది యువకులు ఉన్నారని, వారందరికీ హాస్టల్, భోజన, వసతి వేరువేరుగా కల్పించామని ఎస్సీ స్టడీ సర్కిల్ ఇంచార్జీ డైరెక్టర్ విజయలక్ష్మి తెలిపారు. ఇప్పటికే 5 నెలల ఫౌండేషన్ కోర్సు కొనసాగుతుందని వివరించారు. ఇక్కడ ఎస్సీ స్టడీ సర్కిల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# సెలవులు ముగిసేలోగా మరమ్మతు పనులు పూర్తి చేయాలి

**- వట్టెంల,ఫాజుల్ నగర్ లో పాఠశాలలను పరిశీలించిన కలెక్టర్ : అనురాగ్ జయంతి**

**సూర్య, వేములవాడ**

వేసవి సెలవులు ముగిసే లోగా ఆయా పాఠశాలల్లో మౌలిక వసతుల మర మ్మతు పనులు చేయాలని కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కింద రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ రూరల్ మండలం లోని వట్టెంల, ఫాజుల్ నగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో చేయనున్న మరమ్మతు పనుల ప్రణాళికను కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ పూజారి గౌతమి తో కలిసి మంగళవారం పరిశీలించారు. అనంతరం ఆయా స్కూల్ లలో తరగతి గదులు, మరుగు దొడ్లు, నీటి వసతి, విద్యుత్ సౌకర్యాలు క్షేత్ర స్థాయిలో పరిశీలించి, అధికా రులకు పలు సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం అమ్మ ఆదర్శ పాఠశాల కింద తరగతి గదులు, మరు గు దొడ్ల లో మరమ్మతు పనులు చేయించాలని సూచించారు. విద్యా ర్థుల సంఖ్యకు అనుగుణంగా తాగు నీటి వసతి కల్పించాలని ఆదేశించారు. తరగతి గదులలో ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు అవసరం మేరకు ఏర్పాటు చేయా లని వివరించారు. ఆయా పనులు త్వరగా మొదలు పెట్టి నాణ్యతా ప్రమా ణాల ప్రకారం పూర్తి చేయించాలని ఆయా శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ పరిశీలనలో జడ్పీ సీఈవో ఉమారాణి,డీఈఓ రమేష్ కుమార్, ఎంపీడీఓ శ్రీనివాస్, పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు వివరాలు ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీలు చేయాలి

**-అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీలు చేయాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. ధాన్యం సేకరణ, ట్యాబ్ ఎంట్రీలు ఇతర అంశాలపై అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లోని తన ఛాంబర్లో పౌర సరఫరాల శాఖ అధికారులతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐకేపీ, డీసీఎంఎస్, ప్యాక్స్, మెప్మా వారి ఆధ్వర్యంలో ఇప్పటి దాకా సేకరించిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ధాన్యం సేకరించిన వెంటనే వాటి వివరాలను ట్యాబ్ ఎంట్రీ చేయాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ సూచించారు. నాణ్యతా ప్రమాణాలు మేరకు ధాన్యం తీసుకువచ్చిన రైతుల నుంచి నిబంధనల ప్రకారం తూకం వేయాలని ఆదేశించారు. ధాన్యం డబ్బులు రైతుల బ్యాంక్ ఖాతాల్లో పడేలా చూడాలని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు వివరాలు ట్యాబ్ ఎంట్రీ చేయని వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఐకేపీ, డీసీఎంఎస్, ప్యాక్స్, మెప్మా ల ఆధ్వర్యంలో ఇప్పటి దాకా 11,946 మంది రైతుల నుంచి 80,827 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని వెల్లడించారు. మొత్తం రూ. 84 కోట్లు రైతుల బ్యాంకు ఖాతాల్లో వేశామని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తెలిపారు. సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి జితేందర్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి జితేంద్ర ప్రసాద్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



# వందరోజుల హామీలు నెరవేరిస్తే కాంగ్రెస్ ఓటెయ్యండి.... లేకుంటే బీఆర్ఎస్ కు ఓటేయండి

**- ఎమ్మెల్యేగా నేనున్న.... ఎంపీగా వినోద్ కుమార్ ని గెలిపిస్తే జోడెడ్లలా పనిచేస్తాం**

**- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

**సూర్య, జమ్మికుంట రూరల్**

కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల్లో నెరవేరుస్తానని చెప్పిన హామీలన్నీ నెరవేరితే.... ప్రజలు కాంగ్రెస్ కు ఓటు వేయాలని, లేకుంటే బీఆర్ఎస్ కు ఓటు వేయాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం జమ్మికుంట మండలం వావిలాల గ్రామంలో జరిగిన రోడ్ షో లో భాగంగా ఆయన మాట్లాడుతూ వంద రోజుల్లో నెరవేరుస్తానన్న రైతు రుణమాఫీ, పంటపై బీమా, మహిళలకు రూ. 2500 పెన్షన్, వృద్ధులకు రూ. 4000 పెన్షన్, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి తోపాటు మిగతా హామీలన్నీ ఎందుకు నెరవేర్చలేదో చెప్పాలన్నారు. 2001 తెలంగాణ ఏర్పాటు కోసం టిఆర్ఎస్ పార్టీ ఏర్పడ్డప్పుడు అప్పటి గుప్పెడి మందిలో వినోద్ కుమార్ కూడా ఒకరని గుర్తు చేశారు. నియోజకవర్గంలో ఏ ఒక్కరికి ఆపద వచ్చిన అన్న అంటే నేనున్నానంటూ వినోద్ కుమార్



స్పందిస్తారని అన్నారు. ప్రస్తుతం బిజెపి, కాంగ్రెస్ పార్టీలో ఓటు వేస్తే ఆ ఓటు మోరీలోకి పోయినట్లే అని అన్నారు. గతంలో ఎంపీగా ఉన్న బండి సంజయ్ నియోజకవర్గానికి చేసిందేమీ లేదని అన్నారు. 20 సంవత్సరాలుగా వినోద్ కుమార్ మీ మధ్యలోనే ఉన్నారని ప్రతి సమస్యపై ఆయన స్పందిస్తారని ఆయనకే ఓటు వేసి గెలిపించాలని కోరారు. టిఆర్ఎస్ అధినేత కేసిఆర్ కొట్లాడి తెలంగాణ తెచ్చి పది సంవత్సరాల పాటు అన్ని విధాల అభివృద్ధి చేస్తే ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలకులు దానిని సర్వనాశనం చేస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ పాలనలో ఉద్యోగాలు ఇవ్వలేదని, అబద్ధపు ప్రచారాలు చేశారని, దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వని విధంగా తెలంగాణలో రెండు లక్షల రెండువేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కెసిఆర్ దేనని అన్నారు. కాంగ్రెస్ బిజెపి పాలిత రాష్ట్రాలలో కేసిఆర్ కంటే ఎక్కువ ఉద్యోగాలు ఇస్తే ఈ క్షణమే రాజీనామాకు సిద్ధమని ఆయన సవాల్ విసిరారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించకుంటే ఆంధ్రాలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు గెలిస్తే ఇక్కడ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి మళ్ళీ తెలంగాణను ఆంధ్రాలో కలిపే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. ప్రజలంతా జాగ్రత్తగా ఉండి ఆలోచించి ఓటు వేయాలన్నారు. హుజురాబాద్ ఎమ్మెల్యేగా తానే ఉన్నానని పార్లమెంట్ ఎన్నికల్లో వినోద్ కుమార్ ను గెలిపిస్తే ఇద్దరం కలిసి జోడెద్దుల మీ పొలాలను దున్నుతామని ఆయన అన్నారు. ఈ రోడ్ షో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలకు అందించిన సేవలు ప్రశంసనీయం

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

33 సంవత్సరాలుగా ప్రజలకు క్షేత్రస్థాయిలో అందించిన సేవలు ప్రశంసనీయమని పదవి విరమణ పొందుతున్న సిబ్బందిని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లి పురపాలకసంఘం కార్యాలయంలో నిర్వహించిన పారిశుధ్య సిబ్బంది కల్వల సాయిలు, ఎలక్ట్రీషియన్ సిహెచ్. రామచంద్రం పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసేందుకు మనమంతా ఉద్యోగాలలో చేరామని, ప్రభుత్వ ఉద్యోగంలో చిన్న,పెద్ద అంటూ తేడా ఏమీ ఉండదని, ప్రతి ఒక్కరం ప్రభుత్వం కేటాయించిన బాధ్యతలను పూర్తిస్థాయిలో చిత్తశుద్ధితో నిర్వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, ఏఈ సతీష్, పారిశుద్ధ్య ఇన్స్పెక్టర్ రామ్మోహన్, టౌన్ ప్లానింగ్ అధికారులు, పారిశుధ్య సిబ్బంది, సంబంధిత అధికారులు, పదవీ విరమణ పొందుతున్న సిబ్బంది కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో ముగిసిన ప్రాంగణ నియామకాలు

**సూర్య-పెద్దపల్లి రూరల్**

మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో మెడికో ఇంక్ కంపెనీ వారిచే ప్రాంగణ నియామకాలు విజయవంతంగా నిర్వహించారు. మెడికో ఇంక్ వైఫ్ ప్రెసిడెంట్ సచిన్ నాథ్ మాట్లాడుతూ తమ కంపెనీ హైదరాబాద్, చెన్నై మరియు కరీంనగర్ లలో విస్తరించిందని తమ కంపెనీలో చేరే ఉద్యోగులకు మంచి పారితోషికంతో పాటు వివిధ సౌకర్యాలు కల్పించబడతాయని పేర్కొన్నారు. ఇందులో భాగంగా మెడికో ఇంక్ కంపెనీ ఏటీఎల్ అభిలాష్, సీనియర్ అసోసియేట్ ఫర్ హెచ్ఆర్ నవీన్ రెడ్డి మరియు లర్నింగ్ అండ్ డెవలప్మెంట్ మేనేజర్ దీపిక పాల్గొన్నారు. కళాశాల చైర్మన్ ఎడవెల్లి నవీన్ మాట్లాడుతూ తమ కళాశాలలోని విద్యార్థులు వివిధ దేశాలలో, వివిధ స్థాయిలో మరియు వివిధ ఉద్యోగాలలో రాణించడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. కళాశాల డైరెక్టర్ ఎ. నవత మాట్లాడుతూ ప్రాంగణ నియామకాలలో భాగంగా అత్యధిక సంఖ్యలో తమ విద్యార్థులు ఎంపిక కాబడినందుకు మెడికో ఇంక్ కంపెనీవారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి. శ్రీనివాస్ మాట్లాడుతూ తమ కళాశాలలోని విద్యార్థులు అత్యధిక ఫలితాలు సాధిస్తూ వివిధ బహుళ జాతి కంపెనీలలో నియామకం కావడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా కళాశాల ఏవో పి. పవన్ కుమార్, ట్రెనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ కన్నం. వెంకటేశ్వర్లు, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






## గడ్డం వంశీకృష్ణ తోనే ఈ ప్రాంత అభివృద్ధి

**- మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

పెద్దపల్లి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధిస్తే, స్థానిక ఎమ్మెల్యే విజయరమణారావుతో కలిసి అభివృద్ధి చేస్తారని మాజీ ఎంపిపి కోపగాని సారయ్య గౌడ్ అన్నారు. మంగళ వారం కాల్వ శ్రీరాంపూర్ మండల పార్టీ అధ్యక్షుడు గాజనవెన సదయ్యతో కలిసి తారుపల్లి, మోట్లపల్లి ,కిష్టంపేట్, మిర్జంపేట్ గ్రామాలలో జరుగుతున్న జాతీయ ఉపాధి హామీ పనులు వద్దకు వెళ్లి రైతు కూలీలతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశి కృష్ణ చేతి గుర్తు పైన మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రం లో ఉంటే అనేక సంక్షేమ పథకాలు రైతు కూలీలకు, రైతులకు, ఉపాధి హామీ కూలీలకు, మహిళ సోదరులకు,నిరుద్యోగ యువతీ యువకులకు న్యాయం జరుగుతు ందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మొన్న జరిగినటువంటి శాసనసభ ఎన్నికల్లో ఎట్లయితే మీరు విజయరమారావు ను అధిక మెజారిటీ తో గెలిపించారు ఇప్పుడు కూడా అదే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రేవంత్ రెడ్డి బలపరిచినటువంటి గడ్డం వంశీకృష్ణ ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ప్రారంభించిన ఉపాధి హామీ పథకంతో నేడు అనేక మంది కూలీలు లబ్ధి పొందుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు గాజన వేన సదయ్య, మాజీ ఎంపీటీసీ లు పోశాల సదానందం, మొగిలి సదానందం, గీస రాజు, పుప్పాల రవి ,కొప్పుల సత్యం ,శ్రీనివాస్, సాగర్ ,మధుకర్, రవి పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల హవా.....

**సూర్య-పెద్దపల్లి రూరల్**



తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో పెద్దపల్లి మండలం లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచారు. పెద్దపల్లి పట్టణం లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని డి. అద్వైత 10 జీపిఏ సాధించడం విశేషం కాగా, బ్రాహ్మణ పల్లి ప్రభుత్వ పాఠశాలకు చెందిన ఓ. రేఖ 9.8 జీపిఏ, అప్పన్నపేట ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని బి. శృతి, నిట్టూరు ప్రభుత్వ పాఠశాల విద్యార్థి ఎస్. సంజయ్ కుమార్ లు 9.7 జీపిఏ తో సత్తా చాటారు. పెద్దపల్లి మండలం లోని 15 ఉన్నత పాఠశాలల నుండి 434 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా అందులోనుండి 400 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించ గలిగారు. మండలం లో 15 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు గాను తురుకల మద్దికుంట, రాగినేడు, బ్రాహ్మణ పల్లి, కొత్తపల్లి, మారేడుగొండ జిల్లా పరిషత్ పాఠశాలలు మరియు పెద్దపల్లి గవర్నమెంట్ హైస్కూల్ లు 100% ఉత్తీర్ణత సాధించాయి. ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థిని విద్యార్థులను పెద్దపల్లి మండల విద్యాధికారి టి. సురేందర్ కుమార్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు సీఆర్పీలు అభినందించారు.




## పది ఫలితాల్లో సత్తా చాటిన నోబెల్ విద్యార్థులు

**సూర్య-పెద్దపల్లి రూరల్**

2023-2024విద్యా సంవత్సరంలో పదో తరగతి పరీక్ష ఫలితాల్లో పెద్దపల్లి జిల్లాలోని పెద్దకల్వల నోబెల్ ఉన్నత పాఠశాలలో చదివిన విద్యార్థులు సత్తా చాటారు. నలుగురు విద్యార్థులు 10 జీపీఏలు సాధించారు. వారిలో కె. స్ఫూర్తి10 జీపీఏ బి. హర్షిణి 10 జీపీఏ, కీర్తన 10 జీపీఏ, కె సమిత్ 10 ,జీపీఏ 9 మంది 9.8 జిపిఏ లు 9.7 జీపీఏ నలుగురు, 9.5 జిపిఎ మూడు, 9.3 జి పి ఎ రెండు, 9.2 జిపిఎ, జిపిఎ4 8.8 జీపీఎ 1, 8.7 జిపిఎ ఒక్క రు, 8.5 జిపిఎ ముగ్గురు, 8 జీపీఏ ఒక్కరు,7.5 జి పి ఎ ఒక్కరు, 7.3జి పి ఎ ఒక్కరు..,అద్భుత ఫలితాలు సాధించి విజయకేతనాన్ని ఎగురవేశారు. ఈ విజయసాధనలో భాగస్వాములైన పాఠశాల వ్యవస్థాపకులు ప్రణీత్ మోహన్ రాజా పాఠశాల బోధన సిబ్బంది కి హృదయ పూర్వక శుభకాంక్షలు తెలిపారు.

## ఆర్థిక క్రమశిక్షణ, అక్షరాస్యతతోనే మహిళా సాధికారత

**సూర్య-పెద్దపల్లి రూరల్**



పెద్దపల్లి మండలం గౌరెడ్డిపల్లి గ్రామంలోని ఉపాధి హామీ కూలీ లకు ఆర్థిక క్రమశిక్షణ, మహి ళా చట్టాలపై సిడిపిఓ కవిత, మహి ళా సాధికారత కేంద్రం కో ఆర్డినేటర్ దయా అరుణ మంగళవారం అవ గాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ కవిత, మహిళా సాధికారత కోఆర్డినేటర్ దయా అరుణ మాట్లాడుతూ మహిళా సాధికారిత, గ్రామాభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరు తోడ్పడాలని సూచించారు. ఉపాధి హామీ మహిళా కూలీలు తమ బాలికలకు చదువు ప్రాముఖ్యత, బాల్య వివాహాల నిషేధం, వ్యక్తిగత పరిశుభ్రత, సైబర్ నేరాల పైన అవగాహన కల్పించాలని అన్నారు. అదే విధంగా పని ప్రదేశాలల్లో మహిళలపై హింస, దాడులు, అరాచకాలు జరిగి నప్పుడు సంప్రదించ వలసిన టోల్ ఫ్రీ నెంబర్స్, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్స్, సఖీ సేవలు, అంగన్వాడి సేవలు,వయోవృద్ధులు, వికలాంగుల సంరక్షణ అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ ప్రకాష్, అంగన్వాడీ సూపర్వైజర్ పుష్పలత, ఉపాధి హామీ కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాలలో విద్యార్థుల ప్రతిభ

**- బాలురు 100% బాలికలు 97.65% శాతం ఉత్తీర్ణత సాధించారు.**

**సూర్యం ముత్తారం**





మంగళవారం రోజు వెలువడిన పదవ తరగతి ఫలితాలలో ముత్తారం మండల విద్యార్థులు ప్రతిభ కనబరి చారు. బాలురు 100 శాతం ఉత్తీర్ణత సాధించగా బాలికలు 97.65 శాతం ఉత్తీర్ణత సాధించారు. మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థిని ఎం. అక్షర 9.8 జీపీఏ, తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్ విద్యార్థిని ఎం. శరణ్య 9.8 జీపీఏ, జడ్పీహెచ్ఎస్ లక్కారం పాఠశాల విద్యార్థిని కే. సుకన్య 9.8 జీపీఏ తో మండల టాపర్లుగా నిలిచారు. 9.8 జీబీ తో మండల టాపర్లు గా నిలిచిన విద్యార్థినీలను ఉపాధ్యాయులు అభినందించారు.

## నేషనల్ ఐకాన్ అవార్డులు అందుకున్న 'ఖని' కళాకారులు

**సూర్య-గోదావరిఖని:**

పట్టణానికి చెందిన పలువురు కళాకారులు ఇటీవల సోమవారం రాత్రి గోవాలో నేషనల్ ఐకాన్ అవార్డులు అందుకున్నారు. అంతర్జాతీయ నృత్య దినోత్సవాన్ని పురస్కరించుకొని స్నేహ ఆర్ట్స్ అకాడమీ ఏప్రిల్ 26 నుండి 29 వరకు గోవాలోని రవీంద్ర భవన్ లో నిర్వహించిన జాతీయ నృత్యోత్సవాలకు ఖనికి చెందిన కళాకారులు బోడకుంట వెంకటరాజం, సిరిపురం శ్రీనివాస్, తిప్పబత్తిని అంజిబాబు, మామిడిపల్లి రాజబాబు పాల్గొన్నారు. ఈ నృత్యోత్స వాలలో అత్యంత ప్రతిభ కనబరిచిన గోదావరిఖని కళాకారులకు గోవా మేయర్ బాబు కురాడి, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కొట్టే నాగరాజు నేషనల్ ఐకాన్ అవార్డులను బహుకరించారు. ఖని కళాకారులు గోవాలో అవార్డులు అందుకోవడంపట్ల గోదావరి కళా సంఘాల సమాఖ్య అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కనకం రమణయ్య, మాదరి వాసు, సోగాల వెంకటి తదితరులు హర్షం వ్యక్తం చేశారు.



# కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్ ఎన్నికల సంఘానికి తప్పుడు సమాచారమిచ్చారు

## - పొన్నం ప్రభాకర్ కు ఆవేశం ఎక్కువ.. ఆలోచన తక్కువ

## - బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ బిఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్ ఎన్నికల సంఘానికి తప్పుడు సమాచారం ఇచ్చారని, తనది కాని భూమిని కూడా తనదిగా అఫిడవిట్ లో పేర్కొన్నారనీ, ఆస్తుల వివరాలు కూడా పూర్తిగా పేర్కొనలేదనీ వినోద్ కుమార్ పై చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేస్తున్నామని కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల ఇన్చార్జ్, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి , బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ తెలిపారు.

మంగళవారం రోజున కరీంనగర్ పార్లమెంటు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. బిజెపి ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ కు కరీంనగర్ పార్లమెంటు తిరుగులేని శక్తిగా ఉందన్నారు . అనునిత్యం పార్లమెంట్ పరిధిలో జరుగుతున్న చేరికలు, పార్టీ విస్తృత ప్రచారాలతో బిజెపి ముందుందని, దీంతో అభ్యర్థి గ్రాఫ్ కూడా అనూహ్యంగా పెరిగిందన్నారు . కాంగ్రెస్ , బిఆర్ఎస్ అభ్యర్థులు అన్నింట వెనుకబడి ఉన్నారన్నారు. అలాగే మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఆవేశం ఎక్కువ,ఆలోచనతక్కువైందన్నారు. 6గ్యారంటీలు అమలుచేయకపోయినా చేసినట్లుగా పచ్చి అబద్దా లాడుతున్నారన్నారు.పొన్నంకు లొల్లి చేయడం తప్ప సబ్జెక్టుపై అవగాహనే ఉండటం లేదన్నారు. అబద్దాలు, గారడీ మాటలతో ప్రజలను మోసంచేయాలనుకుంటున్నారనీ, కాంగ్రెస్కు దమ్ముంటే6 గ్యారంటీల అమలుపై బహిరంగ చర్చకు రావాలనీ సవాల్ చేశారు. అంబేద్కర్ ను అవమానించిన కాంగ్రెస్ నేతలే.,అంబేద్కర్ సాక్షిగా 6 గ్యారంటీలపై అబద్ధాలు ఆడుతు న్నారని,రిజర్వేషన్లు రద్దు పేరుతో అబద్దాలాడుతూ కులాలు, మతాల మధ్య చిచ్చు పెడుతున్నారనీ వారు మండిపడ్డారు.పవిత్రమైన అయోధ్య అక్షింతలు, దేవుడి తీర్థ ప్రసాదాలను సైతం కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు చులకన చేయడం సిగ్గు చేటన్నారు. శ్రీరాముడు పేరు వింటేనే కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు భయపడుతు న్నారన్నారు. ధర్మ రక్షణ కోసం పోరాడుతున్న బండి సంజయ్ ను విమర్శించే నైతిక అర్హత కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలకు లేదన్నారు. ముఖ్యంగా రూ.500 గ్యాస్ సబ్సిడీ రాకపోతే ఎమ్మార్వో ఆఫీస్ కు పోయి ఫిర్యాదు చేయాలని ఎన్నికల సమయంలో చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. మీడియా సమా౦ ేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గంగ్ర నలిని, కోమటి౦ెడ్డి రాంగోపాల్ రెడ్డి, మాజీ మేయర్ డి శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, మీడియా కన్వీనర్ కటకం లోకేష్ పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ పొందుతున్న ఉద్యోగులకు సన్మానం

**సూర్య సెంటినరీ కాలనీ**

ఉద్యోగ విరమణ పొందుతున్న ఉద్యోగులకు మంగళవారం జీ.ఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో ఆర్జీ-3 %ఉ% ఏ.పి.ఏ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు, ఇతర విభాగ అధిపతులు, అధికారులతో కలిసి ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ నెలాఖరున ఉద్యోగ విరమణ పొందుతున్న సివిల్ విభాగం జూనియర్ ఇంజినీర్ నల్ల రాజేశం, పర్సనల్ విభాగం డిప్యూటీ సూపరింటెండెంట్ కళ్యాణం సుధాకర్ లను సింగరేణి యాజమాన్యం తరపున శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. తదుపరి కార్మిక సంఘాల నాయకులు, సహచర ఉద్యోగులు కూడా సన్మానించారు. అనంతరం జీఎం నరేంద్ర సుధాకర రావు, వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు వారితో ఉన్నటువంటి అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో రాజేశం మరియు సుధాకర్ లు సుమారుగా 35 సంవత్సరాల పాటు వివిధ హోదాలలో, వివిధ గనులు,విభాగాల్లో విధేయతతో, అంకిత భావంతో పనిచేసి సహ ఉద్యోగుల మరియు అధికారుల మన్ననలు పొందారన్నారు. అంతే కాకుండా వారి వ్యక్తి గత జీవితం లో భాగంగా కుటుంబాన్ని చక్కగా తీర్చిదిద్ది పిల్లలను ఉన్నత స్థాయిలో నిలబెట్టారని అన్నారు.తదుపరి విరమణ పొందుతున్న ఉద్యోగులు సంస్థలో వారి అనుభవాలను తెలియజేస్తూ సింగరేణి సంస్థలో పని చేయడం చాలా సంతోషాన్నించిందన్నారు. అంతే కాకుండా సంస్థ వల్లే వారి కుటుంబాలు సంతోషంగా ఉండటమే కాకుండా వారి పిల్లలను కూడా ఉన్నత స్థాయిలో స్థిర పడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ పాలపర్తి ఎలీషా, ఎస్వోటు జీఎం లు గుంజపడుగు రఘుపతి, బి.సత్య నారాయణ, ఫైనాన్స్ ఎజీఎం పీ.శ్రీనివాసులు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సి.హెచ్.వెంకట రమణ, ఐఈడీ డీజీఎం కాళెపు చంద్రశేఖర్, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, పర్యావరణ అధికారి పి. రాజారెడ్డి తో పాటు ఇతర గనుల, విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో ప్రజల ప్రాథమిక హక్కులు

## -నరరూప రాక్షసుడు మోడీ -రాహుల్ గాంధీ ప్రధాని కావాలంటే వంశీకృష్ణకు ఓటెయ్యండి

## -రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్

**సూర్య-గోదావరిఖని:**

దేశంలో బడుగు బలహీన వర్గాల కోసం గత 60 సంవత్సరాలలో కాంగ్రెస్ పార్టీ ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలను తీసుక వస్తే, బిజెపి వాటిని విస్మరించడమే కాకుండా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చి ప్రజల ప్రాథమిక హక్కులను ప్రమాదంలోకి నెట్టి వేసేందుకు కుట్రలు చేస్తోందని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆరోపించారు. ఈ మేరకు మంగళవారం ఇక్కడి ప్రెస్ క్లబ్ లో సిపిఎం నాయకులు వై.యాకయ్య, సిఐటియు నాయకులు రాజిరెడ్డి తో కలిసి మీడియాతో రాజ్ ఠాకూర్ మాట్లాడారు. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని మార్పులు చేర్పులు చేసి దళితులు, బీసీలు, మైనారిటీలు, క్రిస్టియన్లు రిజర్వేషన్లు కోల్పోయే విధంగా ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలుస్తోందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గడీల, దొరల పాలనను బద్దలు కొట్టిన ప్రజలు, దేశంలో ప్రశ్నించే ముఖ్యమంత్రులకు నోటీసులు జారీ చేస్తున్న మోడీ ప్రభుత్వాన్ని సైతం గద్దె దించేందుకు ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మళ్లీ మోడీ గెలిస్తే దేశంలో ప్రజాస్వామ్యం లేకుండా పోతుందని, స్వాతంత్ర భారతదేశాన్ని కాపాడుకునేందుకు కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అండగా నిలవాలని కోరారు. శ్రీరాముడు, శ్రీకృష్ణుడు అందరికీ దేవుడని, మోడీ తానే శ్రీరాముడు, శ్రీకృష్ణుడి రూపం అంటూ ప్రచారం చేసుకోవడం పట్ల రాజ్ ఠాకూర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ మాయా రూపంలో ఉన్న రావణాసురుడు కంటే ఘోరమైన నరరూప రాక్షసుడు మోడీ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మొన్నటి వరకు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని రూ.7లక్షల కోట్ల అప్పుల్లోకి నెట్టివేసి, వారు మాత్రం రూ.2 లక్షల కోట్లు సంపాదించుకున్నారని ఆరోపించారు. ఓసిపిలకు వ్యతిరేకంగా కొట్లాడుతానని చెప్పిన కేసీఆర్ ప్రభుత్వంలో ఇక్కడ జీడికే-5 ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ ను ప్రారంభించడం జరిగిందని, ఇప్పుడు మళ్లీ ఏం మాయమాటలు చెప్పేందుకు కేసిఆర్ వస్తున్నాడని ప్రశ్నించారు. దివంగత నేత కాక వెంకటస్వామి మనవడు, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి తనయుడు గడ్డం వంశీకృష్ణ పెద్దపల్లి ఎంపీగా పోటీ చేస్తున్న సమయంలో అన్ని వర్గాల ప్రజలు, కార్మికులు, రైతులు ఆ యువ నాయకున్ని ఆశీర్వదించి పార్లమెంటుకు పంపడం ద్వారా, రాహుల్ గాంధీ ప్రధాని అవుతారనే వాస్తవ విషయాన్ని అందరూ గమనించాలని కోరారు. దేశంలోని వామపక్ష పార్టీలన్నీ కూడా కాంగ్రెస్ పార్టీకి మద్దతునిస్తున్నాయని, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇప్పటికే నాలుగు గ్యారంటీలను అమలు చేసిందని, మిగతా గ్యారెంటీలను కూడా అమలు చేసేందుకు ప్రణాళికల రూపొందిస్తుందని తెలిపారు. కొంతమంది ప్రత్యర్థులు కావాలనే కాంగ్రెస్ పార్టీపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై తప్పుడు ప్రచారాలు చేస్తూన్నారని, ప్రజల అప్రమత్తంగా ఉండాలని కోరారు. 13న జరగబోయే ఎంపీ ఎన్నికల్లో వంశీకృష్ణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కోరారు.

# నూతన వాటర్ ట్యాంకుల నిర్మాణానికి శ్రీకారం

## - తీరనున్న మంథని ప్రజల మంచినీటి కష్టాలు

**సూర్య మంథని**



మంథని మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల్లో మంచినీటి కొరతను అధిగమించాలనే లక్ష్యంతో నూతన వాటర్ ట్యాంకుల నిర్మాణానికి ప్రతిపాదనలు చేసి ప్రభుత్వం నుండి ఆమోదం పొందామని మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పేంద్రి రమ సురేష్ రెడ్డి తెలిపారు.ఇందులో భాగంగా వాటర్ ట్యాంక్ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలన చేసి అనంతరం భూసార పరీక్షకోసం మట్టిని సేకరించడం జరిగిందని ఆమె తెలిపారు. వాటర్ ట్యాంక్ నిర్మాణానికి పోచమ్మ వాడలోని స్థలాన్ని పరిశీలించామని, అతి తొందర్లోనే వాటర్ ట్యాంక్ నిర్మాణాలను చేపట్టి మంథని ప్రజలు ఎదుర్కొంటున్న నీటి కష్టాలను తమ పదవి కాలంలోనే పూర్తి స్థాయిలో తొలగిస్తామని తెలిపారు. సుమారు 8 లక్షల లీటర్ల నీటి సామర్థ్యం, 15 మీటర్ల ఎత్తు,22 కిలోమీటర్ల పైప్ లైన్ వ్యవస్థతో భారీ స్థాయిలో ట్యాంకు నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని సమస్యల పరిష్కారానికి అనునిత్యం కృషి చేస్తున్న మంత్రి శ్రీధర్ బాబు గారికి మున్సిపల్ పాలకవర్గం పక్షాన మున్సిపల్ చైర్పర్సన్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శ్రీపతి బాణయ్య, మరియు కౌన్సిలర్లు చొప్పకట్ల హనుమంతు, వికే రవి ,కుర్ర లింగయ్య, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ లతోపాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు నరెడ్ల ఓదెలు, వేముల సమ్మయ్య,కొట్టేరమేష్, నక్కశంకర్, పుప్పాల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్ల సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి

**సూర్య-పెద్దపల్లి టౌన్**



రేషన్ డీలర్లు తమ సమస్యలు పరిష్కరించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావును మంగళవారం కలిసారు. పెద్దపల్లి మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షునిగా కొత్తపల్లి డీలర్ ఎలబోతారం శంకర్, ప్రధాన కార్యదర్శిగా బ్రాహ్మణపల్లి డీలర్ గాండ్ల రవి, గౌరవ అధ్యక్షుడిగా బూషణవేన సురేష్ గౌడ్, కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈసందర్భంగా నూతన కార్యవర్గం ఎమ్మెల్యేను కలిసారు. కొత్తగా ఎన్నికైన వారికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. డీలర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎన్నికల అధికారులుగా జిల్లా అధ్యక్షులు బండారి వెంకటేశం, ప్రధాన కార్యదర్శి మద్దెల నర్సయ్య, పెరుక లింగయ్య వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు అడిచర్ల రమేష్, గుజ్జుల రవీందర్, పద్మ, కమలేష్, సంతు, తదితరులు పాల్గొన్నారు.

# మంథని శివారులో భారీ ఇసుకడంపు స్వాధీనం

**సూర్య మంథని**



మంథని మండలంలోని మల్లేపల్లి గ్రామ పంచాయితి పరిధిలో భారీగా ఇసుక డంపును రెవెన్యూ సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. మంథని డిగ్రీ కళాశాల సమీపంలో ట్రాక్టర్ల ద్వారా డంప్ చేసి లారీల ద్వారా పెద్ద ఎత్తున హైదరాబాద్ లాంటి నగరాలకు ఇసుకను స్మగ్లింగ్ చేస్తున్నట్టు సమాచారం. సంఘటన స్థలానికి రెవెన్యూ మరియు పోలీస్ శాఖ సిబ్బంది చేరుకొని దాదాపు 30 ట్రిప్పుల ఇసుక స్టాక్ ను సీజ్ చేసి మంథని కి తరలించారు.

# మేడే కార్యక్రమాల జయప్రదానికి సహకరించండి

**సూర్య మంథని**

మే డే కార్మికుల దినోత్సవ కార్యక్రమాల జయప్రదానికి సహకరించాలని సిఐటియు ఆధ్వర్యంలో మంథని అసెంబ్లీ నియోజక వర్గ ఎలక్షన్ రిటర్నింగ్ ఆఫీసర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. మే 1న ప్రపంచ వ్యాప్తంగా కార్మిక దినోత్సవం మేడే ఉత్సవాలు జరుపుకోనున్న నేపథ్యంలో పార్లమెంటు ఎన్నికల కోడ్ ఉన్నందున సిఐటియు, ఏఐటీయూసీ రాష్ట్ర సంఘాలు తెలంగాణ ఎన్నికల కమిషనర్ కు మే డేకు అనుమతి ఇవ్వాలని కోరడం జరిగింది. సంఘాల విజ్ఞప్తి మేరకు ఎన్నికల కమిషన్ మేడే ఉత్సవాలు జరుపుకోవాలని అనుమతి ఇవ్వడం జరిగింది. ఈ నేపథ్యంలో మంథని అసెంబ్లీ నియోజక వర్గంలోని అన్ని మండలాల్లో మేడే కార్యక్రమాల జయప్రదానికి సహకరించాలని వినతి పత్రంలో కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్, ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సభ్యులు శనిగల శ్రీనివాస్, సిఐటియు నాయకులు వేల్పుల సురేష్ ,ఆర్ల సందీప్, గొర్రె%శీ%కల సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# పార్లమెంట్ ఎన్నికలకు చురుకుగా ఏర్పాట్లు

## -మంథని నియోజకవర్గంలో 290 పోలింగ్ బూతులు ఏర్పాట్లు -ఆర్డీవో హనుమా నాయక్

**సూర్య, సెంటినరీ కాలనీ**

మే నెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలకు గాను మంథని అసెంబ్లీ పరిధిలో ఏర్పాట్లు దాదాపు పూర్తయ్యాయని మంథని నియోజకవర్గ ఏఆర్ఓ, మంథని ఆర్డిఓ హనుమా నాయక్ అన్నారు. మంగళవారం కమాన్ పూర్ మండలం లోని మండల కేంద్రంతో పాటు జూలపల్లి, గుండారం గ్రామాల్లో పోలింగ్ స్టేషన్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా హనుమాన్ నాయక్ మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంటు బరిలో 42 మంది పోటీ పడుతున్నారని తెలిపారు . ఇందులో మూడు ఓటింగ్ ప్యాడ్ లను పెట్టడం జరుగుతుందని అన్నారు. మంత్రి నియోజక వర్గంలోని 10 మండలాల్లో 290 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఇందులో విద్యుత్ తాగునీరు టెంట్లు మరుగుదొడ్లు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయడం జరుగుతుందని దీనికి గాను సంబంధిత తహసిల్దార్లు మరియు



గ్రామ కార్యదర్శిలు ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే బిఎల్ఓ లకు మే నెల రెండు మూడు తేదీల్లో సెంటినర్ కాలనీలోని జేఎన్టీయూ కళాశాలలో శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. సీనియర్ సిటి జన్ మరియు వికలాంగుల పోస్టల్ బ్యాలెట్ కొరకు 38 మంది దరఖాస్తులు చేసుకున్నారని వారికి వారి వారి ఇంటి వద్దనే ఓటింగ్ వేయించడం జరుగుతుందని అన్నారు అలాగే పోస్టల్ బ్యాలెట్ కొరకు ఉద్యోగులు 1500 మంది దరఖాస్తు చేసుకున్నారని వారు ఈ నెల 5 నుంచి 8వ తేదీ వరకు ఆడియో కార్యాలయంలో తమ ఓటు హక్కును వినియోగించుకుంటారని అన్నారు. మావోయిస్టు ప్రాంతాల్లో ఐదు మండలాల్లో 45 పోలింగ్ సమస్యాత్మక గ్రామాలను గుర్తించడం జరిగిందని పేర్కొన్నారు మంథని నియోజకవర్గంలో ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు మాత్రమే పోలింగ్ ఉంటుందని పేర్కొన్నారు. మంత్రి నియోజక వర్గంలో మొత్తం రెండు లక్షల 40 వేల ఓటర్లు ఉన్నారని పేర్కొన్నారు. మండల కేంద్రంలోని కమాన్ పూర్ లో పోలింగ్ స్లీప్ లను ఆర్డిఓ హనుమానాయక అందజేశారు. నిర్భయంగా ఓటును వినియోగించుకోవాలని కోరారు. ఆయన వెంట కమాన్ పూర్ తహసిల్దార్ ఆరిపోద్దిన్, డిప్యూటీ తహసిల్దార్ సుధాటి కోటేశ్వరరావు, సమ్మానిలు ఉన్నారు.

## రాజశేఖర్ సేవలు శ్లాఘనీయం

### - రాజన్న ఆలయ ఉద్యోగి రాజశేఖర్ పదవీ విరమణ

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో కె. రాజశేఖర్ వివిధ హోదాలో విధులు నిర్వహించి,పర్యవేక్షకునిగా విధులు నిర్వహిస్తూ మంగళవారం రాజశేఖర్ పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా రాజన్న ఆలయ ఉద్యోగుల సంఘం అధ్వర్యంలో ఘనంగా సన్మానించి,స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజశేఖర్ వివిధ హోదాలో తన విధులను సక్రమంగా,అంతఃకరణ శుద్దితో నిర్వహించారని,తోటి ఉద్యోగుల పట్ల, ఉన్నతాధికారుల పట్ల మర్యాదగా,సత్ప్రవర్తనతో మెలిగేవారని,ఆయన సేవలు శ్లాఘనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగుల సంఘం గౌరవాధ్యక్షులు సిరిగిరి శ్రీరాములు, కార్యదర్శి కూరగాయల శ్రీనివాస్,ఏఈఓ ప్రతాప నవీన్,పర్యవేక్షకులు గోలి శ్రీనివాస్,వరి నర్సయ్య, నాగుల మహేష్,అరుణ్,ఎడ్ల శివ సాయి,నగేష్ రాజు,సుశీల్, బొడుసు,మహేష్,కట్కూరి కృష్ణ,పెంట శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## కుల వివక్ష పాటిస్తే కఠిన చర్యలు

### -ఎంపీడీవో శైలజ రాణి

**సూర్య, సెంటినరీ కాలనీ**



గ్రామాలలో కుల వివక్ష పాటిస్తే కఠిన చర్యలు తప్పవని రామగిరి ఎంపీడీవో బి. శైలజ రాణి అన్నారు. రామగిరి మండలం కలవచర్ల గ్రామంలో జిల్లా కలెక్టర్ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే 'సివిల్ రైట్స్ డే " ను మండల రెవెన్యూ అధికారులు నిర్వహించారు. మండల ఎంపీడీవో శైలజ రాణి మాట్లాడుతూ కుల వివక్ష మీ ఊరిలో ఏమైనా వుందా అని అడుగగా లేదు అని గ్రామ మహిళలు చెప్పడం జరిగింది. ఆర్. ఐ. పొట్ట రాజబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ సంఘం నాయకులు, బూడిద సమ్మయ్య,సోషల్ వెల్ఫేర్ వార్డెన్, అగ్రికల్చర్ ఏ.ఈ.ఓ గుడికందుల అరవింద్, మాజీ ఎంపీటీసీ మెట్టు.కిష్టయ్య, వివో అధ్యక్షురాలు, అంగన్వాడీ టీచర్ లు, ఏ.ఎన్.ఎం లు, ఆశా వర్కర్స్, గ్రామ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కమాన్ పూర్ ఎంపీటీసీ పదవికి బోనాల రాజీనామా

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ ఎంపీటీసీ -2 సభ్యులు బోనాల వెంకటస్వామి తన పదవికి రాజీనామా చేశారు. మంగళవారం కమాన్ పూర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను తన వ్యక్తిగత కారణాల వల్ల కేవలం కమాన్ పూర్ ఎంపీటీసీ -2 పదవికి మాత్రమే రాజీనామా చేసానని అన్నారు. బీ.ఆర్.ఎస్ పార్టీకి రాజీనామా చేయలేదని అన్నారు. బీ.ఆర్.ఎస్ పార్టీలోనే కొనసాగుతానని స్పష్టం చేశారు. బీ.ఆర్. ఎస్ పార్టీతో పదవులు పొందిన వారు... కీలక నేతలు గా వ్యవహరించిన వారు బీ.ఆర్.ఎస్ పార్టీని వీడుతున్నారని, రేపో.. మాపో మరికొందరు నాయకులు సైతం పార్టీ మారే యోచనలో ఉన్నారన్నారు. తన రాజీనామా పత్రాన్ని జడ్పి సీ.ఈ.ఓ కు అందజేసి తన రాజీనామాను ఆమోదించాలని కోరనున్నట్లు తెలిపారు.



## సమాచారకు చట్టం అనుసరించి రికార్డుల పరిశీలన

### -సమాచారం ఇవ్వడంలో అధికారుల నిర్లక్ష్యం - అర్జీదారు తునికి నాగరాజు

**సూర్య,రాయికల్**

రాయికల్ మండలం లోని కుమ్మరి పెల్లి గ్రామంలో తునికి నాగరాజ్ ఆధ్వర్యంలో మర్రి నరేష్, ఉడుత ఆనందం, బోడుగం సత్యనారాయిణ, వొళ్ళలా నవీన్,తునికి శ్రీను, సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం గ్రామపంచాయతీ రికార్డుల తరికి నిర్వహించడం జరిగింది.ఇట్టి తనిఖీలో భాగంగా వార్డు మెంబర్లు మూడుసార్లు గ్రామ సభకు వార్డ్ మెంబర్ల మీటింగ్ల కు గ్రామ ఏజెండాకు హాజరు కానట్లయితే సంబంధిత అధికారులు వారిపైన చర్యలు తీసుకోవాలి, కానీ వారి పైన చర్యలు తీసుకున్నారో లేదో సంబంధిత అధికారులు పూర్తిస్థాయిలో వివరణ ఇవ్వలేకపోయారు. అలానే గ్రామంలో మొరంపోయుట, సానిటేషన్, ఎలక్ట్రిసిటీ బిల్లుల విషయంలో ఇతర కొన్ని పనులలో నిధుల అవకతవకలు జరిగినట్లు అనుమానం వ్యక్తం చేసారు నాగరాజు బృందం. అలానే గ్రామంలో కమ్యూనిటీ టాయిలెట్స్ కోసం 20 వేల రూపాయల చెక్కు వాడగా కమ్యూనిటీ టాయిలెట్స్ ఎక్కడ నిర్మించారో వివరణ కోరగా అలాంటివి ఏమీ నిర్మించబడలేదు డబ్బులు రిటన్ మళ్ళీ గ్రామపంచా యతీలోకి వచ్చినాయి రాలేవో తెలియదని,నామమాత్రపు సమాచారం ఇవ్వగా వీటన్నిటి పట్ల పూర్తి సమాచారం కొరకు మరొకసారి రికార్డుల తనిఖీ నిర్వహిస్తానని నిధుల అవకతవకల గురించి పూర్తిస్థాయిలో పై అధికారుల ను సంప్రదిస్తానని నాగరాజు తెలిపారు.

## పోలీస్ శాఖ అధ్వర్యంలో వేసవి శిక్షణ శిబిరాలు

### నేటి నుండి జూన్ 01 వరకు కొనసాగనున్న శిక్షణా శిబిరాలు

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సూచనల మేరకు నేటి నుండి వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో శిక్షణ శిబిరం ప్రారంభిస్తున్నట్లు వేములవాడ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీర ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మే 1వ తేదీ నుండి జూన్ 1వరకు శిక్షణా శిబిరాలు,ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు ఆయా విభాగాల్లో ప్రత్యేక శిక్షణను 14సంవత్సరాల లోపు బాలబాలికలకు అవకాశం కల్పించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వేములవాడ పట్టణ సీఐ వీర ప్రసాద్ వెల్లడించారు.

**శిక్షణ అందించే విభాగాలు.**

వాలీబాల్, కబడ్డీ,పెయింటింగ్, అబకాస్, కరాటే, యోగా, అర్చరీ, డ్యాన్స్, అథ్లెటిక్స్, మార్షల్ ఆర్ట్స్,మట్టి కుండల తయారీ విభాగాల్లో శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు సీఐ వీర ప్రసాద్ తెలిపారు.

## రాష్ట్ర వ్యాప్తంగా పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు

### - రాష్ట్ర ఐటీ. పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

**సూర్య మంథని**



మంగళవారం రోజు వెలువడిన పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యార్థులకు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల్లో ఫెయిల్ అయిన వారు నిరాశకు గురికాకుండా తిరిగి మళ్ళీ ప్రయత్నించి విజయం సాధించాలని, మీరు చదువే చదువు సమాజానికి, సమాజ అభివృద్ధికి ఉపయోగపడేలా చదవాలని మంత్రి శ్రీధర్ బాబు సూచించారు. ఉన్నతమైన చదువులు బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని, దేశ భవిష్యత్ ఈనాటి విద్యార్థిని విద్యార్థులపై ఆధారపడి ఉందని, మీ తల్లీ తండ్రులు మీపైన పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు గారు సూచించారు.

## ఆస్తి నష్టం కలిగించిన వారిపై కేసు నమోదు

**సూర్య జూలపల్లి**

ఆస్తి నష్టం కలిగించిన ఐదుగురిపై కేసు నమోదు కోర్టు వివాదంలో ఉన్న వడ్కాపూర్ గ్రామ పంచాయతీ సమీపంలోని పూర్వీకుల నుండి వారసత్వంగా వచ్చిన తన ఇల్లును శనివారం అక్రమంగా చొరబడి కూల్చి చదును చేశారని సుమారు లక్ష రూపాయల ఆస్తి నష్టం వాటిల్లినట్టు పుల్లూరి ప్రదీప్ రావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు విచారించి సంఘటన కారణమైన వడ్కాపూర్ గ్రామానికి చెందిన ఐదుగురు వ్యక్తులు పుల్లూరి రాజేశ్వరరావు, పుల్లూరి శ్రీనివాసరావు, పుల్లూరి సంకీర్త్, నమిలికొండ ఆగయ్య,నమిలికొండ కోటేష్ లపై కేసు నమోదుచేసినట్లు పోలీసులు తెలిపారు.

## తెలంగాణ ఉర్దూ అకాడమీ చైర్మన్ కు ఘన సన్మానం.

**సూర్య మెట్‌పల్లి:-**



జనజాతర సభ జన సమికరణ కోసం పట్టణానికి వచ్చిన తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాయారు బిందాస్ ను పట్టణంలోని టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు నివాసంలో కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు మహ్మద్ ఖుతుబోద్దిన్ పాష ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ స్టేట్ కోనేటర్ సత్యం రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అందే మారుతి, యూత్ కాంగ్రెస్ నాయకులు బైరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## వేసవి శిక్షణ ను సద్వినియోగం చేసుకోండి

### -చిన్నారులు ఎండలో తిరగవద్దు -జీఎం నరేంద్ర సుధాకర రావు

**సూర్య, సెంటినరీ కాలనీ**

చిన్నారులు వేసవి శిక్షణ ను సద్వినియోగం చేసుకోవాలని ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకర్ రావు అన్నారు. మంగళవారం సెంటినరీ కాలనీ రాణి రుద్రమదేవి స్టేడియంలో వర్క్ స్పోర్ట్స్ పీపుల్స్ అండ్ గేమ్స్ ఆధ్వర్యంలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. సింగరేణి యాజమాన్యం ఉద్యోగుల పిల్లలకు క్రీడలలో శిక్షణ ఇవ్వాలని ఉద్దేశంతో 25 రోజులు వేసవి శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేసిందని ఆయన అన్నారు. చిన్నారులు వేసవిలో బయట తిరగవద్దని ఉదయం, సాయంత్రం మాత్రం గ్రౌండ్ కు వచ్చి ఫిట్నెస్ పెంచుకోవాలని ఆయన సూచించారు. చిన్నారులు క్రీడల తో పాటు చదువు పై దృష్టి సారించాలని కోరారు.వాలీబాల్,ఆర్చరీ, హాకీ,ఫూట్ బాల్ క్రీడలను ఆయన ప్రారంభించారు. క్రికెట్ శిక్షణ కూడా ఏర్పాటు చేయాలని పలువురు జీఎం దృష్టికి తీసుకురాగా ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జీఎం గుంజపడుగు రఘుపతి, సీఎంఓయూ అధ్యక్షుడు సీహెచ్. వెంకట రమణ, అధికార ప్రతినిధి ముప్పిడి రవీందర్ రెడ్డి, ఎస్టేట్ ఆఫీసర్ కనవెన ఐలయ్య,సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ ఇనుగాల ఇనుగాల లక్ష్మీనారాయణ, ఫారెస్ట్ ఆఫీసర్ బానోతు కర్ణ, సీనియర్ పీ.ఓ లు వడ్లకొండ సునీల్ ప్రసాద్, ఎండి మతిన్ హుస్సేన్, ఏఐటియుసి సెక్రటరీ ఎం.ఆర్.సి రెడ్డి, ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డి, జువ్వాజీ అంజి, సీనియర్ క్రీడాకారులు కెవిఎన్ రెడ్డి, భూసా వెంకటేశ్వర్లు, బూర్ల సదానందం, రాయమల్లు, కేవీఎన్ ప్రసాద్, ముఖేష్, అగ్గి నాగరాజు, సుధాకర్, రవి, శేషు, కోఆర్డినేటర్ రాంశెట్టి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.



# పెన్షనర్ల మద్దతు ఎవరికో..?

## - జిల్లాలో 32 వేలకు పైగా పెన్షనర్ల కుటుంభాలు

**సూర్య జగిత్యాల**

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పదవీ విరమణ చెందిన పెన్షనర్లను ప్రసన్నం చేసుకునేందుకు అభ్యర్థులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు.గెలుపే లక్ష్యం గా ఆ పెన్షనర్ల ప్రతినిధులను,వారి సంఘాల సభ్యులను ఆయా నియోజకవర్గాల్లో కలుస్తుండడం.. వారి సంఘాల కార్యాలయాల్లో కలిసి మద్దతు ఇవ్వాలని కోరుతుండడం తో తమ సమస్యలు వారు ఏకరువు పెడుతున్నారు. తమ సమస్యలపై ప్రశ్నలు గుప్పిస్తున్నారు. జగిత్యాల, కోరుట్ల, ధర్మపురి నియోజకవర్గాల్లో రిటైర్డ్ ఉద్యోగులు అయిన పెన్షనర్ల ఓట్లు పార్టీల గెలుపుకు అవసరమే. కాగా జిల్లాలో సుమారు 32 వేలకు పైగా పెన్షనర్స్ కుటుంబాలు ఉన్నాయి.ప్రతి ఎన్నికల్లో పెన్షనర్ల ఓట్లు సాధించడానికి పార్టీలు ప్రయత్నాలు చేస్తుంటాయి.ఈ నేపథ్యంలో వారిని పలకరిస్తే ప్రభుత్వ ఉద్యోగుల,పెన్షనర్ల సమస్యల పట్ల సానుకూలంగా వ్యవహరిస్తామని అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలబెట్టు కోవాలని కోరుతున్నారు. రాష్ట్రంలో పీ ఆర్.సీ.బకాయిల తో పాటు ఉద్యోగులు, ఉపాధ్యాయులకు,పెన్షనర్ల కు చెల్లింపులు జరపాల్సిన మెడికల్ రియంబర్స్ మెంట్ , బకాయి డి.ఏ.ల,ఉద్యోగు విరమణ ఆర్థిక ప్రయోజనాల మాటేమిటి?అంటూ ప్రశ్నిస్తున్నారు. అయితే ఇంకా పరిష్కరించాల్సిన సమస్యల్లో ముఖ్యమైనది సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కారం కోసం ప్రత్యేకంగా పెన్షనర్స్ కోసం పెన్షనర్స్ డైరెక్టరేట్ ఏర్పాటు చేయాలన్నారు. గత ప్రభుత్వం లో ఉద్యోగులు వేతనాలు ,పెన్షనర్ల కు పెన్షన్లు 15 రోజుల వరకూ సైతం రాక ఆర్థిక ఇబ్బందులు పడ్డామని,కొత్త ప్రభుత్వం ప్రతి నెలా ఫస్ట్ తేదీనే ఉద్యోగులకి వేతనాలు, పెన్షన్ దారులకి పెన్షన్ డబ్బులు అందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పెండింగ్ డి.ఏ.ల,మెడికల్ రియంబర్స్మెంట్ బిల్లులు మంజూరు,అన్ని కార్పోరేట్ ఆసుపత్రుల్లో ఆరోగ్య కార్డులపై నగదు రహిత వైద్య సేవలు అందించాలని, జిల్లాలో వెల్ నెస్ సెంటర్,ఆరోగ్య ట్రస్ట్ ఏర్పాటు, దేవాదాయ, మార్కెట్, గ్రంధాలయ, అటానమస్ బాడీ పెన్షనర్స్ కు ఈ.హెచెస్.సౌకర్యాలు కల్పించడము వంటి సమస్యలు,పెన్షనర్స్ ను ఆదాయపు పన్ను నుంచి మినహాయింపునకు కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం సిఫార్సు చేయాలనే సమస్యలు పెండింగులోనే ఉన్నాయని ఎన్నికలయ్యాక సమస్యలపై సానుకూలంగా స్పందిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినందున రాష్ట్రంలో ప్రస్తుతమున్న అధికార పార్టీ కాంగ్రెస్ కే తమ సంఘీభావం ఉంటుందనే అభిప్రాయాలను,తమ సమస్యలను వ్యక్తం చేశారు. పెన్షనర్ల అభిప్రాయాలు ,సమస్యలు ఇలా ఉన్నాయి.

### కేంద్రంలో ఫ్రెండ్లీ ప్రభుత్వం రావాలి.

**-హరి ఆశోక్ కుమార్ ,రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు,తెలంగాణ పెన్షనర్ల అసోసియేషన్ జగిత్యాల జిల్లా.**



కేంద్రంలో ఉద్యోగుల,పెన్షనర్ల ఫ్రెండ్లీ ప్రభుత్వం రావాలన్నారు.తెలంగాణ ఉద్యమంలో స్వరాష్ట్రం కోసం జరిగిన ఉద్యమంలో పెన్షనర్లము కీలక పాత్ర పోషించాం.కొత్తగా అధికారంలోకి వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఉద్యోగులకు వేతనాలు,పెన్షనర్ల కు పెన్షన్లు మొదటి తేదీనే అందించడం తోనే ఉద్యోగుల,పెన్షనర్ల ఫ్రెండ్లీ ప్రభుత్వమని రాష్ట్ర ప్రభుత్వం చాటుకుంది. కేంద్ర ప్రభుత్వం పెట్టిన కొత్త పెన్షన్ స్కీం ను రద్దు చేసి పాత పెన్షన్ పథకం వెంటనే అమలు చేయాలి. పెన్షనర్ల కు ప్రతి నెలా ప్రభుత్వం చెల్లించే గౌరవ భృతియే పెన్షన్ అంటూ తమ తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో గత 10 ఏళ్ళు గా ఆదాయపన్ను రద్దు కోసం ఉద్యమిస్తున్నా ,జంతర్ మంతర్ వద్ద ధర్నాలు చేసినా కేంద్రం పట్టించుకోకుండా ఉండడం పట్ల ఆందోళన వ్యక్తం చేశామన్నారు. రాష్ట్రములో అధికారం లో ఉన్న కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల్లో తమ పార్టీ కి మద్దతు ఇస్తే మా పెన్షనర్ల డిమాండ్లను ఆమోదించడానికి సిద్ధంగా ఉంటామనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విశ్వసనీయత కనపరుస్తున్నారని, పాత పెన్షన్ పునరుద్ధరణ, ఆదాయం పన్ను రద్దు,దేశ రక్షణ ,రిజర్వేషన్ల అంశాలపై సైతం ఆలోచిస్తున్నాము. నిజామాబాద్ ఎం.పి.అభ్యర్థి జీవన్ రెడ్డి ప్రశ్నించే గొంతుక గా అసెంబ్లీలో గళమెత్తిన సమస్యలను గుర్తు చేశారు. నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో జిల్లా కు చెందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డికి తమ సంఘీభావం ఉంటుందనే అభిప్రాయం వ్యక్తం చేశారు.

**ఆదాయపు పన్ను మినహాయించాలి. - వెలుముల ప్రకాశ్ రావు.. జిల్లా ఉపాధ్యక్షుడు,పెన్షనర్స్ అసోసియేషన్,జగిత్యాల.**



రిటైర్డ్ ఉద్యోగులకు ప్రతి నెల ప్రభుత్వం ఇచ్చే జీవన భృతి పెన్షన్.దానిపై ఆదాయపు పన్ను కేంద్రం వసూలు చేయడం సరికాదు. రద్దు కోసం తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో జిల్లాలో అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో పదేళ్లుగా ఉద్యమిస్తున్నా స్పందన లేదు. ఢిల్లీ వెళ్లి జంతర్ మంతర్ వద్ద ధర్నాలు చేశాం, వచ్చే కేంద్ర ప్రభుత్వం పెన్షనర్లకు ఆదాయపు పన్ను రద్దు అయ్యేలా చూడాలి.

**పాత పెన్షన్ పునరుద్ధరణ చేయాలి.**

**బొల్లం విజయ్ జిల్లా కార్యదర్శి, టీ పెన్షనర్స్ అసోసియేషన్,జగిత్యాల జిల్లా.**



పాత పెన్షన్ అమలు కోసం దేశంలో ఉన్న 84 లక్షల మంది సి.పి.ఎస్.ఉద్యోగులు ఎదురు చూస్తున్నారని ,తెలంగాణ లో 2.30 లక్షల మంది పదేళ్లుగా ఉద్యమాలు చేస్తున్నాయన్నారు. ఈ స్కీం కింద పదవీ విరమణ చేస్తున్న వారి కుటుంబాలకు కేంద్రంలో వచ్చే ప్రభుత్వం సామాజిక భద్రత కల్పించాలని మా టి.పి.సి.ఏ. తరపున మా జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో నిరాహారదీక్షలు,ధర్నాలు చేశాం.

**పీ.ఆర్ .సి. 40 శాతం పైగా వర్తింపజేయాలి.**

**గౌరిశెట్టి విశ్వనాథం,మార్కెట్ పెన్షనర్ల జిల్లా అధ్యక్షుడు.**



ఉద్యోగులకి,పెన్షనర్ల కు 40 శాతం పైగా పీ.ఆర్.సి.ఇవ్వాలి.మా మార్కెట్ ఉద్యోగులకు, పెన్షనర్లకు ప్రతి నెలా మొదటి తేదీనే వేతనాలు,పెన్షన్లు అందించాలి.పదవీవిరమణ పొందుతున్న ఉద్యోగులకు రెండో పీఆర్సీ ప్రయోజనాలను వర్తింప జేయాలి.వచ్చే గ్రాట్యుటీ పెంపు,కమ్యూటేషన్ 2024 మార్చి నుంచి పెన్షనర్లుగా మారుతున్న ఉద్యోగులకు వర్తింపజేయాలి.పెన్షనర్స్ ప్రయోజనాలు చెల్లింపు విషయంలో కొందరు ఊహాగానాలతో చేస్తున్న విమర్శలను మా టి.పి.సి.ఏ.తరపున ఖండిస్తున్నామన్నారు.

# ఎస్సీ స్టడీ సర్కిల్ ను పరిశీలించిన అదనపు కలెక్టర్

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

సిరిసిల్లలోని ఎస్సీ స్టడీ సర్కిల్ ను అదనపు కలెక్టర్ పూజారి గౌతమి మంగళవారం పరిశీలించారు. మూడు నెలల ఫౌండేషన్ కోర్సు మే 1 వ తేదీ నుంచి ప్రారంభించనున్న నేపథ్యంలో సిరిసిల్లలోని ఎస్సీ స్టడీ సర్కిల్ లో భోజన, హాస్టల్, వసతి ఏర్పాట్లను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం అదనపు కలెక్టర్ ఐదు నెలల ఫౌండేషన్ కోర్సు లో శిక్షణ పొందుతున్న అభ్యర్థులతో మాట్లాడారు. స్టడీ సర్కిల్ ను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లి, లక్ష్యాన్ని చేరుకోవాలని ఆకాంక్షించారు. మూడు నెలల ఫౌండేషన్ కోర్సు కోసం మొత్తం 50 మంది దరఖాస్తు చేసుకున్నారని, 28 మంది యువతులు, 22 మంది యువకులు ఉన్నారని, వారందరికీ హాస్టల్, భోజన, వసతి వేరువేరుగా కల్పించామని ఎస్సీ స్టడీ సర్కిల్ ఇంచార్జీ డైరెక్టర్ విజయలక్ష్మి తెలిపారు. ఇప్పటికే 5 నెలల ఫౌండే షన్ కోర్సు కొనసాగుతుందని



వివరించారు. ఇక్కడ ఎస్సీ స్టడీ సర్కిల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### S.S.C ఫలితాలలో పారడైజ్ విద్యార్థుల విజయకేతనం

**08 సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రేకుర్తి, కరీంనగర్ లోని ప్యారడైజ్ విద్యార్థులు S.S.C ఫలితాలలో అద్భుత ఫలితాలు సాధించినట్లు పాఠశాల చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి తెలిపారు. ప్యారడైజ్ పాఠశాలకు చెందిన 8 మంది విద్యార్థులు 10 జీపీఏ సాధించినట్లు చైర్మన్ తెలిపారు. 10 జీపీఏ సాధించిన విద్యార్థులలో సాద్విక, శివాని, హాసిని, శరణ్య, సతీష్ రెడ్డి, సామియా రహీం, సాదియాసామ్రిన్, రుహీ తబస్సుమ్ ఉన్నారు. 9.8 జీపీఏ విభాగంలో 17 మంది, 9.7 జిపిఏ విభాగంలో 15మంది, 9 జిపిఏ కంటే ఎక్కువగా 53 మందికి వచ్చాయి అని తెలిపారు. మంగళవారం రోజున పాఠశాలలో నిర్వహించిన అభినందన సభలో ముఖ్యఅతిథిగా ప్యారడైజ్, సెయింట్ జార్జ్–CBSE విద్యాసంస్థల చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి పాల్గొని విద్యార్థులను, అధ్యాపక బృందాన్ని, ఎంతోసహకరించినటువంటి తల్లిదండ్రులని అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చక్కటి ప్రణాళికతో నిరంతర కృషి వల్లనే ఈ అద్భుత ఫలితాలు సాధించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అకాడమిక్ CEO ఉమాకాంత్, ప్రిన్సిపాల్ వసంత, వైస్ ప్రిన్సిపల్ A .మధుగారు, A.O..శ్రీనివాస్ రెడ్డి, అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### రాష్ట్ర వ్యాప్తంగా పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు

**- రాష్ట్ర ఐటీ. పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు**

**సూర్య మంథని**

మంగళవారం రోజు వెలువడిన పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యార్థులకు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల్లో ఫెయిల్ అయిన వారు నిరాశకు గురికాకుండా తిరిగి మళ్ళీ ప్రయత్నించి విజయం సాధించాలని, మీరు చదువే చదువు సమాజానికి, సమాజ అభివృద్ధికి ఉపయోగపడేలా చదవాలని మంత్రి శ్రీధర్ బాబు సూచించారు. ఉన్నతమైన చదువులు బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని, దేశ భవిష్యత్ ఈనాటి విద్యార్థిని విద్యార్థులపై ఆధారపడి ఉందని, మీ తల్లీ తండ్రులు మీపైన పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు గారు సూచించారు.

### ఆస్తి నష్టం కలిగించిన వారిపై కేసు నమోదు

**సూర్య జూలపల్లి**

ఆస్తి నష్టం కలిగించిన ఐదుగురిపై కేసు నమోదు కోర్టు వివాదంలో ఉన్న వడ్కాపూర్ గ్రామ పంచాయతీ సమీపంలోని పూర్వీకుల నుండి వారసత్వంగా వచ్చిన తన ఇల్లును శనివారం అక్రమంగా చొరబడి కూల్చి చదును చేశారని సుమారు లక్ష రూపాయల ఆస్తి నష్టం వాటిల్లినట్టు పుల్లూరి ప్రదీప్ రావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు విచారించి సంఘటన కారణమైన వడ్కాపూర్ గ్రామానికి చెందిన ఐదుగురు వ్యక్తులు పుల్లూరి రాజేశ్వరరావు, పుల్లూరి శ్రీనివాసరావు, పుల్లూరి సంకీర్త్, నమిలికొండ ఆగయ్య,నమిలికొండ కోటేష్ లపై కేసు నమోదుచేసినట్లు పోలీసులు తెలిపారు.

### వేసవి శిక్షణ ను సద్వినియోగం చేసుకోండి

**-చిన్నారులు ఎండలో తిరగవద్దు -జీఎం నరేంద్ర సుధాకర రావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

చిన్నారులు వేసవి శిక్షణ ను సద్వినియోగం చేసుకోవాలని ఆర్జీ–3 జీఎం నరేంద్ర సుధాకర్ రావు అన్నారు. మంగళవారం సెంటినరీ కాలనీ రాణి రుద్రమదేవి స్టేడియంలో వర్క్ స్పోర్ట్స్ పీపుల్స్ అండ్ గేమ్స్ ఆధ్వర్యంలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. సింగరేణి యాజమాన్యం ఉద్యోగుల పిల్లలకు క్రీడలలో శిక్షణ ఇవ్వాలని ఉద్దేశంతో 25 రోజులు వేసవి శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేసిందని ఆయన అన్నారు. చిన్నారులు వేసవిలో బయట తిరగవద్దని ఉదయం, సాయంత్రం మాత్రం గ్రౌండ్ కు వచ్చి ఫిట్నెస్ పెంచుకోవాలని ఆయన సూచించారు. చిన్నారులు క్రీడల తో పాటు చదువు పై దృష్టి సారించాలని కోరారు.వాలీబాల్,ఆర్చరీ, హాకీ,ఫూట్ బాల్ క్రీడలను ఆయన ప్రారంభించారు. క్రికెట్ శిక్షణ కూడా ఏర్పాటు చేయాలని పలువురు జిఎం దృష్టికి తీసుకురాగా ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జీఎం గుంజపడుగు రఘుపతి, సీఎంఓయూ అధ్యక్షుడు సీహెచ్. వెంకట రమణ, అధికార ప్రతినిధి ముప్పిడి రవీందర్ రెడ్డి, ఎస్టేట్ ఆఫీసర్ కనవెన ఐలయ్య,సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ ఇనుగాల ఇనుగాల లక్ష్మీనారాయణ, ఫారెస్ట్ ఆఫీసర్ బానోతు కర్ణ, సీనియర్ పీ.ఓ లు వడ్లకొండ సునీల్ ప్రసాద్, ఎండి మతిన్ హుస్సేన్, ఏఐటియుసి సెక్రటరీ ఎం.ఆర్.సి రెడ్డి, ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డి, జువ్వజీ అంజి, సీనియర్ క్రీడాకారులు కెవిఎన్ రెడ్డి, భూసా వెంకటేశ్వర్లు, బూర్ల సదానందం, రాయమల్లు, కేవీఎన్ ప్రసాద్, ముఖేష్, అగ్గి నాగరాజు, సుధాకర్, రవి, శేషు, కోఆర్డినేటర్ రాంశెట్టి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# వంశీని గెలిపిస్తే జోడేద్దుల అభివృద్ధి చేస్తాం

**- పత్తిపాక రిజర్వాయర్ నిర్మించి రైతాంగానికి నీరందిస్తాం. - పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను రాబోయే ఎన్నికల్లో గెలిపిస్తే తాను నేను కలిసి జోడెద్దుల ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. మంగళవారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏర్పాటుచేసిన కార్నర్ ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో రైతులను తూకాల పేరుతో దోచుకున్నారని, ఇసుక మాఫియా తో కోట్లు సంపాదించారని ఆరోపించారు. ఉపాధి పథకాన్ని దేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిందని, వంద రోజులు ఉన్న ఉపాధి కూలి పని దినాలను 200 రోజులకు పెంచుతూ రోజువారి కూలీ 400 వచ్చేలా చేస్తామన్నారు. స్వామినాథన్ కమిటీ రిపోర్ట్ ఆధారంగా ప్రతి పంటకు మద్దతు పాటు చట్టబద్ధత కల్పిస్తామన్నారు, తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి పేద మహిళ బ్యాంకు ఖాతాలో లక్ష రూపాయలు జమ చేస్తామన్నారు. పార్లమెంటు ఎన్నికల సందర్భంగా శ్రీమతి సోనియా గాంధీ ప్రవేశపెట్టిన ఐదు న్యాయ గ్యారంటీలను అమలు చేస్తుందన్నారు. బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆనాడు జీరో ఎకౌంటు





జన్ధన్ ఖాతా ద్వారా సంవత్సరానికి 15 లక్షలు జమ చేస్తామని చెప్పి 15 పైసలు కూడా జమీయలేదని ఉన్న గ్యాస్ సబ్సిడీని లేకుండా చేశారన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సంవత్సరానికి 30 లక్షల ఉద్యోగాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను తూచా తప్పకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ ప్రాంత రైతాంగానికి వేసవి పంట కాలంలో కొంత నష్టం జరిగిందని మళ్లీ ఇలాంటి నష్టం జరగకుండా తప్పకుండా చర్యలు తీసుకుంటామని ముందే ప్రణాళికలు సిద్ధం చేసుకుని రైతులకు సాగునీరు అందిస్తామని, జరిగిన నష్టానికి రైతులందరికీ సారీ చెప్పారు. పత్తిపాక రిజర్వాయర్ ను ఏది ఏమైనా నిర్మిస్తామని మంత్రి శ్రీధర్ బాబు సహాయంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో రూ 500 కోట్లతో నిర్మించి రైతంగానికి సస్యసామలంగా సాగునీరు అందించే బాధ్యత నాదేనన్నారు. మే 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి



గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలను కోరారు. మండలంలో తనకు వచ్చిన 8 వేల పైచిలుకు ఓట్ల పైబడి ఈసారి కాంగ్రెస్ పార్టీకి 10 వేల మెజార్టీ వచ్చే విధంగా కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి పార్లమెంట్ ఇన్చార్జి ఆరేపల్లి మోహన్, పెద్దపల్లి అసెంబ్లీ కోఆర్డినేటర్ మల్లేష్ గౌడ్, మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్ , మాజీ జెడ్పిటిసి లంక సదయ్య,మండల పార్టీ అధ్యక్షుడు గాజనవెన సదయ్య, ఎండి మునీర్, పులి ఇంద్రకరణ్ రెడ్డి, ఈద సత్యనారాయణ రెడ్డి, ఓరుగంటి కొమురయ్య గౌడ్,బాల సమ్మయ్య, అల్లం దేవేందర్, డొంకెన మొగిలి, మాదాసి సతీష్, రావి సదానందం, ఎండి సజ్జు,తుల మనోహర్ రావు, రావి సదానందం, బాలసాని సతీష్ గౌడ్, ఎండి సజ్జత్, మాదాసి విజయ్, బండారి సునీల్ గౌడ్, బంగారి రమేష్, పోట్యాల ముండయ్య, సబ్బుని రాజమల్లు,మేడి అశోక్ గౌడ్, శివరామకృష్ణ, గీసరాజు, రాణవేన రవి, తాండ్ర సురేష్,నేదురు రమేష్,జిల్లా, మండల, గ్రామస్థాయి, నాయకులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ ద్రోహి రేవంత్ రెడ్డి.

**- ఏ ఒక్క సభలో జై తెలంగాణ అనలేదు.**
**- కాంగ్రెస్,బీజేపీ నాయకులు రాష్ట్రానికి ఏమి చేసారో చెప్పాలి.**
**- నిజామాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి.**

**సూర్య,రాయికల్**

సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ద్రోహి అని,ఏ ఒక్క సభలో జై తెలంగాణ అనలేదని నిజామాబాద్ పార్లమెంట్ డిఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. లోక్ సభ ఎన్నికల్లో భాగంగా రాయికల్ మండల అల్లిపూర్,భూపతి పూర్ గ్రామాలలో కార్నర్ మీటింగ్ లో ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ,ఎమ్మెల్సీ ఎల్ రమణ,జెడ్పీ చైర్మన్ దావా వసంత సురేష్,మాజీ మంత్రి రాజేశం గౌడ్,మాజీ మార్క్ ఫెడ్ చైర్మన్ లోక బాపు రెడ్డి తో కలిసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా బాజీ రెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ తెలంగాణ ద్రోహి రేవంత్ రెడ్డీ ఏ ఒక్క సభలో,ఇంటర్వ్యూ లో జై తెలంగాణ అన లేదని అన్నారు.ఆరు గ్యారంటీ లతో ప్రజల్ని మోసం చేస్తున్నారు అని,జీవన్ రెడ్డి కి ఇంకా పదవి ఉన్నా,మళ్ళీ ఎంపి గా పోటీ చేస్తున్నారు అని ఎమ్మెల్సీ గా ఏం చేశారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.మాజీ ఎంపీ కవిత ను అన్యాయంగా అరెస్టు చేశారు అని ఆయన అన్నారు.గెలిస్తే పసుపు బోర్డు తీసుకువస్తాం అని, గల్ఫ్ బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని ఆయన అన్నారు.గతంలో అధికారం లో ఉన్నపుడు కాంగ్రెస్,బిజెపి నాయకులు ఏం చేశారో చెప్పాలని ఆయన ప్రశ్నించారు.కాంగ్రెస్ హయాం లో రాష్ట్రం లో మార్పు మొదలైందని,కరెంట్ వస్తలే,నీళ్ళు వస్తలే,పెన్షన్ లు వస్తలే,రైతు బందు,రుణ మాఫీ,తులం బంగారం వస్తలే అని అన్నారు.

**కాంగ్రెస్ మాని ఫేస్టో పెద్ద మోసం. :ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్**

ప్రజా నాయకుడు,రైతు నాయకులు బాజీ రెడ్డి గెలుపు,నిజామాబాద్ పార్లమెంటు కు అత్యవసరం అని,కాంగ్రెస్ నాయకులు వడ్ల లో తప్ప తాలు ఉన్నా కొంటాం,పచ్చి వడ్లు కూడా కొంటా అన్నారు అని,ఇప్పుడేమో తూర్పార పట్టాలి అని అంటున్నా రన్నారు. ఎన్నికలు గడిచి 4 నెలలు కావస్తున్నా బతుకమ్మ చీరల జాడ లేదు,

**దళితులకు 12 లక్షలు ఇస్తాం అన్నారు అది లేదు,**



ఉపాధి హామీ కూలీలకు 150 పని దినాలు రోజుకు 350 రూపాయలు ఇస్తాం అన్నారు,కానీ 150 రుపాయలకు దిక్కు లేదు అని ప్రజలు అంటున్నారని అన్నారు. అన్ని ఆలయాలకు, మజీద్, చర్చిలకు నిదులు కేటాయింపు చేశాం అని, కెసిఆర్ అన్ని వర్గాల వారికి అండగా నిలిచారు అన్నారు. కెసిఆర్ హయం లో అన్ని కుల సంఘాల,కుల వృత్తులు అభివృద్ధికి కృషి చేశాం అన్నారు.

**దేవుళ్ళ పేరుతో ప్రచారం చేయటం సిగ్గు చేటు.**
**:ఎమ్మెల్సి ఎల్ రమణ**

మహా లక్ష్మి లో భాగంగా ఫ్రీ బస్సు మినహా ఏఒక్క పథకం అమలు చేయలేనీ అసమర్థ ప్రభుత్వం కాంగ్రెస్ అని ఎమ్మెల్సీ ఎల్.రమణ అన్నారు. డిసెంబర్ 9 న రుణ మాఫీ చేస్తాం అని చెప్పి మోసం చేశారు అని,దేవుళ్ళ పేరుతో ఓట్లు వేయాలని ప్రచారం చేయటం సిగ్గు చేటు అన్నారు. బిజెపి ప్రభుత్వ రంగ సంస్థలను, ప్రైవేట్ పరం చేస్తుందని,ఒక్కో కుటుంబానికి 10 లక్షలు ఇస్తాం అని చెప్పి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు అన్నారు.కేంద్రం మెడలు వంచి నిదులు తేవాలి అంటే బి అర్ ఎస్ గెలవాలి అన్నారు. బీడీ కార్మికులకు పెన్షన్ కవిత చొరవతో సాధ్యం అయిందని,దేశం లో ఎక్కడా లేని విధంగా 2 వేల ఆసరా పెన్షన్ కెసిఆర్ అందజేశారు అన్నారు. రైతు,చేనేత భీమా కూడా తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే అమలు చేసిన గొప్ప నాయకుడు కెసిఆర్ అన్నారు.నేడు రాష్ట్రం లో ఆకలి చావులు,రైతు ఆత్మహత్యలు ప్రారంభం అయ్యాయ అని,కాంగ్రెస్,బిజెపి మెడలు వంచాలి అంటే కెసిఆర్ నాయకత్వాన్ని బలపరచాలన్నారు. కేంద్రం లో హంగ్ వచ్చే అవకాశం ఉందని, కేంద్రం లో తెలంగాణ పాత్ర గొప్పగా ఉండాలి అంటే బిఅర్ఎస్‌ను గెలిపించాలని కోరారు.ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయి అని, గ్యాస్, డీజిల్,



పెట్రోల్, పాలఉత్పత్తులు ధరలు పెంచారు అని,ఓటు ద్వారా బిజెపి,కాంగ్రెస్ కి ప్రజలు గుణపాఠం చెప్పాలి అని అన్నారు. హిందుత్వం నినాదం తో ప్రజల్లో విషం చిమ్ముతున్న బిజెపి :జెడ్పీ చైర్మన్ దావా వసంత సురేష్ బిజెపి ఎంపి ఏనాడైనా అభివృద్ధి కోసం నిదులు తెచ్చిన మొఖం లేదని,రాముడు పేరు చెప్పి ఓట్లు అడుగుతున్నారు అని,హిందుత్వం నినాదం తో ప్రజల్లో విషం చిమ్ముతున్నది బిజెపి ప్రభుత్వం అని జెడ్పీ చైర్మన్ దావా వసంత సురేష్ అన్నారు. రాయికల్ మండ లాన్ని అభివృద్ధి చేసిన ఘనత కెసిఆర్,సంజయ్ ది అని,తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కెసిఆర్ కి రాష్ట్ర ప్రజలు అండగా నిలవాలన్నారు.బాజీ రెడ్డి కి ఓటు వేసి కెసిఆర్ కి ఎంపి సీటు గిఫ్ట్ గా ఇవ్వాలి అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సంధ్యారాణి సురేందర్ నాయక్,మండల పార్టీ అధ్యక్షుడు కోల శ్రీనివాస్,మున్సిపల్ చైర్మన్ మోర హను మాండ్లు గారు,వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి గారు,వైస్ ఎంపీపీ మహేశ్వర రావు,ప్రధాన కార్యదర్శి తిరుపతి గౌడ్, సింగిల్ విండో చైర్మన్లు మల్లారెడ్డి, రాజలింగం, రాజారెడ్డి,పార్టీ ఉప అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,కో ఆప్షన్ సభ్యులు ముకీద్,మాజీ మార్కెట్ కమిటి ఛైర్మెన్ రాణి సాయికుమార్, మాజీ వైస్ చైర్మన్ బర్కం మల్లేష్,యూత్ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్,ఎంపీటీసీ లు,మాజీ సర్పంచ్‌లు, పాక్స్, డైరెక్టర్లు, ఉపసర్పంచ్‌లు, గ్రామ శాఖ అధ్యక్షులు,ప్రజా ప్రతినిదులు, నాయకులు,రైతు బందు సమితినాయకులు, కార్యకర్తలు ,యువకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌లో నిలువ ఉంచిన గంజాయిని దొంగలించిన దుండగుల అరెస్ట్

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా సారంగాపూర్ పోలీస్ స్టేషన్‌లో అంబులెన్స్‌లో నిలువ ఉంచిన గంజాయిని దుండగులు ఎత్తుకెళ్లిన ఘటనలో నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు జగిత్యాల డిఎస్పీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో డీఎస్పీ రఘు చందర్ వివరాలు వెల్లడించారు. నిందితుల్లో కొందరు మైనర్లు ఉన్నట్లు ఆయన తెలిపారు. గతేడాది అంబులెన్స్‌లో తరలిస్తున్న 60 కిలోల గంజాయిని పట్టుకుని పోలీస్ స్టేషన్ వెనుక వైపు అంబులెన్స్‌లో ఉంచారు. అయితే దుండగులు మార్చి 31 అర్ధరాత్రి ఎత్తుకెళ్లినట్టు ధర్యాప్తులో తేలిందన్నారు. నిందితుల కోసం గాలింపు చేపట్టి ఇద్దరు మైనర్లతోపాటు అల్లెపు యశ్వంత్, అన్నవేని గంగాధర్, ధర్మారపు అశోక్, బోదాసు రాకేశ్ మొత్తం ఆరుగురిని అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ తెలిపారు. వారి నుంచి గంజాయి, సెల్‌ఫోన్లు, ద్విచక్రవాహనం స్వాధీనం చేసుకున్నారు. నిందితులను రిమాండుకు పంపినట్లు డీఎస్పీ పేర్కొన్నారు. కాగా ఈ సంఘటనలో బాధ్యులను చేస్తూ ఇద్దరు ఎస్ఐలు, ఒక హెడ్ కానిస్టేబుల్, ఒక కానిస్టేబుల్ ను అధికారులు ఇటీవల సస్పెండ్ చేశారు.

## ఎంపి గా కొప్పుల ఈశ్వర్ ను గెలిపించండి



**సూర్య వెల్గటూర్**

పెద్దపల్లి ఎంపిగా బిఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ను అత్యధిక మెజారిటీ తో గెలిపిం చాలని కొప్పుల సతీమణి స్నేహల త కోరారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం వెల్గటూర్ మండలం లోని కిషన్ రావుపేట, రాంనూర్ గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో కలిసి స్నేహలత ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఆమె మాట్లాడుతూ గతంలో ధర్మపురి నియోజకవర్గానికి ఎమ్మెల్యే గా రాష్ట్ర మంత్రి గా ఉండి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపించారాని చెప్పారు. నియోజకవర్గంలోని ప్రజలకు నాయకుడిగా కాకుండా ప్రజా సేవకుడిగా ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే మోసపోయి గోసపాడుతామని అన్నారు. ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందలంటే ఈ ప్రాంతం గురించి తెలిసిన నాయకుడు కొప్పుల ఈశ్వర్ ను ఆశీర్వాదించి ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని ఆమె కోరారు.ఎంపీపీ కూనమల్ల లక్ష్మి, మాజీ మార్కెట్ చైర్మన్ పత్తిపాక వెంకటేష్, అల్లం దేవమ్మ, చల్లూరి రామచంద్రం గౌడ్, జూపాక కుమార్, కొప్పుల సురేష్, రంగు తిరుపతి, కుమ్మరి వెంకటేష్ బోగే రాజయ్య, తరాల చంద్రయ్య, అల్లునూరి సత్యం, గౌరు తిరుపతి, నల్లగొండ,కల్లు నారాయణ, మూగల సత్యం, ద్యావనపల్లి ఎల్లయ్య, సనీల్,పెద్దురి భరత్, బిదారి తిరుపతి, సంకోజీ తిరుమల్, కుశనపల్లి రవి, బాలసాని సత్యం, తిరుపతి,మొకెనపల్లి రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన పోలీసు అధికారులకు ఘనంగా వీడ్కోలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ కమీషనరేట్ లో సబ్ ఇన్స్పెక్టర్స్‌గా మొహమ్మద్ ఆరిఫు ద్దీన్ 42 సంవత్సరాలు, హెడ్ కానిస్టేబుల్ గా సారంగధర 35 సంవత్సరాలు సుదీర్ఘ కాలం పోలీసు శాఖకు సేవలందించి నేటితో పదవికాలం ముగియడం తో మంగళవారం నాడు పదవి విరమణ పొందారు. కమీషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలు నందు ఈ కార్యకరం నిర్వహించారు. ఈ సందర్బంగా కరీంనగర్ అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ అనివార్యమన్నారు. ఎన్నో సవాళ్లతో కూడుకుని వున్న పోలీస్ ఉద్యోగం సంపూర్ణంగా చేసి పదవి విరమణ పొందడమే గొప్ప విజయం అన్నారు. విరమణ పొందుతున్న అధికారులు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. అనంతరం పదవి విరమణ పొందుతున్న అధికారులకు డీసీపీ గారి చేతుల మీదుగా పూలమాలవేసి శాలువాతో సత్కరించారు. వారికి జ్ఞాపికలు అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఏ లక్ష్మీనారాయణ, రిజర్వు ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి (వెల్ఫేర్), ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపి అధికారంలోకి వస్తే రాజ్యాంగం రద్దు చేస్తుంది.

**- ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బిజెపిని గద్దెదించుదాం**

**- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు ను అత్యధిక మెజారిటీతో గెలిపిద్దాం. - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..**

**సూర్య, కోనరావుపేట**

బిజెపి మూడోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగం రద్దు చేస్తుందనీ ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నా రు. మంగళవారం కోనరావుపేట మండ లంలోని రామన్నపేట, కొలనూరు, రాజన్న గొల్లపల్లి, మర్దన్నపేట, ధర్మారం గ్రామాల్లో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మే 13 జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో రిజర్వేషన్ల రద్దు కోసమే 400 సీట్లలో గెలిపించాలని ప్రజలను వేడుకుంటున్నారు. దయచేసి ప్రజలారా ఆలోచించండి మన రిజర్వేషన్లు కాపాడుకోవడానికి, దేశంలో రాజ్యాంగం బతకడానికి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించండి. గత నాలుగు మాసాల క్రితం మీ ఆశీస్సులతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రతీ ఒక్కరికీ ఉపయోగపడే సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. నల్లధనాన్ని తీసుకువస్తానని చెప్పి రైతులకు నల్ల చట్టాలు తెచ్చారన్నారు. నిరుద్యోగులకు ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి నిలువునా ముంచారని అన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు పెంచి పేద ప్రజలను మరింత పేదవారీగా మార్చాలని, పసిపిల్లలు తాగే పాలపై కూడా జిఎస్టి వేసిన



ఘనత కేవలం భారతీయ జనతా పార్టీ ప్రభుత్వానికి దక్కుతుంది అన్నారు. దేశంలో మొదటి విడత ఎన్నికలు పూర్తయిన తర్వాత ప్రజానాడి భాజపాకి వ్యతిరేకంగా ఉందని తెలిసి నరేంద్ర మోడీలో ఫ్రస్టేషన్ కు లోనై గతంలో దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని తెలిసి ప్రధాని హెూదాను మరిచి ఇష్టానుసారం మాట్లాడుతున్నారన్నారు. ముస్లింలకి ఆస్తి పంచుతారని అనడం, తాళిబొట్లు లాక్కుంటారని బిజెపి మాట్లాడే మాటలు చూస్తే బీజేపీకి ఓడిపోతామని భయం పట్టుకుందన్నారు.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగన్ని అమలు చేస్తానని ప్రమాణం చేసిన నరేంద్ర మోడీ భాగోద్వేగాన్ని రెచ్చగొట్టి ఓట్లు దండుకోవాలని చూస్తున్నారని అన్నారు. జన్ దన్ ఖాతాల్లో 15 లక్షలు వేస్తామని మోసం చేశారని, జీఎస్టీ పేరిట పేద ప్రజలను దోచుకుంటున్నారని ఎన్నికల్లో బిజెపి వారు మతాన్ని అడ్డుపెట్టుకొని గెలవాలని చూస్తుందన్నారు. శ్రీరాముడు అందరివాడు ,ఆదర్శమూర్తి మన ప్రాంతం సుభిక్షంగా ఉండాలని మన తాత ముత్తాతల కాలం నుండి శ్రీరాముడికి కళ్యాణం చేస్తున్నామని శ్రీరాముని కొలుస్తున్నామన్నారు. త్రేతాయుగం నుండి కోలుస్తు న్న శ్రీరాముడికి మొన్న స్థాపించిన బిజెపి వారికి ఏం సంబంధం అని ప్రశ్నించారు. బిజేపి వారు రాముడి అక్షింతలతో రాజకీయం చేస్తుంద న్నారు. బీఆర్ఎస్ పని అయిపోయిందని, గత పది సంవత్సరాలు రాష్ట్రాన్ని దోచుకొని అప్పుల కుప్పగా మార్చారని అన్నారు.. గత ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి ఏ విధంగా బుద్ధి చెప్పారో నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి అదేవిధంగా బుద్ధి చెప్పాలన్నారు. వెలిచాల రాజేందర్ రావు సౌమ్యుడు, మృదుస్వభావి విద్య కోవిదుడు వారిని పార్లమెంటుకు పంపిస్తే మన ప్రాంతం మరింత అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి,జిల్లా నాయకులు తాళ్ళపల్లి ప్రభాకర్, గొట్టే రుక్మిణి,చేపూరి గంగాధర్, కచ్చకాయల ఎల్లయ్య, గోపాల్, మండల కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ రషీద్, నాయకులు బుర్ర రవితేజ గౌడ్,వీరవేని తిరుపతి, గణేష్, కమలాకర్, ఐదరి శ్రీనివాస్, రామచంద్రం, వెంగలి వెంకన్న గౌడ్, అతికం శ్రీనివాస్ గౌడ్,గంగుల ఎల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

# అధికారం కోసం అబద్ధాల హామీలిస్తుండ్లు

**- కాంగ్రెస్‌ను ఒక్కసారి నమ్మి మోసపోయినం - పదేళ్ల బీఆర్ఎస్ పాలనపై ఆలోచన చేయాలె - జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

అధికారం కోసం ఎన్ని అబద్దాల హామీలైన ప్రకటించేందుకు కాంగ్రెస్సోళ్లు సిద్ధంగా ఉంటారని పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో బాగంగా బీఆర్ఎస్ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా మంగళవారం రామగిరి మండలం రామయ్యపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ ప్రదేశాల్లో ఆయన పర్యటించి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు వస్తేనే కాంగ్రెస్సోళ్లకు పథకాలు గుర్తుకు వస్తా యని, ఎన్నికల తర్వాత పథకాల అమలుకు వాయిదాలు వేయడం అలవాటుగా మారింద న్నారు. గత అసెంబ్లీ ఎన్నికల నుంచి మొదలు నేటి పార్లమెంట్ ఎన్నికల వరకు ఆరు గ్యారెంటీ పథకాల పేరుతో ఓట్లు దండుకోవాలని కాంగ్రెస్ కుట్రలు చేస్తోందని, నాడు పథకాల పేరుతో అగం చేసినోళ్లే మళ్లా ఆగం చేసేందుకు వస్తున్నారని, అసెంబ్లీ ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వచ్చిన వెంటనే పథకాలు అమలు చేస్తామని డిసెంబర్



3న ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తే డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి ఆ రుణమాఫీని పార్లమెంట్ ఎన్నికల్లో వాడుకుంటూ ఆగస్టు 15 కి వాయిదా వేశారని ఆయన ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని చెప్పి ఇప్పటి వరకు ఏ ఒక్కటి పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు. గత ప్రభుత్వం అందించిన పథకాలనే కొనసాగిస్తున్నారని అన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాసంక్షేమాన్ని కోరుకుందని, ఏనాడు ప్రజలకు పథకాల ఆశ చూపలేదని, ప్రజల అవసరాలను గుర్తించి పథకాలకు రూపకల్పన చేసిన చరిత్ర గత ప్రభుత్వం, మాజీ సీఎం కేసీఆర్‌దేనని ఆయన అన్నారు. ఇప్పటికే అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీని నమ్మి ప్రజలు మోసపోయారని, నీళ్లు,కరెంటు లేక ఆగమయ్యారని ఆయన గుర్తు చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ మోసపూరిత మాటలు, అమలుకు సాధ్యం కాని పథకాలను నమ్మి ఓటు వేస్తే ఆగమైపోక తప్పదన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం పరితపించే పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను ఆశీర్వదించాలని, గతంలో మంత్రిగా ఈ ప్రాంతానికి ఎనలేని సేవలు చేశారని, పేద వర్గాలకు అండగా నిలచే నాయకుడు కొప్పుల ఈశ్వర్ అని ఆయన అన్నారు. ప్రజలు గొప్పగా ఆలోచన చేసి మంచి నిర్ణయం తీసుకోవాలని, బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను బారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, మండల బీఆరెస్ పార్టీ అధ్యక్షుడు శెంకేషి రవీందర్, నాయకులు మేదరవేణి కుమార్ యాదవ్, కాపురవేన భాస్కర్, పుల్లెల కిరణ్, ఆసం తిరుపతి, రొడ్డ శ్రీనివాస్, దామెర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# 10లో మోడల్ స్కూల్, కేజీబీవీ విద్యార్థుల ఉత్తమ ఫలితాలు

**సూర్య, చొప్పదండి**

10వ తరగతి ఫలితాలలో మోడల్ స్కూల్ విద్యార్థులు, కేజీబీవీ విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించి ఆదర్శం గా నిలిచారు. మోడల్ స్కూల్ లో మొత్తం 98 మంది 10 వ తరగతి పరీక్షలు వ్రాయగా 98 మంది ఉత్తీర్ణత సాధించారు. ఒకరికి 10 జీపీఏ రాగ, ఒకరికి 9.8 వచ్చింది. కేజీబీవీ లో మొత్తం 42 పరీక్ష వ్రాయగా 41 మంది ఉత్తీర్ణత సాధించారు. అలాగే గుమ్లాపూర్, కాట్నపెల్లి జడ్పి హై స్కూల్ విద్యార్థులు సైతం 100 శాతం ఉత్తీర్ణత సాధించి ప్రభుత్వ పాఠశాలలు ప్రయివేట్ దీటుగా రాణించాయని నిరూపించారు. కాగా 10 జీపీఏ సాధించిన వారు మాత్రం ఈ సారి తక్కువనే చెప్పాలి. ప్రభుత్వ పాఠశాలలు మొత్తం 11, ప్రయివేట్ పాఠశాలలు 6 ఉండగా ప్రభుత్వ పాఠశాలల నుండి 10 జీపీఏ సాధించిన వారు 3 గురు కాగా ప్రయివేట్ నుండి కేవలం ఇద్దరు మాత్రమే. చొప్పదండి జడ్పి హై స్కూల్ గర్ల్స్ నుండి ఏ. సవిత,జి. అక్షిత 10/10 సాధించగా మోడల్ స్కూల్ నుండి ఏ. చరణ్ 10 జీపీఏ సాధించాడు. ఇక ప్రయివేట్ హై స్కూల్లో నుండి శ్రీ కృష్ణవేణి హై స్కూల్ విద్యార్థిని కె. అక్షిత,వినాధరి హై స్కూల్ నుండి ఎస్. హర్ష వర్ధన్ 10/10 సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను మండల విద్యాధికారి వేణు కుమార్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కోల రమేష్ అభినందించారు.

# పదిలో ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

**సూర్య, ఇల్లందకుంట**

మంగళవారం విడుదలైన 10వ తరగతి ఫలితాలలో ఇల్లందకుంట మండలం లోని మొత్తం 9 ప్రభుత్వ పాఠశాలల నుండి 59 బాలురు ,86 బాలికలకు గాను మొత్తం 145 మంది పరీక్షకు హాజరు కాగా వీరిలో 52 మంది బాలురు, 80 మంది బాలికలు వెరసి మొత్తం 132 మంది పాసైనారని, అనగా బాలురు 88 శాతం, బాలికలు 93 శాతం మొత్తం ప్రభుత్వ పాఠశాలల ఉత్తీర్ణత శాతం 91 గా రావడం జరిగిందని మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని కేజీబీవీ ఇల్లందకుంట నుండి 9.7 జీపీఏతో శ్రీదేవి మొదటి స్థానంలో నిలవగా, 9.5 జీపీఏతో నమ్రత అలాగే జెడ్ పి హెచ్ ఎస్ ఇల్లందకుంట నుండి 9.5 జీపీఏతో గుంటి దివ్య లు ఇద్దరు రెండవ స్థానంలో నిలిచారన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ సంవత్సరం 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. ఈ ఫలితాల ఆధారంగా వచ్చే విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేసి మరిన్ని ఉత్తమ ఫలితాలకు కృషి చేస్తామని అన్నారు

# సీఎంను సన్మానించిన ఆది శ్రీనివాస్

**సూర్య, వేములవాడ**



లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం జమ్మికుంట బహిరంగ సభకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో ఘనంగా సన్మానించి, బహిరంగ సభలో పాల్గొన్నారు.

# ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ముందస్తు అరెస్ట్

**- అక్రమ అరెస్టు పై పలువురి ఖండన**

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ నియోజకవర్గ ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి మంగళవారం జమ్మికుంటకు వస్తుండడంతో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, పీవీ జిల్లా సాధన సమితి నాయకుడు వేల్పుల రత్నం, టిఆర్ఎస్ నాయకుడు మోరే మధు లను హుజురాబాద్ పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారు. కాగా వీరిని సోమవారం రాత్రి ఇంటి వద్ద అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ అక్రమ అరెస్టు విషయం తెలుసుకున్న హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, కరీంనగర్ పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్, టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ గెల్లు శ్రీనివాస్, తదితర నాయకులు హుజురాబాద్ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ స్థానిక పోలీసులతో మాట్లాడుతూ ఎలాంటి ఆందోళనలు చేయకుండానే బిఆర్ఎస్ నాయకులను ముందస్తు అదుపులోకి తీసుకొని అరెస్టు చేయడం ప్రజాస్వామికమని అన్నారు. అరెస్టు చేసిన నాయకులను తక్షణమే విడుదల చేయాలని, లేని పక్షంలో పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ హుజురాబాద్ పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని, ఎలాంటి తప్పు చేయకున్నా టిఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను వేధింపులకు గురి చేయడం, అక్రమంగా అరెస్టు చేయడం సరికాదని, దీనిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం జరుగుతుందని అన్నారు. కాగా ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల ముందు దళిత బంధు పథకాన్ని రెండు లక్షలు పెంచి 12 లక్షలు చెల్లిస్తామని హామీ ఇచ్చారని, రాష్ట్రవ్యాప్తంగా యధావిధిగా అమలుపరస్తామని చెప్పి మాట తప్పారని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో రెండవ విడత పూర్తిస్థాయి 10 లక్షలు రావాల్సి ఉందని, అందరికీ దళిత బంధు డబ్బులు చెల్లించి ఫ్రీజింగ్ లో ఉన్న అకౌంట్లను తెరచి డబ్బులు చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దళితులను ధనవంతులు చేయాలన్న తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ ఆశయానికి అనుగుణంగా దళిత బంధనం రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసి దళితుల జీవితాల్లో వెలుగులు నింపాలని, లేని పక్షంలో దళిత జాతిని ఏకం చేసి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని అన్నారు. వారి వెంట మాజీ ఎమ్మెల్సీ, పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, కేడిసిసి వైస్ చైర్మన్ పింగిలి రమేష్, రాష్ట్ర నాయకుడు వర్ధినేని రవీందర్ రావు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# మంటలతో అల్లకల్లోలం తప్పిన పెను ప్రమాదం

**- ఫైర్ అండ్ సేఫ్టీ నియమాలు పాటించని భవనాలు - సర్వత్ర విమర్శలు ఎదుర్కొంటున్న అధికారులు**

**సూర్య జగిత్యాల అర్బన్**

జగిత్యాల పట్టణంలో కొత్త బస్టాండ్ కు కూతవేటు దూరంలో గల ఓ ప్రైవేటు ఉమెన్స్ హాస్టల్ నిర్వహిస్తున్నటువంటి మూడంతస్తుల భవనంలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. వేసవికాలం ఎండ వేడిమి కి తాళలేక భవన కింది భాగంలో గల త్రీ ఫేస్ కరెంటు మీటర్ కు అనుసంధానంలో ఉన్న కొన్ని సెల్ టవర్లకు కరెంటు సప్లై అయ్యే సందర్భంలో లోడ్ తట్టుకోలేక పైగా ఎండవేడిమికి హఠాత్తుగా మీటర్ కాలి మంటలు చెలరేగాయి. మంటలు చెలరేగడంతో చుట్టుపక్కన ఉన్న దుకాణ దారులు ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. ఆ సందర్భంలో అక్కడే ఉన్న సూర్య పత్రికా విలేఖరి వెంటనే స్పందించి ఫైర్ స్టేషన్ కు చరవాని లో సంప్రదించడం తో హుటాహుటిన





చేరుకున్న ఫైర్ స్టేషన్ సిబ్బంది కార్బన్డ యాక్సైడ్ సిలిండర్లతో మంటలు ఆర్పేయ డంతో పెను ప్రమాదం తప్పింది. ఇది ఇలా ఉంటే మూడం తస్తుల భవనానికి ఫైర్ సేఫ్టీ లేకపోవడం అధికారుల పనితీరుపై అనుమానానికి తావి స్తోంది. ఫైర్ సేఫ్టీ చట్టాన్ని అనుసరించి నిర్ణీత ఎత్తులో ఉన్న భవనాలకు కచ్చితంగా ఫైర్ సేఫ్టీ సిలిం డర్లను అమర్చాల్సి ఉంటుంది. ఒకవేళ ప్రమాదం సంబవించినప్పుడు వెనువెంటనే ప్రమా దాన్ని నివారించడానికి అవకాశం ఉంటుంది. కానీ సంబంధిత అధికారులు అమ్యామ్యాలకు అలవాటు పడి ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారని ప్రజలు బహిరంగంగానే విమర్శి స్తున్నారు. బిల్డింగ్ నిర్మాణ సమయంలో తనిఖీలు చేయవలసిన బిల్డింగ్ ఇన్స్పెక్టర్ తనిఖీలు చేయడం లేదని ఆరోపిస్తున్నారు. అధికారు లు విధులు సరిగా నిర్వహిస్తే పెను ప్రమాదాల ముప్పుత ప్పుతుందని ఇకనైనా సంబంధిత అధికారులు, జిల్లా కలెక్టర్ స్పందించి సంబంధిత శాఖ అధికారులపై చర్యలు తీసుకొని ప్రజలకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## 138 వ మే డే ను విజయవంతం చేయాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



138 వ మే డే ను విజయవంతం చేయాలని ఐఎఫ్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.అశోక్ అన్నారు. ఐఎఫ్టీ యూ కార్యాల యంలో మరియు జోన్-3 కాంటాక్ట్ కార్మికుల సెక్షన్లలో 138 వ మే డే పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఐఎఫ్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.అశోక్ మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ అనేక చట్టాల మార్పు చేస్తూ కార్మికులను కట్టుబానిసలుగా చేస్తున్నటువంటి దుర్మార్గమైన చర్యకు వ్యతిరేకంగా చికాగో అమరవీరుల పోరాట స్ఫూర్తితో కార్మిక వర్గం ఉద్యమాలను ఉధృతం చేయాలనీ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐ ఎఫ్ టి యు) రామగుండం రీజియన్ అధ్యక్షురాలు డి.బుచ్చమ్మ, బండ పద్మ, వి రాజనర్సు, ఎం కాంతయ్య, ఏం లింగయ్య,కే రాజేశ్వరి, రామగిరి మదనమ్మ, ఇరువురాల గట్టయ్య. తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ద్వారానే దేశ అభివృద్ధి సాధ్యం సాదుల వినయ్ ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షులు

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో మంగళవారం ఎన్ఎస్ యుఐ ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు సాదుల వినయ్ మాట్లాడుతూ రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి తోనే దేశ అభివృద్ధి సాధ్యం అని పేర్కొన్నారు గత దశాబ్ది కాలంలో బిజెపి కేవలం మాటల ప్రభుత్వంగానే మిగిలిపోయిందని బండి సంజయ్ ఎంపి గా పూర్తిస్థాయిలో విఫలం అయ్యారని ఏద్దేవా చేశారు. తదానంతరం ఎంపి అభ్యర్థి పోస్టర్ విడుదల చేశారు ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలివేరి నారాయణ గౌడ్, మండల ఎన్ఎస్ యుఐ అధ్యక్షులు విక్రమ్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి జామల్పూరి నిఖిల్, పట్టణ అధ్యక్షులు వంశీ, నాయకులు అఖిల్,సాయి, వినయ్, సన్నీ, తేజ, హరీష్, భార్గవ్ రెడ్డి, కళ్యాణ్, మల్లికార్జున్,పాల్గొన్నారు.

## పదవ తరగతిలో 96.32 శాతం ఉత్తీర్ణత

**- జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పదవ తరగతి ఫలితాలలో పెద్దపల్లి జిల్లాలోని 96.32 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు జిల్లాలో 45 పరీక్ష కేంద్రాలలో నిర్వహించిన పదవ తరగతి పరీక్షలలో 7716 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలు రాశారని, వీరిలో 7432 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం జరిగిందని, 96.32 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో బాలురు 3874 మంది విద్యార్థులకు గాను 3688 మంది విద్యార్థులు (95.2 )శాతం, బాలికలు 3842 మందికి గాను 3744 మంది విద్యార్థులు (97.45) శాతం ఉత్తీర్ణత సాధించారని, పదవ తరగతి ఫలితాలలో రాష్ట్రంలోనే పెద్దపల్లి జిల్లా 8వ స్థానంలో నిలిచిందని, మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేసిన ప్రధానోపాధ్యాయులకు, పాఠ్యాంశాల బోధన ఉపాధ్యాయులకు, ఇతర సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో మెరిసిన మోడల్ స్కూల్ పదవ విద్యార్థి.

**సూర్య, రాయికల్**



రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలలో ప్రభుత్వ పాఠశాలల విభాగంలో రాయికల్ మండలంలోని ఇటిక్యాల ప్రభుత్వ మోడల్ స్కూల్లో చదువుతున్న విద్యార్థి సాయి రిషిత్ సాధించి మండల టాపర్ గా నిలిచాడు. రాయికల్ మండలంలో ని పలు గ్రామాలలో గల 15 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మొత్తం 535 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 516 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. కాగా 96.45% ఉత్తీర్ణత శాతం నమోదయింది. అలాగే 110 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని డి నిహారిక 9.8 జీపీఏ తో మండల సెకండ్ టాపర్గా నిలిచింది. అలాగే ప్రైవేటు పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులు ప్రభంజనం సృష్టించగా ప్రగతి ఉన్నత పాఠశాలలో నలుగురు విద్యార్థులు కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఒక విద్యార్థి 10/10 జిపిఎస్ సాధించారు. ప్రైవట్ పాఠశాలలో చదివి, పరీక్షలకు హాజరైన విద్యార్థులు మొత్తం 215 మంది కాగా,వీరిలో విద్యార్థులు 214 మంది ఉత్తీర్ణులయ్యారు. కాగా 99.53 ఉత్తీర్ణత శాతం నమోదయినట్లు మండల విద్యాధికారి గంగాధర్ తెలిపారు. కాగా ప్రభుత్వ పాఠశాలలో చదివి మండల స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు ఉపాధ్యాయులు అభినందించారు.

## పదిలో సత్తా చాటిన విద్యార్థులు

**సూర్య కోనరావుపేట**





పదవ తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. కోనరావుపేట మండల వ్యాప్తంగా 14 ప్రభుత్వ ఒక ప్రైవేట్ పాఠశాల కలిపి 15 పాఠశాలలో చదువుకున్న 375 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 372 మంది ఉత్తీర్ణులు అయ్యారు. మండల వ్యాప్తంగా 99.2 శాతం ఉత్తీర్ణత సాధించారు. నిమ్మపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థి డీ భరత్, మోడల్ స్కూల్ విద్యార్థిని ఒగ్గు వైశాలి 9.8 జీపీఏ సాధించి మండల టాపర్లుగా నిలిచారు. మోడల్ స్కూల్లో 99 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 99 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా టాపర్లుగా నిలిచిన విద్యార్థులను మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సాగర్ అభినందించారు.

## కోటి 29 లక్షలకు పైగా నగదు జప్తు, కోటి 25 లక్షలకు పైగా విడుదల

**- పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో నిర్వహించిన తనిఖీలలో ఇప్పటి వరకు కోటి 29 లక్షల 71 వేల 362 రూపాయలను జప్తు చేసి, వీటిలో కోటి 25 లక్షల 63 వేల 682 రూపాయలను విడుదల చేసినట్లు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోలి 21 లక్షల 28 వేల 470 రూపాయలు సీజ్ చేయగా ఆధారాలను పరిశీలించి 17 లక్షల 20 వేల 790 రూపాయలను విడుదల చేశామని,మంథని అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 6 లక్షల 81 వేల 830 రూపాయలు పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 10 లక్షల 5 వేల 500 రూపాయలు ,ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 26 లక్షల 76 వేల 710 రూపాయలు నగదు సీజ్ చేయగా, ఆధారాలను పరిశీలించి పూర్తి స్థాయిలో సీజ్ చేసిన సొమ్ము విడుదల చేశామని అన్నారు .చెన్నూరు అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 5 లక్షల 49 వేల 200 రూపాయలు,బెల్లంపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 45 లక్షల 56 వేల 722 ,మంచిర్యాల అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో13 లక్షల 72 వేల 930 రూపాయలు సీజ్ చేయగా, ఆధారాలను పరిశీలించిన గ్రీవెన్స్ కమిటీ పూర్తి స్థాయిలో నగదును విడుదల చేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గం పరిధిలో ఇప్పటివరకు ఎన్నికల నేపథ్యంలో నిర్వహిస్తున్న తనిఖీలలో భాగంగా సీజ్ చేసిన నగదు కోటి 29 లక్షల 71 వేల 362 రూపాయలలో సరైన ఆధారాలు పరిశీలించి గ్రీవెన్స్ కమిటీ కోటి 25 లక్షల 63 వేల 682 రూపాయలను విడుదల చేసినట్లు, సరైన ఆధారాలు సమర్పించని కారణంగా 4 లక్షల 7 వేల 680 రూపాయలు విడుదల చేయలేదని ముజమ్మిల్ ఖాన్ ఆ ప్రకటనలో తెలిపారు. .

## కేంద్ర ప్రభుత్వం ద్వారానే ఉపాధి హామీ పథకం

**సూర్య బోయినపల్లి**



ఎంపీ గా పోటీ చేస్తున్న బిజేపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ కు ఓటు వేయాలని కళ్యాణం అనిల్, ఆధ్వర్యంలో ప్రచారాన్ని నిర్వహించారు . ప్రచారం లో బాగంగా ఈ రోజు బోయినిపల్లి మండలం దేశాయిపల్లి , గ్రామం లోని ఉపాధి హామీ కూలీలను కలిసి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారానే ఉపాధి హామీ పథకం మరియు పేదలకు ఉచిత బియ్యం పథకాన్ని అమలు చేస్తుంది అలాగే కరోనా క్లిష్ట పరిస్థితులలో ప్రతి ఒక్కరికీ టీకాలు అందించింది నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆని వివరించారు. మళ్ళీ నరేంద్ర మోడీ ని మూడవసారి ప్రధాన మంత్రి చేయడానికి ప్రతి ఒక్కరూ బిజేపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ పువ్వు గుర్తుకు కి ఓటు వేసి అత్యదిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అలాగే ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్ల మరియు పండ్లు అందించారు ఈ కార్యక్రమంలో దేశాయిపల్లి గ్రామ అధ్యక్షుడు కళ్యాణం అనిల్, మాడిశెట్టి గంగయ్య, తడుక నరసింహ, నాగసముద్రం లక్ష్మణ్, బత్తిని హరీష్, పొన్నాల మల్లేశం, సూదుల సాయి, నలిమెల రజినీకాంత్, పొన్నాల ఆంజనేయులు, బత్తిని అనిల్, కోనాపూర్ నర్సయ్య, కుర్మ వంశీ, బిజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కృతజ్ఞత సభను దిగ్విజయం చేయండి

**సూర్య, హుజురాబాద్**

ఈనెల 2 వ తేదీ గురువారం రోజున జిల్లా కేంద్రంలో జరిగే రెడ్ల కృతజ్ఞత సభను విజయవంతం చేయాలని రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షులు గూడూరు స్వామి రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతగా చింతగట్టు కరీంనగర్ రోడ్డు వద్ద గల కేఎల్ఎం ఫంక్షన్ హాల్ లో సభ ఏర్పాటు చేసినట్లు, అధిక సంఖ్యలో రెడ్డి కులస్తులు హాజరు కావాలని కోరారు.

## జన జాతర సభలో అపశృతి.... వడదెబ్బతో వృద్ధురాలు మృతి...

**- మృతురాలి కుటుంబానికి అండగా ఉంటాం**

**- కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్**

**సూర్య, వీణవంక**



జమ్మికుంట పట్టణంలోని డిగ్రీ కళాశాల మైదానంలో మంగళ వారం జరిగిన కాంగ్రెస్ జన జాతర సభలో అపశృతి చోటు చేసుకుంది. బహిరంగ సభకు వచ్చిన వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన అంబాల ఐలమ్మ అనే వృద్ధురాలు వడదెబ్బకు గురై మృతి చెందారు. వృద్ధురాలు మృతి చెందడం బాధాకరమని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు. ప్రణవ్ మృతి చెందిన వృద్ధురాలు కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లి అన్ని రకాల సహాయ, సహకారాలు అందజేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

## మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో 99 శాతం ఉత్తీర్ణత

**- జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పదవ తరగతి ఫలితాలలో పెద్దపల్లి జిల్లాలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో 99 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపెల్లి జిల్లాలో ఉన్న 3 మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలల నుంచి 10వ తరగతి పరీక్షలు రాసిన 129 మంది విద్యార్థులలో 128 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని, ఒక విద్యార్థి మాత్రమే ఫెయిల్ కావడం జరిగిందని, 99 శాతం ఉత్తీర్ణత సాధించడంలో కృషిచేసిన ఉపాధ్యాయులు, సంబంధిత సిబ్బందికి, సహకరించిన ఇతర అధికారులకు ధన్యవాదాలు తెలుపు తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్ ఆ ప్రకటనలో తెలిపారు.

# రిజర్వేషన్ల విషయంలో తప్పుడు ప్రచారాలు

**- బిజెపి అభ్యర్థి గోమాసే శ్రీనివాస్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించండి - బిజెపి రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి**

**సూర్య-గోదావరిఖని:**
నా ఊపిరి ఉన్నంత వరకు రాజ్యాంగపరంగా ధర్మబద్ధమైన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లను రద్దు చేసే ప్రసక్తే లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తేల్చి చెపుతున్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ వారు ఉద్దేశపూర్వకంగా అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని భారతీయ జనతా పార్టీ రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం ఎంపీ అభ్యర్థి గోమాసే శ్రీనివాస్ విజయాన్ని కాంక్షిస్తూ నియోజకవర్గంలోని అంతర్గాం మండల కేంద్రంతో పాటు, పాలకుర్తి, బసంత్ నగర్ ప్రాంతాలలో కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు ర్యాలీలు నిర్వహించి, ఇంటింటికి



వెళ్లి బిజెపి అభ్యర్థి కి ఓటు వేయాలంటూ అభ్యర్థించారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో బిజెపికి వస్తున్న ప్రజాదరణ చూసి, ఓర్వలేక కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మూకుమ్మడిగా జతకట్టి, విషప్రచారాలు చేస్తున్నాయని, ప్రజలు వాటిని నమ్మకూడదని కోరారు. 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటేసి గోమాసే శ్రీనివాస్ ను ఎంపీ గా అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆమె కోరారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా బిజెపి శ్రేణులు చేపట్టిన ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పట్టడం కనిపించింది. ఇంకా ఈ కార్యక్రమంలో అంతర్గాం, పాలకుర్తి మండలాల అధ్యక్షులు బాణాల స్వామి, మామిడాల శ్రీనివాస్, మాడ ప్రభాకర్ రెడ్డి, తమ్మనవేని మల్లేష్, బాలసాని సత్తయ్య గౌడ్, పాత దేవేందర్, తిరుపతి, కుడుక రాజయ్య, కదారి నర్సయ్య, మల్లేషం, కొమురయ్య, గండికోట కుమార్, రామన్న, చిన్నన్న, ఊర వెంకటేష్, పద్మ, కవిత, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాల్లో రాష్ట్ర స్థాయి 135 అత్యధిక 10 జి.పి.ఏ లతో అల్ఫోర్స్ జయకేతనం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**
అత్యుత్తమ భోధన ద్వారా అగ్రశేణిలో ఫలితాలను సాధించవచ్చని, ఉజ్వల భవిష్యత్తుకు పునాది అని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా.వి. నరేందర్రెడ్డి అన్నారు. స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ ట్రైనిటాట్స్ ప్రాంగణంలో 10వ తరగతి ఫలితాలలో అల్ఫోర్స్ గ్రూఫ్ ఆఫ్ స్కూల్స్కు చెందిన విద్యార్థులు అత్యుత్తమ 10 జి.పి.ఏ. లు సాధించడం పట్ల ఏర్పాటు చేసినటువంటి విజయోత్సవ సమావేశానికి ముఖ్యఅతిధిగా హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అల్ఫోర్స్ గ్రూఫ్ ఆఫ్ స్కూల్స్కు చెందిన అత్యధిక 135 మంది విద్యార్థులు 10 జి.పి.ఏ లను సాధించడం చాలా గొప్ప విషయమని తెలుపుతూ జిల్లాలో అగ్రగామిగా కొనసాగటం చాలా స్ఫూర్తిదాయకమని తెలుపుతూ, అత్యుత్తమ ఫలితాలకు అల్ఫోర్స్ నిర్వచనమని చెప్పారు. 139







మంది విద్యార్థులు 9.8 జి.పి.ఏ సాధించారని మరియు 113 మంది విద్యార్థులు 9.7 జి.పి.ఏ లను సాధించారని తెలిపారు. 1140 మంది విద్యార్థులకు గాను 747 మంది విద్యార్థులు 9 జి.పి.ఏ ఆపై మార్కులు సాధించడం విశేషం. ఇటీవల కాలంలో ప్రకటి ంచిన ఇంటర్ మరియు ఐఐటి-జెఇఇ (మెయిన్) ఫలితాల్లో తెలంగాణ రాష్ట్రస్థాయి ఉత్తమ మార్కులను మరియు వివిధ విభాగాల్లో ప్రశంసనీయ ఆల్ ఇండియా ర్యాంకులు సాధించారని చెప్పారు. అత్యధిక స్థాయిలో 10 జి.పి.ఏ లు సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తు విజేతలందరికి పుష్ప గుచ్ఛాలను అందజేసి మరియు అభినందించి భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలని అకాక్షించారు. విద్యార్థులకు ఎల్లప్పుడూ ప్రోత్సాహాన్ని అందిస్తున్న తల్లిదండ్రులకు, విజయపరంపరను కొనసాగించడానికై ఆహోర్నిశలు కృషిచేస్తున్న ఉపాధ్యాయులకు మరియు సిబ్బందికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గోన్నారు.

# మహాజన్ సంపర్క అభియాన్ ద్వారా ఇంటింటికి బిజెపి

**– బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు భోగ శ్రావణి, తిరుపతి**

**సూర్య,రాయికల్**
భారతీయ జనతా పార్టీ లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాయికల్ మండల్ అల్లీపూర్, కిష్టంపేట్ గ్రామాలలో నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ కి మద్దతుగా నరేంద్ర మోడీ అభివృద్ధి మరియు సంక్షేమ పథకాల గురించి వివరించి,కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాల్సిందిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ భోగ శ్రావణి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పడాల తిరుపతి కోరారు. ఈ సందర్భంగా డాక్టర్ భోగ శ్రావణి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమల్లో విఫలమైందని,కళ్యాణ లక్ష్మి తో పాటు తులం బంగారం హామీ ఏమైందిని ప్రశ్నించారు. జీవన్ రెడ్డి సుదీర్ఘ రాజకీయ కాలంలో నియోజకవర్గంలోని రాయికల్ మండలాన్ని



పట్టించుకోలేదని, ప్రధానంగా అగ్నిమాపక కేంద్రం, డిగ్రీ కళాశాల బస్టాండ్ వంటి సమస్యలు పరిష్కరించలేకపోయారని, భారతీయ జనతా పార్టీ కేంద్రంలో అధికారంలోకి రాగానే ఈ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా గత పది సంవత్సరాలుగా నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం శక్తివంతంగా ఎదుగు తుందని, ముఖ్యంగా యువత,నిరుపేద వర్గాల కోసం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలు ముద్ర యోజన, స్టార్టప్ డిజిటల్ ఇండియా యువత ఉన్నతమైన చదువుల కోసం ప్రత్యేక పథకాలను చేపట్టిందని పేర్కొన్నారు. మే 13 నా జరిగే సార్వత్రిక ఎన్నికలలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బలపరిచిన మన నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ ని కమలం గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాయికల్ మండల అధ్యక్షుడు అన్నవేని వేణు, నాయకులు అంగడి పరమేశ్వర్,గొడ్డండ్ల రాజ గోపాల్ గౌడ్,గొడ్డండ్ల రాజ శేఖర్ గౌడ్, ఆవుల రాజశేఖర్, ఆడెపు సురేష్, మేకల శ్రీనివాస్, బోగ హరికృష్ణ, ఆడెపు మధు, గొడ్డండ్ల వనిత, తిరుమల సందీప్ గౌడ్, రాచాన్,నరేష్,అనుమల ప్రవీణ్, నాగరాజు, మిట్టపల్లి రాజేందర్, నందు,జ్ఞానేశ్వర్, తిరుమల దిలీప్ గౌడ్,గొడ్డండ్ల శేఖర్ రవి గౌడ్,బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కస్తూరిబా లో 100 శాతం ఉత్తీర్ణత



**సూర్య, సెంటినరీ కాలనీ**
రామగిరి మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం (కేజీ బి.వి) 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. అలాగే కమాన్ పూర్ మండలం లోని మూడు జిల్లా పరిషత్ పాఠశాలలో 92.74 శాతం పదో తరగతిలో ఉత్తీర్ణులయ్యారు. కమాన్ పూర్ జూలపల్లి రొంపి కుంట జిల్లా పరిషత్ పాఠశాలల నుండి మొత్తం 124 మంది పరీక్షకు హాజరు కాగా ఇందులో 115 మంది ఉత్తీర్ణులయ్యారు. జిల్లా పరిషత్ కమాన్ పూర్ పాఠశాలలో 64 మంది విద్యార్థులకు గాను 58 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు అలాగే జూలపల్లి పాఠశాలలో 19 మంది విద్యార్థులకు గాను 17 మంది ఉత్తీర్ణులయ్యారు అలాగే రొంపికుంట పాఠశాలలో 41 మంది విద్యార్థులకు 40 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. అలాగే రొంపి కుంట పాఠశాలలో ఏ అక్షయ 9.8 బూర్ల శృతి 9.8 కుండ సాత్విక 9.7 జిపిఎల్ సాధించగా కమాన్ పూర్ పాఠశాల కు చెందిన ఎం వైష్ణవి 9.7 సాహితీ 9.5 జిపిఎల్ సాధించగా జూలపల్లి పాఠశాలకు చెందిన సాధుల అక్షయ 9.5 పోల్ దాసరి శ్రీహాసని 9.2 జిపిఎ సాధించారు. 73 మంది బాలురకు గాను 63 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. అలాగే బాలికలు 54 ఉత్తీర్ణత సాధించారు. అలాగే సెంటినరీ కాలనీ లోని కస్తూరిబా విద్యాలయంలో 40 మంది విద్యార్థులకు కాను 40 మంది విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణులయ్యారు అందులో 10 జిపిఎ ఒకరు, 9.8, 9.7 జిపిఏ ఇద్దరు, శీలం అక్షయ 10 జీపీఏ, జి.రమ్య 9.8 జిపిఎ, తనుశ్రీ 9.8 సాధించారు. 100 శాతం ఉత్తీర్ణత రావడంతో పలువురు విద్యార్థినులను అభినందించారు.

# సకాలంలో పోస్టల్ బ్యాలెట్ పేపర్ ముద్రణ పూర్తి చేయాలి

**- పెద్దపల్లి పార్లమెంటు రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



సకాలంలో పోస్టల్ బ్యాలెట్ పత్రాల ముద్రణ ప్రక్రియను పూర్తి చేయాలని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నా రు. మంగళవారం పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ పోస్టల్ బ్యాలెట్ పత్రాలు ముద్రిస్తున్న ప్రింటింగ్ ప్రెస్ను సందర్శించి, పోస్టల్ బ్యాలెట్ పత్రాల ముద్రణను పరిశీలించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంటు స్థానానికి జరుగుతున్న ఎన్నికలలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది, హెూం ఓటింగ్ వినియోగించుకుంటున్న ఓటర్లు, ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం వద్ద ఓటు హక్కు వినియోగించుకోనున్న అత్యవసర సేవల సిబ్బంది కోసం అవసరమైన మేర పోస్టల్ బ్యాలెట్ పత్రాలను ముద్రించి వెంటనే అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా సహాయ రిటర్నింగ్ అధికారులకు అందజేయడం జరుగు తుందని అన్నారు. ఈ పర్యటనలో రిటర్నింగ్ అధికారి వెంట తహసిల్దార్ కుమార స్వామి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పది ఫలితాల్లో మెరిసిన ప్రభుత్వ పాఠశాల ఆణిముత్యాలు



**సూర్య జూలపల్లి**
పదవ తరగతి ఫలితాల్లో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థులు ప్రభంజ నం సృష్టించారు. ప్రతి ఏడాదిలాగే ఈ సంవత్సరం సైతం బాలికొన్నత పాఠశా ల 10 జీపీఏ ఫలితాలు కైవసం చేసుకుని చరిత్ర సృష్టించింది. మంగళవారం ప్రకటించిన ఫలితాల్లో పాఠశాలకు చెందిన38 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 100 శాతం ఉత్తీర్ణత సాధించి మన్ననలు పొందారు. ఇద్దరు విద్యార్థినిలు పిట్టల శ్వేత, చారు భాషిని 10 జీపీఏ సాధించి రికార్డు సృష్టించగా మరో ఇద్దరు విద్యార్థినిలు. చారు హాసిని, గుమ్మడి విఖిత 9.7జిపిఏ సాధించడం విశేషం. ఫలితాల అనంతరం పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు సరస్వతి మాట్లాడుతూ గత దశాబ్ద కాలంగా పదవ తరగతి ఫలితాల్లో తమ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించడం పాఠశాల సత్తా తెలియజేస్తుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల ఆశయాల అనుగుణంగా నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా మా పాఠశాల అధ్యాపక బృందం కృషి చేశారని తెలిపారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు అందుకు విద్యార్థులను సిద్ధం చేసిన అధ్యాపక బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# సీఎం రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయాలి



**సూర్య ఎండపల్లి**
మండల కేంద్రంలో ఉపాధి హామీ కూలీల తో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఎండపల్లి ఎంపీటీసీ ఎండి బషీర్ మాట్లాడుతూ మే 3 తేదీన జరిగ్గే సీఎం రేవంత్ రెడ్డి సభకు తరలిరావాలని పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీని, భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రతి ఒక్కరూ హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించలని కోరారు, ఈ కార్యక్రమంలో పొట్లపల్లి సత్యనారాయణ రావు దేవి రవీందర్, తోడేటి బాల్లింగ్ కే వెంకట్ రెడ్డి, ముస్కురాజేశ్వర్ రెడ్డి తీపి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి, సింగిరెడ్డి రవీందర్ రెడ్డి గుండ శ్రీనివాస్ రెడ్డి గుండ నరసింహారెడ్డి మంతెన నరసయ్య మంతెన లక్ష్మణ్ బుసరపు అశోక్ కనుకుట్ల రఘువర్ధన్ అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

**సీఎం హాజరు కాబోయే సభ స్థలాన్ని పరిశీలించిన నాయకులు**

రాజారాంపల్లిలో సీఎం రేవంత్ రెడ్డి హాజరు కాబోయే సభా స్థలాన్ని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ , ఎండపల్లి ఎంపిటిసి ఎండి బషీర్, కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మండల అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, పరిశీలించారు. సమయం తక్కువగా ఉన్నందున ఏర్పాట్లు తొందరగా చేయాలని నాయకులను ఆదేశించారు.

# ఎంపీ ఎన్నికల్లో బీజేపీ పార్టీ అభ్యర్థి ని గెలిపించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

పెద్దపల్లి బీజేపీ ఎంపీ గోమాస శ్రీనివాస్ గెలుపు కోసం రామగిరి మండలం రత్నాపూర్, కలవచర్ల గ్రామాలలో మంగళవారం బీజేపీ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న మహిళల దగ్గరకు వెళ్లి ప్రచారం నిర్వహించారు.బీజేపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ సతీమణి గోమాస గీత, పార్లమెంట్ మహిళా మోర్చా ఇన్చార్జి సోమారపు లావణ్య-అరుణ్ మాట్లాడుతూ భారతదేశంలో అనేకమైన చరిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్న చరిత్ర నరేంద్ర మోడీదని, అయోధ్య రామ మందిరం నిర్మాణం, 370 ఆర్టికల్, త్రిబుల్ తలాక్, 33 శాతం మహిళలకు రిజర్వేషన్ల తో పాటు అనేకమైన సమస్యలు పరిష్కరించిన ఘనత బీజేపీ దేనని అన్నారు. పేదల కోసం దేశంలో 80 లక్షల కుటుంబాలకు ఉచిత బియ్యం ఇస్తున్నారని,



కరోనా సమయంలో ఉచిత కరోనా టీకాలు ఇచ్చారని అన్నారు. మరోసారి దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ గారికి అవకాశం ఇవ్వాలని మహిళలను కోరారు. భారతదేశానికి శ్రీ శక్తి ఉందని ప్రపంచానికి తెలియజేసిన నరేంద్ర మోడేనని అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడిగా గోమాస శ్రీనివాస్ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రజలందరూ చైతన్యవంతులు మహిళలు కూడా మీ కుటుంబ సభ్యులందరికీ చెప్పి బీజేపీ గెలిచేలాగా ప్రయత్నాలు చేయాలని కోరారు. సెంటినరీ కాలనీలో, పన్నూరు సెంటర్ లో, తెలంగాణ చౌరస్తాలో ప్రచారం నిర్వహించి యువతి, యువకులకు మీ మొదటి ఓటు దేశం కోసం- ధర్మం కోసం బీజేపీకి ఓటు వేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు పథకాలు కాదు కదా ఒక్క పథకం కూడా అమలు చేయలేదని ఆరోపించారు. ఇక టిఆర్ఎస్ ప్రభుత్వం అవినీతిలో కూరుకొని పోయిందని, అందుకే ఓడగోట్టారని అన్నారు. ప్రస్తుతం దేశంలో ప్రపంచంలో మోడీ హవా నడుస్తుందని, దేశ రక్షణ కావాలంటే బీజేపీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల అధ్యక్షుడు మోలుమురి శ్రీనివాస్, బీజేవైఎం మండల అధ్యక్షులు కొండు లక్ష్మణ్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి మహిళ మృతి

**సూర్య, ఇల్లందకుంట**

పురుగుల మందు తాగి మహిళ మృతి చెందిన సంఘటన ఇల్లందకుంట గ్రామంలో చోటుచేసుకుంది.. వివరాల్లోకి వెళితే ఇల్లందకుంట గ్రామానికి చెందిన జక్కు మొగిలి కూతురైన పంజాల సంపూర్ణ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుని చనిపోయినదని తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## 10 పరీక్షా ఫలితాల వేల ఆ ఇంట్లో తీవ్ర విషాదం

**సూర్య, చొప్పదండి**



రాష్ట్ర వ్యాప్తంగా 10 వ తరగతి పరీక్ష ఫలితాలు వెలువడిన వేల చొప్పదండి మండలం రాగంపేట గ్రామంలో మాత్రం ఓ ఇంటిలో తీవ్ర విషాదం నెలకొంది.రాగంపేటలో రైతు ఐతరవేణి రాజేశం మంగళవారం వడ దెబ్బతో వడ్ల కుప్ప వద్దే మృతి చెందిన సంగతి తెలిసిందే. అయితే అదే రోజు 10 వ తరగతి పరీక్ష ఫలితాలు వెలువడగా రాజేశం కూతురు ఐతరవేణి స్రవంతి ఫలితాలలో ఉత్తీర్ణత సాధించింది.మరో వైపు కుమారుడు రాజు బీటెక్ మొదటి సంవత్సరం పరీక్షలు పూర్తి చేసుకున్నాడు.కూతురు పరీక్ష పాస్ అవ్వడం, కొడుకు బీటెక్ మొదటి సంవత్సరం పరీక్ష పూర్తి చేసుకొని సంతోషంగా ఉన్న వేల తండ్రి మరణం ఆ ఇంటి తో పాటు గ్రామస్తులను తీవ్రంగా కలిచి వేసింది.కేవలం 2ఎకరాల భూమి సాగు చేసుకొని కుటుంబాన్ని పోషించుకుంటున్న రాజేశం హఠాన్మరణం తో కుటుంబ పెద్దను కోల్పోయింది.వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## పది ఫలితాలలో "ప్రగతి" ప్రభంజనం.

**సూర్య,రాయికల్**



పదవ తరగతి ఫలితాల్లో రాయికల్ పట్టణ కేంద్రంలోని ప్రగతి విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. పాఠశాలలో చదివిన మారంపల్లి వర్షిని, దానవేణి హర్షిని, చిరుమళ్ళ శశిధర్, తోట మణిదీప్ అనే నలుగురు విద్యార్థులు 10/10 జిపిఏ సాధించి మండల స్థాయి ప్రథమ స్థానాన్ని పొందారు.26 మంది విద్యార్థులు 9.0 జిపిఏకు పైగా సాధించి,మండల స్థాయి రికార్డును సృష్టించారు.ఇట్టి అద్భుత ఫలితాలను సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్, కరస్పాండెంట్ జయశ్రీ,అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్,ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## పది ఫలితాల్లో మెరిసిన ఆణిముత్యం సాయి సిరి

**సూర్య - సుల్తానాబాద్**



ప్రభుత్వం ప్రకటించిన 10వ తరగతి ఫలితాల్లో సుల్తానాబాద్ పట్టణంలోని కేరళ మోడల్ స్కూల్ విద్యార్థిని తోడుపునూరి సాయి సిరి 10 జీపీఏ సాధించి విద్యలో నైపుణ్యాన్ని చాటి చెప్పింది. వికలాంగురాలైనా సాయి సిరి పట్టుదల ఉంటే సాధించలేనిది ఏమీ లేదంటూ నిరూపించి పలువురు విద్యార్థులకు ఆదర్శంగా నిలిచింది. పూర్తి అంగవైకల్యంతో ప్రతిరోజు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చి విద్యనభ్యసించి పట్టుదలతో పదవ తరగతి ఫలితాల్లో మెరిసిన ఆణిముత్యం సాయి సిరిని కేరళ మోడల్ స్కూల్ కరస్పాండెంట్ సి. ఎస్ నాయర్, వైస్ ప్రిన్సిపల్ స్మిత ఎస్, నాయర్, అధ్యాపకులు, తోటి విద్యార్థులు ప్రత్యేకంగా అభినందించారు.

## విద్యుదాఘాతంతో ఒకరు మృతి

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన ముంజాల సంపత్(48) విద్యుదాఘాతంతో మంగళ వారం మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. సంపత్ క్రేన్ సహాయంతో బావిలో పూడిక తీయడా నికి వెళ్ళగా విద్యుత్ షాక్ తగలగా, వెంటనే అక్కడ ఉన్న గ్రామస్తులు గాయపడిన సంపత్ ను హుజురాబాద్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు

## అబద్ధాల కాంగ్రెస్ హామీలు నమ్మి మోసపోవద్దు

**- తొగరు శ్రీనివాస్**

**సూర్య జూలపల్లి**



అబద్ధాల కాంగ్రెస్ హామీలు నమ్మి మోసపోవద్దు అభివృద్ధిని చూసి ఓటు వేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు తొగరు శ్రీనివాస్ అన్నారు. మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో మంగళవారం బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలను కలిసి తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన కేసీఆర్ బలపరచిన పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కు అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. మోసపూరిత గ్యారంటీలను నమ్మి ఇదివరకే మోసపోయామని మరోసారి మోసపోయి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పూరెల్ల గంగయ్య, ఉయ్యాల వెంకటేష్, కల్లేపల్లి అంజయ్య, నేరెళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ చైతన్య యాత్ర కరపత్రంను

**- ఆవిష్కరించిన కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేల సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



గాంధీ గుడి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణంలో కలెక్టరేట్ ఆఫీసులో కలెక్టర్ చేతుల మీదుగా "ఓటర్ చైతన్య యాత్ర " కరపత్రఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా కలెక్టర్ శ్రీమతి పమేల సత్పతి మాట్లాడుతూ ప్రజాస్వా మ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిది. మన భవిష్యత్తును నిర్ణయిస్తుంది. కావున ప్రతి ఒక్కరు కూడా ఓటు హక్కును వినియోగించుకొని అభివృద్ధికి బాటలు వేసుకోవాలని పిలుపునివ్వడం జరిగింది. అనంతరం గాంధీ గుడి స్వచ్ఛంద సంస్థ జిల్లా కోఆర్డినేటర్ సి. రామరాజు మాట్లాడుతూ కరీంనగర్ పట్టణంలోని మే 1 నుంచి10 వరకు ఓటర్ చైతన్య యాత్ర చేపట్టడం జరుగుతుంది. గత కొంతకాలంగా పట్టణ ప్రాంతంలోని విద్యావంతులు ఓటింగ్ కు దూరంగా ఉండడం బాధాకరం. ఇది దేశాభివృద్ధికి గోడ్డలు పెట్టు లాంటిది. కావున ఓటరు ప్రలోభాలకు గురికాకుండా స్వచ్ఛందంగా తమ ఓటు హక్కును వినియోంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ కోఆర్డినేటర్ సంపతి రమేష్, సభ్యులు జి .ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్నకు ముడుపు కట్టిన బిఆర్ఎస్ నాయకులు

**సూర్య మల్యాల**



కరీంనగర్ ఎంపీగా బోయినపల్లి వినోద్ కుమార్ గెలుపొందాలని బిఆర్ఎస్ నాయకులు జక్కుల నాగరాజు మంగళవారం ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆంజనేయ స్వామి వారికి ముడుపు కట్టారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ నాయకులు కొంక నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి తోనే ప్రజలకు సంక్షేమ పథకాలు

**- బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పడాల తిరుపతి**

**సూర్య,రాయికల్**



కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తోని ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పడాల తిరుపతి అన్నారు. రాయికల్ మండలం ఇటిక్యాల్ గ్రామంలో ఉపాధిహామీ కార్మికులతో నరేంద్రమోదీ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ,మరోసారి బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు కు మనందరం మద్దతు ఇవ్వాలని, కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని,ఎంపీ గా ధర్మపురి అరవింద్ ని గెలిపించాలని అభ్యర్థించారు.ఇట్టి కార్యక్రమంలో సొసైటీ చెర్మెన్ మహిపాల్ రెడ్డి,బీజేపీగ్రామ అధ్యక్షుడు సత్యం గౌడ్,కుమ్మరి పెల్లి మాజీ ఎంపీటీసీ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన "అల్ఫోర్స్" NSV విద్యార్థులు

**సూర్య మల్యాల**



పదవ తరగతి పరీక్ష 2024 ఫలితాలలో మల్యాల ఎక్స్ రోడ్ లో గల అల్ఫోర్స్ ఎన్ ఎస్ వి పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు B.ఉషారాణి, CH.హాసిని, P.శ్రీనిజ, K.కారుణ్య, G.లాస్య రెడ్డి 10/10 GPA సాధించారు, 11 మంది విద్యార్థులు 9.8 GPA, 9 మంది విద్యార్థులు 9.7 GPA మరియు 9.0 GPA మీద 50 మంది విద్యార్థులు మార్కులు సాధించారు. పాఠశాలలో 100% వల్ పాస్ పర్సంటేజ్ లో సాధించడం మాకు ఎంతో సంతోషిస్తున్నాము. ఈ సందర్భంగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి విద్యార్థులను అభినందించారు. ఈ విజయానికి తోడ్పడిన ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్సి ఫలితాలలో కాకతీయ ప్రభంజనం

**సూర్య జమ్మికుంట**




మంగళవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో జమ్మికుంట కాకతీయ పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు 24 మంది విద్యార్థులు 10/10 జీపీఏ సాధించగా 20 మంది విద్యార్థులు 9.8 జిపిఎ సాధించారు 132 మంది విద్యార్థులు 9.0 జిపిఎ పైన ఉత్తీర్ణులయ్యారు కాకతీయ పాఠశాల స్థాపించినప్పటి నుండి ప్రతి ఏటా జిల్లా రాష్ట్రస్థాయి ర్యాంకులతో గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థుల భవిష్యత్ ఉన్నత శిఖరాల వైపు తీసుకుపోతున్నది కాకతీయ విద్యా సంస్థ విద్యార్థుల విజయానికి నిరంతరం శ్రమించిన ఉపాధ్యాయులకు అన్ని రకాలుగా సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాల కరస్పాండెంట్ ఆవిరినేని సుధాకర్ రావు కృతజ్ఞతలు తెలిపారు రానున్న రోజుల్లో కూడా ఇదే స్ఫూర్తితో మరిన్ని విజయాలు సాధిస్తామని తెలిపారు

## వినోద్ కుమార్ వెబ్సైట్ పోర్టల్ ఆవిష్కరణ

**సూర్య, హుజురాబాద్.**

కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ సంబంధించిన వెబ్ పోర్టల్ ను మంగళవారం హుజురాబాద్ పట్టణంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, అభ్యర్థి వినోద్ కుమార్ లు ఆవిష్కరించారు. ఈ వెబ్ పోర్టల్ ను బి ఎస్ ఐ టి సాఫ్ట్ వేర్ సర్వీసెస్ సంస్థ నిర్మించింది..దీనికి సంబంధించిన వెబ్ పోర్టల్ ను వినోద్ కుమార్ హైకోర్టు న్యాయవాదుల ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ , భానుచందర్, శారద,న్యాయవాదులు చెంగల్వ కళ్యాణ్ రావు , లలితారెడ్డి ,చంద్రశేఖర్ రావు, లక్ష్మణ్, గంగా, పద్మిని, అమృత్ రావు, విస్వేశ్వర్ రావు తదితరు లు పాల్గొన్నారు.